WWW.VAARTHA.COM
epaper.vaartha.com
fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

హైదరాబాద్
24-12-2022 శనివారం
సంపుటి : 28 సంచిక : 324,
పేజీలు : 10+4 వెల : 6.50



‘నవరస నటనా సార్వభౌమ’

# సత్యనారాయణ కన్నుమూత

### ఆరు దశాబ్దాలుగా తెలుగు చలనచిత్ర రంగంలో విశేష ఖ్యాతి
### 700 పైగా చిత్రాల్లో నటించిన విలక్షణ నటుడు
### నేడు అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు
### ఘనంగా నివాళులర్పించిన సిఎం కెసిఆర్
### ప్రగాఢ సంతాపం తెలిపిన ప్రధాని మోడీ, గవర్నర్ తమిళిసై, ఎపి సిఎం జగన్, చిరంజీవి ప్రభృతులు

**హైదరాబాద్, డిసెంబరు 23,ప్రభాతవార్త:** ప్రముఖ సినీనటుడు కైకాల సత్యనారాయణ (87) కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ..ఫిల్మ్‌నగర్‌లోని తన నివాసంలో శుక్రవారం తెల్లవారుజామున 4గంటలకు తుదిశ్వాస విడిచారు. కాగా కైకాల మృతితో చిత్రపరిశ్రమలో తీవ్రవిషాదం నెలకొంది. తెలంగాణ సిఎం కెసిఆర్‌తోపాటు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, చిరంజీవి, పవన్‌కల్యాణ్, వెంకటేష్, మోహన్‌బాబు, బ్రహ్మానందం, ≫2



సత్యనారాయణ భౌతికకాయంవద్ద నివాళులర్పిస్తున్న సిఎం కెసిఆర్



శుక్రవారం సిక్కింలో లోయతో పడిన ఆర్మీ వాహనం

# లోయలో పడిన ఆర్మీ వాహనం

### సిక్కింలో దుర్ఘటన 2లో
### ముగ్గురు అధికారులు సహా 16 మంది జవాన్లు మృత్యువాత

# దేశంలో కిసాన్ సర్కార్ రావాలి

### జాతీయ రైతు దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబరు 23:** తెలంగాణ ఏర్పడిన ఎనిమిదేళ్ల స్వల్పకాలంలోనే, వ్యవసాయ రంగ అభివృద్ధి దిశగా రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వినూత్న విధానాలు,దేశ రైతాంగ సంక్షేమంలో స్వర్ణయుగానికి బాటలు వేసిందని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు తెలిపారు. జాతీయ రైతు దినోత్సవాన్ని(కిసాన్ దివస్) పురస్కరించుకుని సిఎం కెసిఆర్ రాష్ట్ర,దేశ రైతాంగానికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రాథమిక రంగమైన వ్యవసాయ రంగంలో చోటు చేసుకునే ప్రగతి ద్వారా,ప్రజల్లో కొనుగోలు శక్తి పెరుగుతుందని,దాని ప్రభావం,ద్వితీయ,తృతీయ రంగాలైన పరిశ్రమలు తదితర ఉత్పత్తి రంగాలకు,సేవా రంగాలకు విస్తరిస్తుందని సిఎం వివరించారు. ఇదే సూత్రాన్ని అనుసరించి సమస్త రంగాల్లో వృద్ధిరేటు వూహించని రీతిలో నమోదవుతూ అటు తలసరి ఆదాయం, ఇటు జిఎస్డీడీపీ పెరుగుదలకు దోహదం చేసిందన్నారు. విద్యుత్, వ్యవసాయం, సాగునీటి రంగంతో పాటు పలు వృత్తుల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం వెచ్చించే ఖర్చు, సామాజిక పెట్టు బడిగా పరిణామం చెందుతుందనే శాస్త్రీయ ఆర్థికవిధానాన్ని తన కార్యాచరణద్వారా తెలంగాణ ≫2



# 24 గం. విద్యుత్ వెలుగుల తెలంగాణ

### రాజన్న సిరిసిల్ల జిల్లాలోని లక్షన్నర మంది రైతులతో మంత్రి కెటిఆర్ టెలికాన్ఫరెన్స్

**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త :** దేశంలో ఎక్కడ లేని విధంగా రైతన్నల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధి కోసం వినూత్నమైన కార్యక్రమాలను ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో తీసుకు వచ్చామని బిఆర్ఎస్ వర్కింగ్ ≫2



# హైదరాబాద్‌లో కుంగిన రోడ్డు

### గోషామహల్‌వద్ద గోతుల్లో కూరుకుపోయిన పలు వాహనాలు 2లో

# చుక్కల వ్యాక్సిన్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్

**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** ప్రపంచవ్యాప్తంగా కొవిడ్ కేసులు పెరుగుతోన్న నేపథ్యంలో ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కోవడానికి కేంద్రం అన్ని చర్యలు చేపడుతోంది. ఆసుపత్రుల్లో అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు ఆదేశాలు అందాయి. ఈ క్రమంలోనే దేశీయ ఫార్మా సంస్థ భారత్ బయోటెక్ అభివృద్ధి చేసిన రెండు చుక్కల నాసికా టీకాకు ఆమోదం తెలిపినట్లు శుక్రవారం కేంద్ర ఆరోగ్య శాఖ వెల్లడించింది. ప్రస్తుతం దేశం నిర్వహిస్తున్న టీకా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ≫2

# బూస్టర్ డోస్‌లు పంపించండి

### కేంద్రాన్ని కోరిన మంత్రి హరీష్



**హైదరాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** రాష్ట్రానికి కరోనా బూస్టర్ డోసులు సరఫరా చేయాలని వైద్య, ఆరోగ్య మంత్రి హరీష్ రావు కేంద్రాన్ని కోరారు. కోవాక్సిన్ 8 లక్షలు, కోవిషీల్డ్ 80 వేలు ఉండగా.. కోర్బివాక్స్ డోస్టులు సున్నా ఉన్నాయని తెలిపారు. రాష్ట్రంలో బూస్టర్ డోసు వేగవంతం చేసేందుకుగానూ అవసరమైన వ్యాక్సిన్‌లను రాష్ట్రానికి సరఫరా చేయాలని విజ్ఞప్తి చేశారు. బూస్టర్ డోసు విషయంలో జాతీయ సగటు 23శాతంఉంటే తెలంగాణ సగటు 48 శాతంగా మెరుగైన స్థితిలో ఉందన్నారు. సిఎం కెసిఆర్ నిత్య పర్యవేక్షణ, అప్రమత్తత చేయడం ప్రజల్లో అవగాహన పెంచడం వల్ల ఇది సాధ్యమైందన్నారు. కరోనా పరిస్థితులు రాష్ట్రాల సన్నద్ధతపై కేంద్ర ≫2






శుక్రవారం హైదరాబాద్‌లో సత్యనారాయణ భౌతికకాయంవద్ద నివాళులర్పిస్తున్న మంత్రి తలసాని, చిరంజీవి

# సత్యనారాయణ కన్నుమూత

>> దర్శకుడు త్రివిక్రంతోపాటు పలువురు సినీ రాజకీయ ప్రముఖులు ఆయన భౌతికకాయాన్ని సందర్శించి కైకాల కుటుంబానికి సానుభూతి తెలిపారు. అలాగే ప్రధాని మోడీ, తెలంగాణ గవర్నర్ తమిళసై, ఎపి సిఎం జగన్‌లు సంతాపం ప్రకటించారు. శనివారం జూబ్లీహిల్స్‌లోని మహాప్రస్థానంలో సత్యనారాయణ అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబసభ్యులు తెలుపగా అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు జరుగుతాయని మంత్రి తలసాని శ్రీనివాస్ ప్రకటించారు. 60ఏళ్లపాటు చిత్రపరిశ్రమకు సేవలందించిన కైకాల సత్యనారాయణ కృష్ణాజిల్లా కౌతవరం గ్రామంలో 1935న జన్మించారు. గుడివాడ కాలేజీలో ఆయన గ్రాడ్యుయేట్ పూర్తి చేశారు. నటనపై ఉన్న ఆసక్తితో కాలేజీ రోజుల్లోనే ఆయన ఎన్నో ప్రదర్శనలు ఇచ్చారు. పౌరాణికం, జానపదం, కమర్షియల్, ఇలా ఎన్నో చిత్రాల్లో హీరో, విలన్‌గా ఆయన కనిపించారు. మొత్తం 777 సినిమాల్లో నటించారు. ఎన్టీఆర్, ఎఎన్నార్, కృష్ణ, శోభన్‌బాబుతోపాటు చిరంజీవి, బాలకృష్ణ, నాగార్జున, వెంకటేశ్ తదితరుల చిత్రాల్లోనూ కీలక పాత్రల్లో సత్యనారాయణ నటించారు. యమధర్మరాజు, దుర్యోధనుడు, దుశ్శాసనుడు, కర్ణుడు, భరతుడు, రావణాసురుడు, ఘటోత్కచుడి పాత్రలో మెప్పించారు. ఒకదశలో సినీయర్ ఎన్టీఆర్ తర్వాత పౌరానికి చిత్రాల్లో రాణించిన ఏకైక నటుడిగా గుర్తింపు పొందారు. హీరో, విలన్, కమెడియన్, క్యారెక్టర్ ఆర్టిసుట్లగా అన్నివర్గాల ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్నారు. చివరిసారిగా బాలకృష్ణ హీరోగా నటించిన ఎన్టీఆర్ జీవితచరిత్ర "మహానటుడు "చిత్రంలో వెండి తెరపై కనిపించారు. 1994లో బంగారు కుటుంబం చిత్రంలో అద్భుతనటకు గానూ కైకాలకు నందిపురస్కారంలభించింది. 2011లో రఘుపతివెంకయ్య పురస్కారం అందుకున్నారు. 1996లో టిడిపినుంచి మచిలీపట్నం ఎంపిగానూ గెలుపొందారు.

**కైకాల మృతి బాధాకరం: సిఎం కెసిఆర్**

నటదిగ్గజం కైకాల సత్యనారాయణ పార్థీవదేహానికి తెలంగాణ సిఎం కెసిఆర్ నివాళ్లు అర్పించారు. శుక్రవారం మధ్యాహ్నం నగరంలోని కైకాల నివాసానికి వెళ్ళిన కెసిఆర్ కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈసందర్భంగా కెసిఆర్ మాట్లాడుతూ "కైకాల సత్యనారాయన విలక్షణమైన నటుడు. ఎలాంటి పాత్రలోనైనా జీవించి, హీరోలకు సమానంగా పేరు తెచ్చుకున్నారు. ఆయన ఎంపిగా ఉన్నరోజుల్లో ..ఆయనతో కలిసి పనిచేసిన అనుభవం ఉంది. తెలుగు చలన చిత్రపరిశ్రమ ఓదిగ్గజాన్ని కోల్పోయింది. ఆయనకు సమానమైన నటులు ఈతరంలో ఎవరూ లేరు. కైకాల మృతి చాలా బాధాకరం. ఆయన కుటుంబానికి సానుభూతి తెలియజేస్తున్నాం "అని కెసిఆర్ అన్నారు.

**కైకాల భౌతిక కాయం వద్ద కన్నీరు పెట్టిన చిరంజీవి ..**

సత్యనారాయణ పార్థివ దేహం చూసి నటుడు చిరంజీవి కన్నీరు పెట్టుకున్నారు. కైకాల కుటుంబసభ్యులను ఓదార్చి అనంతరం మీడియతో మాట్లాడారు. "ఈరోజు తెలుగు చిత్రపరిశ్రమ ఒక మహానటుడుని కోల్పోయింది. మాకు సంబంధించిన వరకు ఆయన మా కుటుంబ సభ్యుడు. మాకుటుంబ పెద్ద. నన్ను తమ్ముడూ అంటూ ఆప్యాయంగా పిలిచే ఒక అన్నయ్యను కోల్పోయినట్లు భావిస్తున్నా. వ్యక్తిగతంగా ఆయన చూపించే ప్రేమను మరిచిపోలేను. ఆయన పుట్టినరోజుకు వీలున్నప్పుడల్లా ఇంటికి వెళ్లి కలిసేవాడిని. ఆయన ఆశీస్సులు తీసుకునేవాడిని. ఆయన్ని దూరం చేసుకోవడం దురదృష్టకరం ఎక్కడ ఉన్నా ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నా" అని చిరంజీవి తెలిపారు.

# పార్లమెంటులోనూ ఇక బిఆర్ఎస్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, డిసెంబరు 23:** తెలంగాణ రాష్ట్ర సమితి(టిఆర్ఎస్) పార్టీ... భారత రాష్ట్ర సమితి(బిఆర్ఎస్)గా పేరు మార్చుకున్న నేపథ్యంలో తెలంగాణ అసెంబ్లీలో బిఆర్ఎస్ఎల్పీగా మారుస్తూ బులిటెన్ విడుదలైంది. అయితే పార్లమెంట్ ఉభయ సభల్లోనూ టిఆర్ఎస్ పార్టీ పేరును భారత్ రాష్ట్ర సమితి పార్టీగా మార్చాలని శుక్రవారం ఆ పార్టీ ఎంపీలు కోరారు. ఈ నేపథ్యంలో రాజ్యసభ చైర్మన్ జగదీప్ దన్ఖడ్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను కలిసి కెసిఆర్ పంపిన లేఖను టిఆర్ఎస్ ఎంపీలు అందజేశారు. లోక్‌సభ ఫ్లోర్ లీడర్ నామా నాగేశ్వరరావు, రాజ్యసభ ఫ్లోర్ లీడర్ కె.కేశవరావుతో పాటు రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్‌కుమార్, కెఆర్ సురేష్‌రెడ్డి, లోక్‌సభ సభ్యుడు బీబీ పాటిల్ లేఖలు

## రాజ్యసభ చైర్మన్ ధన్‌ఖడ్ ఓకే

అందజేశారు. టిఆర్ఎస్ ఎంపీలు చేసిన విజ్ఞప్తికి రాజ్యసభ చైర్మన్ జగదీవ్ దన్ఖడ్ వెంటనే స్పందించారు. పార్టీ పేరును ఇకపై బిఆర్ఎస్‌గా మార్చాలని అధికారులను చైర్మన్ ఆదేశించారు. టిఆర్ఎస్ ఎంపీల విజ్ఞప్తిపై లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కూడా సానుకూలంగా స్పందించారు. పార్టీ పేరు మార్పును పరిశీలించి నిర్ణయం తీసుకుంటానని స్పీకర్ ఎంపీలకు తెలిపారు. బిఆర్ఎస్ పేరు మార్పుపై పార్లమెంట్ ఉభయ సభలు వెంటనే ప్రత్యేక బులెటిన్ విడుదల చేస్తాయని నామా నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# పంపించండి

>> ఆరోగ్య శాఖ మంత్రి మన్సుక్ మాండవీయ శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించగా.. మంత్రి హరీష్ రావుతో పాటు వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు. ప్రపంచ దేశాల్లో ఓమిక్రాన్ సబ్ వేరియంట్ బీఎఫ్7 కేసులు పెరుగుతున్న నేపథ్యంలో వైరస్ లక్షణాలు, వ్యాప్తితీరు, ప్రభావం, చికిత్స వంటి అంశాలను గురించి రాష్ట్రాలకు తెలియ జేయాలన్నారు. ఈ అవగాహనతో మరింత అప్రమత్తంగా ఉండడం సాధ్యం అవుతుందన్నారు. గత అనుభవాల దృష్ట్యా ఆక్సిజన్ సరఫరాలో ఎలాంటి కొరత లేకుండా ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. అందులో భాగంగా ఆక్సిజన్ ప్లాంట్స్‌లను సమీప ఆసుపత్రులతో అనుసంధానం చేసేలా మ్యాపింగ్ చేసే విధానాన్ని తీసుకురావాలన్నారు. యానువల్ మెయింటెనెన్స్ కాంట్రాక్ట్ లేకపోవడం వల్ల కేంద్రం నుంచి వచ్చిన వెంటిలేటర్లు, పిఎస్ఎ ప్లాంట్స్ మరమ్మత్తులు జరగటం లేదని, వాటిని పూర్తిస్థాయిలో వినియోగంలోకి తెచ్చేలా చర్యలు తీసుకోవాలని మంత్రి హరీష్ కేంద్రాన్ని కోరారు. ముందస్తు చర్యలోభాగంగా రాష్ట్రాల్లో అవసరమైన వైద్య సదుపాయాలు మెరుగు పరిచేందుకు ఎమర్జెన్సీ కోవిడ్‌రెస్పాన్స్ ప్యాకేజ్ (ఇసిఆర్‌పి)-3 రూపొందించే విషయమైన ఆలో చించాలన్నారు.

# కేంద్రం గ్రీన్ సిగ్నల్

>> నుంచి టీకా అందుబాటులో ఉండనుంది. ప్రస్తుతానికి ప్రైవేట్ ఆసుపత్రుల్లోనే లభ్యం కానుంది. అయితే ఇప్పటికే కోవిషీల్డ్, కోవాగ్జిన్ టీకాలు తీసుకున్నవారు ఈ నాసికా టీకాను హెటిరోలాగస్ బూస్టర్‌గా తీసుకోవచ్చని అధికారిక వర్గాలు వెల్లడించాయి. భారత్ బయోటెక్ అభివృద్ధిచేసిన ఈచుక్కలమందు టీకా 'ఇన్‌కొవాక్'ను బూస్టర్ డోసుగా వినియోగించేందుకు డ్రగ్ కంట్రోలర్ జనరల్ ఆఫ్ ఇండియా నవంబర్‌లో అత్యవసర అనుమతి ఇచ్చింది. ఇప్పుడు దీనికి కేంద్రం ఆమోదం లభించగా, మనదేశంలో 18 యేళ్ల వయసు దాటినవారు ఈటీకా వినియోగించేందుకు వీలుందని అధికారిక వర్గాలు తెలిపాయి. క్రిస్మస్, కొత్త సంవత్సరాన్ని దృష్టిలో పెట్టుకొని కేంద్రం సరికొత్త మార్గదర్శకాలను సిద్ధం చేస్తోంది. దీనిలో భాగంగా మంగళవారం నుంచి దేశవ్యాప్తంగా ఆసుపత్రుల్లో మాక్ డ్రీల్స్ నిర్వహించనున్నారు. మహమ్మారి ఇంకా ముగిసిపోలేదు. ఈ పండుగ సీజన్లలో అందరు కొవిడ్ నిబంధనలు పాటించేలా అవగాహన కల్పించడం ఆవశ్యకం. తాజా పరిస్థితులపై అప్రమత్తంగా ఉండాలి అని కేంద్ర ఆరోగ్య శాఖ వెల్లడించింది.



హైదరాబాద్‌లోని గోషామహల్‌వద్ద కుంగిన రోడ్డు

# హైదరాబాద్‌లో కుంగిన రోడ్డు

**గోషామహల్, డిసెంబరు 23ప్రభాతవార్త:** నిత్యం వాహనాల రాకపోకలు...ఆకస్మాత్తుగా కుంగిపోయిన ప్రధాన నాలా...నాలపై ఉన్నకార్లు, ఆటోలు, దిచక్రవాహనాలు ధ్వంసం...జనం ఉరుకులు పరుగులు.. కన్నురెప్పపాటులో ఆప్రాంతంలో భూకంపం వచ్చిందా అని భయాందోళనకు గురైన ప్రజలు..శుక్రవారం మధ్యాహ్నం సమయంలో గోషామహల్ నియోజకవర్గం పరిధిలోని హాజారి భవన్ సమీపంలో ప్రధాన నాళా కుంగిపోయిన సంఘటన షాహినాయత్‌గంజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. గోషామహల్ హాజారి భవన్ నాళా రహదారిపై వాహనాలతోపాటు ప్రజలు తమ రాకపోకలు సాగిస్తుంటారు. ప్రతి శుక్రవారం హాజారిభవన్ రహదారిపై పరిసరప్రాంతాల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా కూరగాయాల మార్కెట్‌ను ఏర్పాటు చేసుకుని కూరగాయాలు అమ్మకాలు చేస్తుంటారు. కూరగాయాల చిరువ్యాపారులు తమ కూరగాలయను ఆటో రిక్షాలు, తోపుడు బండ్లపై తీసుకుని వచ్చి నాలాపై ఉన్న రహదారిపై సిద్దం చేసుకుంటుండా అకస్మాత్తుగా నాలా కుంగిపోయింది. అసలు ఏమి జరుగుతుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. అక్మసాత్తుగా కుంగి పోయిన నాలాలో కూరగాయాలు, వాహనాలు పడుతుండడంతో చిరువ్యాపారులు, అక్కడికి కొనుగోలు కోసం వచ్చిన వారు తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ఉరుకులు, పరుగులు తీశారు. ఆ ప్రాంతంలో భూకంపం వచ్చిదా అని ప్రజలు పరుగులు తీశారు.

ఈ విషయం తెలుసుకున్న పోలీ సులు సంఘటనాస్థలానికి చేరుకుని అమ్మకందారులు, కొనుగోలుదారులకు ధైర్యంచెప్పి అక్కడ నుంచి పంపించివేశారు. చిరువ్యాపారుల కూరగాయాలు, ద్విచక్ర వాహనాలు, ఆటోరిక్షాలు ధ్వంసమైయ్యాయి. ఎలాంటి ప్రాణ ప్రాయం జరగలేదు. నాలా అక్మసాత్తుగా కుంగిపోయిన విషయాన్ని తెలుసుకున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, గ్రేటర్ హైదరాబాద్ మేయర్ గద్వాల విజయ లక్ష్మి, స్థానిక శాసనసభ్యులు టి.రాజాసింగ్, స్థానిక కార్పొరేటర్ లాల్‌సింగ్, నియోజకవర్గంబిజెపి కన్వీనర్ కృష్ణలతోపాటు జోనల్ కమీషనర్ రవికిరణ్, జిహెచ్ఎంసి సర్కిల్ 14 డిప్యూటి కమీషనర్ డి.డినాయక్, డిప్యూటి ఇఇ సుధాకర్, ఎఇ మహేందర్‌లు అక్కడికి చేరుకున్నారు. ప్రమాదం ఎలా జరిగిన విషయమై ఆరా తీశారు.

ఈసందర్భంగా మంత్రి తలసాని మాట్లాడుతూ నాళాలను అనుకుని అక్రమ కట్టడాలను నిర్మించడం ద్వారా ఇలాంటి సంఘటనలు జరుగుతున్నట్లు తెలిపారు. గోషామహల్ నియోజకవర్గంలోనే కాకుండా మహానగరంలో నాలాలను అక్రమించి నిర్మాణస్థలాలను గుర్తించి వాటిని కూల్చివేయాలని, సంబంధిత ఇంజనీరింగ్, టౌన్‌ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. చాక్నవాడిలో ప్రమాదం జరిగినప్పుడు జన సంద్రం తక్కువగా ఉంటడం మూలంగా పెనుప్రమాదం తప్పిందన్నారు. ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు ప్రజలు కూడా అధికారులకు సహకరిచాలన్నారు.

## వారం - వర్జ్యం

24-12-2022 శనివారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
పుష్య మాసం, శుక్ల పక్షం, కార్తి మూల
పాడ్యమి మ.01-58; పూర్వాషాఢ రా.01-13
వర్జ్యం ఉ.11-46 ల 01-15
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

# లోయలో పడిన ఆర్మీ వాహనం

**గ్యాంగ్‌టక్, డిసెంబరు 23:** సైనిక సిబ్బందితో వెళుతున్న ఓ ట్రక్కు మలుపు తిరుగుతుండగా అదుపు తప్పి బాగా లోతైన లోయలో పడిపోయింది. శుక్రవారం ఉత్తర సిక్కింలోని జెమా వద్ద ఈ ప్రమాదంలో 16 మంది సైనిక సిబ్బంది మృత్యువాత పడ్డారు. ఈ ప్రమాదంలో ముగ్గురు జూనియర్ కమిషన్డ్ అధికారులు, 13 మంది సైనికులు మరణించారని, గాయపడిన నలుగురు సైనికులను చికిత్స నిమిత్తం విమానంలో తరలించారని రక్షణ శాఖ ఒక ప్రకటనలో పేర్కొన్నది. ప్రమాదానికి గురైన ఈ ట్రక్కు.. కాన్వాయిగా వెళ్తున్న మూడు వాహనాల్లో ఒకటని, ఈ కాన్వాయి శుక్రవారం ఉదయం చట్టాన్ నుంచి తంగు వెళుతుండగా లాచెన్ నుంచి 15 కి.మీ. దూరంలో ఉన్న జెమా వద్ద ఉదయం 8 గంటలకు ఓ ట్రక్కు తక్కువ స్థలంలో మలుపు తిరుగుతుండగా అదుపు తప్పి లోయలో పడిపోయింది. సరిహద్దు పోస్టుల వద్దకు వెళుతున్న ఈ సైనిక వాహనంలో 20 మంది సైనిక సిబ్బంది ఉన్నారు. ఇదిలా ఉండగా ప్రమాద స్థలం నుంచి మొత్తం 16 మంది సైనికుల మృతదేహాలను వెలికితీశారు. తీవ్రంగా గాయపడిన మరో నలుగురు సైనికుల పరిస్థితి ఎలా ఉందో తెలియరాలేదు. 16 మంది సైనికుల మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గ్యాంగ్‌టక్‌లోని ప్రభుత్వ ఎస్‌టిఎన్ఎం ఆస్పత్రికి తరలించారు. అనంతరం ఆ సైనికుల మృతదేహాలను సైన్యానికి అప్పగిస్తారు. మృతి చెందిన సైనికులు ఏ రెజిమెంట్‌కు చెందినవారో గుర్తించాల్సి ఉంది.

# వెలుగుల తెలంగాణ

>>ప్రెసిడెంట్, మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామరావు తెలిపారు. శుక్రవారం జాతీయ రైతు దినోత్సవం సందర్బంగా లక్షన్నర మంది రైతులతో మంత్రి కెటిఆర్ సంబాషించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని రైతులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడిన కెటిఆర్ రైతన్నల కోసం, వ్యవసాయ రంగం బలోపేతం కోసం తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. అన్నదాతల కోసం పని చేస్తున్న తమ ప్రభుత్వానికి అండగా ఉండాలని కోరారు. దేశంలో ఎక్కడ లేని విదంగా రైతన్నల కోసం ఎవరు ఊహించని విదంగా ఎకరానికి 10 వేల చొప్పున తెలంగాణ ప్రభుత్వం పెట్టుబడి సాయం ఇస్తూ రైతుబందు ఇస్తుందని తెలిపారు. రైతుబందుతో అన్నదాతకు ఆత్మబందువుగా నిలుస్తున్న రైతుబంధు ఇప్పటి వరకు 9 విడతల్లో 57,882 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో నేరుగా జమ చేయడం జరిగిందన్నారు. పదవ విడత నిధులు 7600 కోట్లు ఈ నెలాఖరు నుంచి పంపిణీ చేస్తామన్నారు. రైతుబందు సుమారు 66 లక్షల మంది తెలంగాణ రైతులకు లబ్ది కలుగుతుందని కెటిఆర్ తెలిపారు. రైతుబంధు విజయంతో కేంద్ర ప్రభుత్వం సహా ఇతర రాష్ట్రాలు తెలంగాణ స్పూర్తిగా రైతుబంధు లాంటి పథకాన్ని చేపట్టిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. రైతు బీమాతో రైతన్నలకు ఒక గొప్ప భరోసాను అందించిన మానవీయ సర్కార్ తమదన్నారు.

# దేశంలో కిసాన్ సర్కార్ రావాలి

>>ప్రభుత్వం నిరూపించిందన్నారు. తెలంగాణ అనుసరిస్తున్న ఇటువంటి రైతు సంక్షేమ విధానం దేశానికే ఆదర్శంగా నిలిచిందని సిఎం వివరించారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా ఫలితాలను సాధిస్తున్న తెలంగాణ స్పూర్తితో దేశంలో కిసాన్ సర్కార్ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ మోడల్ ద్వారా మాత్రమే రైతాంగం, వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సమస్యలపై అసలైన పరిష్కారం లభిస్తుందని ఆయన పునరుద్ఘాటించారు. మునుపెన్నడూ లేని రీతిలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు ఆ తర్వాత అనేంతగా, దేశ వ్యవసాయ రంగ నమూనా మార్పుకు తెలంగాణ వ్యవసాయ రంగాభివృద్ధి బాటలు వేసిందని కెసిఆర్ తెలిపారు.

## రాహుల్ యాత్రను ఆపేందుకు కేంద్రం కుట్రలు: దిగ్విజయ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబరు 23:** ప్రధాని నరేంద్రమోడీ ఆర్థిక విధానాలతో పేదవాళ్లు మరింత పేదలుగా... ధనికులు మరింత ధనవంతులుగా మారుతున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్ విమర్శించారు. తెలంగాణ కాంగ్రెస్‌లో సంక్షోభం నేపథ్యంలో రాష్ట్రానికి వచ్చిన ఆయన.. అసంతృప్త నేతలతో రెండు రోజులుగా గాంధీ భవన్‌లో సమూవేశమయ్యారు. అసంతృప్తి గల కారణాలు, రాష్ట్రంలో పార్టీ పరిస్థితిపై చర్చించారు. అనంతరం మీడియా సమావేశంలో దిగ్విజయ్ మాట్లాడారు. రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రను రాష్ట్రంలో విజయవంతం చేసినందుకు ఆయన ధన్యవాదాలు చెప్పారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక నిరుద్యోగం, ధరలు బాగా పెరిగాయని ఆయన ఆరోపించారు. ఈ సంర్భంగా బిఆర్ఎస్‌పై కూడా ఆయన విమర్శలు చేశారు. నాడు బిఆర్ఎస్‌కు చెందిన ఇద్దరు ఎంపీలతో తెలంగాణ ఏర్పాటు సాధ్యమయ్యేదా? కాంగ్రెస్ లేకుండా రాష్ట్రం ఏర్పడేది కాదు అని పేర్కొన్నారు. 2004 మాట ఇచ్చి 2014లో దాన్ని నిలబెట్టుకున్నామని, కానీ కెసిఆర్ అధికారంలోకి వచ్చాక చాలా హామీలు ఇచ్చి గాలి కొదిలేశారని, కెసిఆర్‌కు బలం లేక కాంగ్రెస్ నాయకులను కొనుగోలు చేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం చేసే చట్టాలన్నింటికీ బిఆర్ఎస్ మద్దతు ఇచ్చిందని పేర్కొన్నారు. కుటుంబ పాలన, అవినీతిలో కెసిఆర్ ప్రభుత్వం మునిగిందని, తెలంగాణలో ప్రభుత్వ వ్యతిరేకత ఉందని ఆరోపించారు. కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి భారత్ జోడో యాత్రను ఎందుకు ఆపమంటున్నారు?అని ప్రశ్నించారు. రాహుల్ యాత్రకు మంచి స్పందన వస్తోందని, దేశంలో నిరుద్యోగ సమస్య భారీగా పెరిగిందని, కార్పొరేట్ల సంస్థలకే మోదీ ప్రభుత్వం వత్తాసు పలుకుతోందని ఆరోపించారు. ప్రత్యర్థులపై ప్రభుత్వ సంస్థలను ఉసిగొల్పుతుందని, ప్రతిపక్షాలను టార్గెట్ చేస్తున్నారని పేర్కొన్నారు. మనుషుల మధ్య ద్వేషాన్ని పెంచుతున్నారని ఆరోపించారు. జోడో యాత్రను అడ్డుకోవడానికి కేంద్రం కుట్రలు చేస్తుందన్నారు.

## వార్తాఫలం

**మేషం:** సన్నిహితుల సహకారంతో ముఖ్యమైన పనులు పూర్తి చేసారు.

**వృషభం:** సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటారు. ప్రయాణం లాభిస్తుంది.

**మిథునం:** శుభ వార్తలు వింటారు. సాహస నిర్ణయాలు తీసుకుంటారు.

**కర్కాటకం:** చిరు వ్యాపారులకు పోటీ ఏర్పడుతుంది. వివాదాలు తీరుతాయి.

**సింహం:** స్త్రీలకు శుభ యోగం. సామాన్య ధన లాభాలుంటాయి.

**కన్య:** ఆహార, ఆరోగ్య సలహాలు పాటించండి. నూతన వ్యక్తులతో పరిచయం.

**తుల:** కుటుంబ సమస్యలు తీరుతాయి. ఆలోచనల్లో స్థిరత్వం ఏర్పడుతుంది.

**వృశ్చికం:** విదేశీ ప్రయాణ ప్రయత్నాలు ఫలించే సూచనలున్నాయి. గృహ యోగం.

**ధనుస్సు:** ఉద్యోగులకు బాగుంటుంది. అనుకోని ప్రయాణం చేయాల్సి వస్తుంది.

**మకరం:** విద్యార్థులకు శుభ యోగం. వృద్ధుల ఆరోగ్యం మెరుగవుతుంది.

**కుంభం:** అనూహ్యంగా మొండి బకాయిలు వసూలవుతాయి. ఆలోచనలు ఫలిస్తాయి.

**మీనం:** మీ శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది. బ్యాంకు రుణాలు మంజూరు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**
మొత్తం బాధితులు 65.06 కోట్లు
మరణాలు-66.81 లక్షలు

**దేశంలో**
తాజా కేసులు - 157
మరణాలు - 3

**తెలంగాణలో**
తాజా కేసులు- 12
మృతులు -0

### SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:23/12/22

DAY - SINGAM SERIES Dr No:166
1st Prize Rs.100000/- 325852
2nd Prize Rs.7000/- 58766
3rd Prize Rs.3500/-
10285 16417 20820 27701 31306
54419 64031 70393 90459 98621
4th Prize Rs.200/-
2161 4735 5049 5611 5700 6639 7777
9452 9467 9917
5th Prize Rs.100/-
0548 1063 3402 3471 4656 6245 7286
8501 8713 9043
6th Prize Rs.50/-
0026 1201 2966 4355 5748 6922 8906
0070 1326 2995 4485 5824 6969 8954
0212 1389 3035 4623 5837 7033 9163
0213 1790 3053 4890 6009 7079 9167
0342 2017 3069 4949 6121 7323 9244
0402 2077 3212 4982 6209 7478 9325
0410 2378 3282 5006 6337 7950 9536
0413 2473 3378 5057 6373 8055 9628
0452 2474 3446 5089 6406 8385 9734
0523 2488 3561 5185 6492 8419 9774
0576 2591 3635 5232 6518 8440
0650 2657 3837 5258 6521 8494
0911 2688 4142 5310 6771 8637
1038 2855 4230 5452 6880 8824
1046 2909 4236 5732 6920 8888

DAY - KUIL SERIES Dr No:166
1st Prize Rs.100000/- 594938
2nd Prize Rs.7000/- 76648
3rd Prize Rs.3500/-
03423 06205 06989 28224 41729
51434 73796 77657 97175 98252
4th Prize Rs.200/-
0891 3739 4402 5452 5854 7597 8264
9011 9179 9924
5th Prize Rs.100/-
0092 0764 1182 1509 1885 2994 3695
5783 8347 8990
6th Prize Rs.50/-
0010 1243 3172 4289 6396 7426 8908
0090 1394 3194 4545 6489 7563 9096
0204 1460 3396 4561 6531 7619 9105
0205 1528 3538 4817 6619 7757 9215
0468 1585 3624 4827 6735 7911 9524
0536 1735 3656 4855 6736 8067 9662
0549 1751 3772 5114 6755 8205 9744
0728 1875 4003 5486 6790 8324 9842
0739 1931 4007 5615 6892 8330 9978
0798 2034 4023 5678 6930 8411 9985
0828 2093 4032 5835 7089 8475
0913 2459 4100 5869 7103 8487
0996 2603 4193 6091 7123 8632
1142 2677 4220 6329 7152 8736
1219 3149 4271 6368 7230 8884

### ROSA DEER GOLD FRIDAY
DrawDate on:23/12/22

DAY - ROSA SERIES Dr No:166
1st Prize Rs.100000/- 193167
2nd Prize Rs.7000/- 55615
3rd Prize Rs.3500/-
23141 24800 30174 38796 45762
48416 70183 72269 72564 87029
4th Prize Rs.200/-
0363 2891 3555 4596 5116 6443 6590
7789 9064 9139
5th Prize Rs.100/-
1015 1367 1532 2805 3651 3901 7601
8984 9095 9491
6th Prize Rs.50/-
0098 1412 2565 5179 6665 7291 8428
0133 1595 2849 5294 6680 7319 8495
0139 1620 3135 5365 6764 7487 8511
0281 1647 3397 5443 6776 7519 8536
0479 1686 3463 5457 6781 7521 8912
0548 2005 3714 5494 6848 7594 8999
0722 2187 3715 5554 6878 7647 9053
0887 2192 4336 5556 6925 7697 9056
0919 2194 4436 5855 7013 7949 9192
0947 2233 4456 5996 7166 8221 9418
0981 2256 4467 6024 7198 8258
1047 2270 4644 6066 7212 8260
1216 2318 4726 6089 7221 8346
1344 2441 4772 6193 7233 8368
1357 2558 5003 6512 7267 8399

DAY - DEER SERIES Dr No:166
1st Prize Rs.100000/- 967154
2nd Prize Rs.7000/- 03694
3rd Prize Rs.3500/-
13541 17244 17956 40535 64734
83021 91049 92711 97073 99147
4th Prize Rs.200/-
0105 1305 3110 4790 6527 6718 7586
8384 9333 9407
5th Prize Rs.100/-
0291 2196 2594 2684 5305 5493 6363
7796 8930 9507
6th Prize Rs.50/-
0019 1526 2671 3573 5414 7569 8724
0049 1744 2698 3781 5434 7628 8805
0151 1803 2699 3816 5601 7697 8810
0159 1809 2717 4113 5826 7882 8882
0283 1964 2723 4358 5829 7953 9029
0744 2033 2765 4515 6344 7976 9246
0825 2061 2881 4605 6467 8009 9584
0846 2067 2916 4623 6639 8420 9921
0871 2164 3078 4632 6807 8433 9925
0971 2265 3118 4670 6939 8440 9929
1114 2310 3221 4696 7099 8573
1137 2397 3239 4751 7243 8583
1150 2400 3245 4766 7287 8591
1206 2616 3411 4767 7350 8661
1380 2635 3537 5263 7417 8717

### THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:23/12/22

DAY - THANGAM SERIES Dr No:166
1st Prize Rs.100000/- 383945
2nd Prize Rs.7000/- 52475
3rd Prize Rs.3500/-
14109 15533 22017 31345 39438
56555 63985 65691 76493 86871
4th Prize Rs.200/-
1048 2238 3112 3895 4939 5215 8170
8331 8378 8819
5th Prize Rs.100/-
1073 3151 3409 5980 6058 7662 7975
8065 8390 9061
6th Prize Rs.50/-
0259 1646 3481 4372 6090 7506 8610
0396 1706 3502 4380 6235 7530 8719
0412 1773 3515 4415 6273 7653 9249
0605 1793 3516 4452 6354 7691 9448
0796 1961 3547 4876 6410 7776 9622
0952 1985 3580 4971 6422 7790 9642
0959 2021 3638 5024 6503 7922 9745
0979 2357 3715 5029 6568 8059 9903
0981 2668 3744 5155 6933 8178 9933
1011 2739 3897 5297 7032 8269 9986
1081 2939 4113 5328 7095 8384
1205 3033 4128 5406 7110 8417
1286 3044 4186 5429 7277 8433
1343 3095 4199 5568 7292 8485
1379 3288 4349 5826 7462 8561

DAY - VAIRAM SERIES Dr No:25
1st Prize Rs.50000/- 829823
2nd Prize Rs.7000/- 74570
3rd Prize Rs.3500/-
04145 08660 08738 08940 12532
37749 55192 57628 85810 88252
4th Prize Rs.200/-
0962 1038 1779 5506 6247 6419 7127
8781 9461 9605
5th Prize Rs.100/-
0080 0426 0456 0986 1666 4031 4264
5135 6512 9677
6th Prize Rs.50/-
0094 1552 2606 4246 5617 7118 8687
0186 1630 2607 4260 5666 7174 8718
0303 1847 2784 4275 5696 7238 8824
0486 1856 2979 4310 5707 7268 9197
0505 1890 2995 4527 5709 7314 9318
0546 1917 3054 4596 5734 7456 9356
0571 1943 3117 4600 5745 7683 9400
0768 1949 3147 4905 5751 7912 9579
0926 2008 3177 4938 6122 7962 9653
1158 2016 3295 4961 6212 7982 9906
1177 2246 3404 4992 6283 8183
1203 2266 3488 5112 6338 8201
1377 2360 3618 5160 6354 8204
1488 2371 3858 5292 6366 8246
1520 2454 4038 5510 6703 8262

### NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:23/12/22

DAY - NALLANERAM SERIES Dr No:166
1st Prize Rs.50000/- 489421
2nd Prize Rs.7000/- 59092
3rd Prize Rs.3500/-
00352 04829 21332 30852 44690
57122 76466 83785 84704 85764
4th Prize Rs.200/-
0686 2141 3507 4415 5642 5667 5900
6367 8911 9050
5th Prize Rs.100/-
1140 1349 4012 4951 5222 6073 6882
8006 8099 9078
6th Prize Rs.50/-
0030 1700 3224 4563 5927 7024 9142
0135 1735 3232 4732 5986 7362 9163
0278 1895 3263 4762 6061 7456 9266
0329 1963 3342 4971 6192 7521 9269
0332 2049 3448 4976 6203 7633 9321
0407 2287 3465 5022 6227 7713 9444
0569 2395 3586 5059 6228 7905 9480
0858 2402 3615 5093 6244 7980 9531
0945 2405 3811 5112 6477 8191 9646
1044 2413 3813 5191 6590 8479 9932
1092 2558 3984 5279 6661 8670
1198 2569 4010 5429 6667 8733
1200 2935 4071 5610 6852 8799
1237 3203 4299 5639 6943 8873
1566 3213 4425 5683 6975 9138

DAY - MANI SERIES Dr No:25
1st Prize Rs.50000/- 543343
2nd Prize Rs.7000/- 28402
3rd Prize Rs.3500/-
02995 14270 24989 31348 48948
61364 61458 90411 92922 98247
4th Prize Rs.200/-
1074 2869 3574 4403 4910 5402 7012
8187 8522 9577
5th Prize Rs.100/-
0460 0623 1298 2171 3511 5026 5736
8540 9174 9944
6th Prize Rs.50/-
0053 1688 2566 4298 6312 8139 9512
0145 1825 2704 4312 6460 8378 9514
0205 1887 2888 4404 6538 8425 9552
0388 2057 2954 4491 6581 8598 9560
0390 2159 3142 4617 6778 8645 9614
0488 2162 3222 4844 6833 8688 9658
0757 2182 3259 5058 6998 8762 9675
0865 2194 3394 5063 7080 8898 9704
1025 2195 3467 5145 7281 8984 9797
1054 2258 3702 5285 7317 8987 9941
1277 2294 3737 5734 7576 9097
1355 2354 3777 5899 7856 9223
1502 2414 3959 5922 7911 9338
1539 2437 4006 5977 7926 9395
1676 2513 4237 6219 8071 9424

### KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:23/12/22

DAY - KUMARAN SERIES Dr No:166
1st Prize Rs.50000/- 572602
2nd Prize Rs.7000/- 34131
3rd Prize Rs.3500/-
13266 16077 25040 53102 57488
63624 72461 75924 88102 90151
4th Prize Rs.200/-
0614 2734 4369 4861 5215 5485 5829
8291 8510 9326
5th Prize Rs.100/-
0828 1145 2035 2237 2290 4584 6036
6301 6580 7957
6th Prize Rs.50/-
0301 1538 3056 4302 5582 7275 8946
0404 1572 3077 4333 6050 7277 8982
0530 1755 3109 4420 6229 7354 9082
0546 1876 3333 4476 6262 7450 9103
0601 1923 3367 4522 6408 7546 9236
0604 1992 3541 4544 6419 7718 9367
0733 2023 3566 4652 6542 7750 9459
0795 2088 3721 5026 6606 7893 9896
0886 2194 3776 5141 6835 8031 9904
0952 2297 3810 5186 6903 8122 9958
1087 2543 3848 5199 6965 8285
1227 2659 4095 5224 7018 8286
1314 2879 4145 5246 7147 8601
1414 2898 4146 5497 7160 8613
1434 2975 4167 5555 7264 8704

DAY - VISHNU SERIES Dr No:166
1st Prize Rs.50000/- 937704
2nd Prize Rs.7000/- 67516
3rd Prize Rs.3500/-
06286 12878 21594 44337 49001
59824 65854 77703 80074 80837
4th Prize Rs.200/-
0754 1887 3010 3577 4064 4509 6029
7763 8410 9679
5th Prize Rs.100/-
1482 1805 2393 2781 3258 3380 4104
5451 7492 7745
6th Prize Rs.50/-
0029 1921 3160 4892 6242 7835 9019
0207 1950 3206 4909 6304 7887 9100
0241 1984 3317 4984 6372 8028 9206
0302 2092 3625 5073 6758 8182 9208
0426 2222 3664 5074 7160 8219 9286
0446 2252 3696 5078 7201 8241 9350
0448 2370 3828 5091 7282 8318 9549
0489 2415 3963 5141 7435 8449 9702
0797 2524 3965 5179 7489 8451 9811
0933 2629 4065 5247 7649 8548 9885
0941 2685 4110 5281 7685 8655
1090 2710 4277 5387 7709 8669
1650 2782 4495 5703 7768 8727
1709 2835 4796 5824 7792 8744
1779 3096 4838 6090 7794 8949

### SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:23/12/22

SWARNALAXMI SERIES Dr No:166
1st Prize Rs.50000/- 546144
2nd Prize Rs.7000/- 79449
3rd Prize Rs.3500/-
13349 24414 35676 46824 57997
68543 79747 81125 81327 92244
4th Prize Rs.200/-
0124 0174 2398 3243 3602 4382 6103
8397 8906 9663
5th Prize Rs.100/-
0677 1373 3132 3428 4407 5448 6109
6613 8904 9342
6th Prize Rs.50/-
0164 1118 3547 5482 6728 7822 9144
0215 1279 3686 5526 6858 7893 9221
0283 1296 3748 5605 7148 7958 9288
0321 1308 3822 5618 7173 7964 9314
0387 1343 3925 5647 7259 8069 9331
0437 1349 3980 5699 7272 8210 9332
0440 1560 4032 5863 7416 8287 9406
0473 1902 4340 5875 7516 8471 9603
0539 1943 4389 5967 7546 8684 9609
0793 2083 4712 6054 7562 8693 9727
0795 2201 4793 6058 7592 8719
0871 2643 4866 6441 7632 8745
0990 2777 4941 6642 7674 8790
1056 3022 5252 6706 7740 8868
1069 3424 5289 6707 7780 8999

DAY - LION SERIES Dr No:25
1st Prize Rs.50000/- 745298
2nd Prize Rs.7000/- 56893
3rd Prize Rs.3500/-
12377 23207 23977 34819 45571
56474 67637 78221 89738 91165
4th Prize Rs.200/-
0278 2733 3267 3572 3638 5516 5994
6693 9117 9776
5th Prize Rs.100/-
0634 0823 0998 1343 1679 1714 3763
5993 8010 8988
6th Prize Rs.50/-
0033 1167 3108 5378 6319 7725 8734
0049 1181 3254 5382 6463 7750 9153
0069 1251 3324 5419 6530 7763 9202
0188 1643 3374 5529 6704 7779 9327
0191 1784 3447 5603 6764 7851 9439
0364 1793 3971 5663 6803 7882 9621
0387 1911 3978 5679 7135 7941 9709
0404 1962 4075 5825 7148 8161 9777
0491 2023 4403 5848 7280 8245 9793
0514 2153 4502 5952 7323 8329 9849
0832 2205 4549 6002 7340 8376
0902 2257 4668 6095 7447 8414
0919 2498 4814 6158 7548 8526
0999 2656 4896 6185 7595 8584
1127 3105 4924 6318 7613 8683

# ఉద్యాన విద్య, అభివృద్ధితో అగ్ర దేశాల సరసన భారత్

- ఆ రంగాల్లో పరిశోధనలు దేశానికి చాలా అవసరం
- గవర్నర్ తమిళిసై సౌందరరాజన్

**ములుగు, డిసెంబరు 23, ప్రభాతవార్త:** ప్రజల ఆరోగ్యాన్ని పెంపొందించే మేలురకం ఉత్పత్తులే లక్ష్యంగా పరిశోధనలు నిర్వహించాలని గవర్నర్, శ్రీ కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం చాన్స్‌లర్ తమిళిసై సౌందరరాజన్ ఉద్యాన విశ్వవిద్యాలయ విద్యార్థు లకు సూచించారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా మండలకేంద్రమైన ములుగులో శ్రీ కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం రెండవ స్నాతకోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గవర్నర్‌కు విశ్వ విద్యాలయం ఉపకులాపతి నీరజప్రభాకర్, రిజిస్ట్రార్ భగవాన్, ప్రొఫెసర్లు, పరిశోధకులు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌సి కూరగాయల విభాగంలో అత్యధిక ఒజిపిఎ సాధించిన గాయత్రి, స్నేహప్రియ, సంధ్యా రాణి, సాయిప్రియకు ఆమె బంగారు పతకాలు అందజేసి అండర్ గ్రాడ్యుయేషన్ విద్యార్థులకు డిగ్రీ పట్టాలను, పిహెచ్‌డి చేసిన వారికి డాక్టరేట్ పట్టాలను మొత్తం 575 మంది విద్యార్థినీ, విద్యార్థులకు ఆమె పట్టాలను అందజేశారు. అనంతరం విద్యార్థులనుద్దేశించి గవర్నర్ మాట్లాడుతూ ఉద్యాన విద్య అభివృద్ధిలో అగ్రగామి దేశాల సరసన భారత్ నిలవడం చాలా గర్వంగా ఉందని ఆమె ఆనందం వ్యక్తం చేశారు. అన్ని విద్యల్లో కంటే వ్యవసాయ, ఉద్యానవన విద్య చాలా గొప్పదని ఆమె తెలిపారు. ఉద్యాన రంగం వ్యవసాయ రంగానికి మూలస్తంభం లాంటిదని, ఎలాంటి అనారోగ్యాలు లేకుండా గత తరం మనుషులు ఎలాంటి ఆహారం తీసుకొని ఆరోగ్యవంతంగా బతికారో అలాంటి ఆరోగ్యవంతమైన పంటలను పండించడానికి ఉద్యాన విద్యార్థులు విస్తృతమైన పరిశోధనలు జరపాలని ఆమె తెలిపారు. గతంలో వివిధ రకాలైన వరి ధాన్యాలను వివిధ సందర్భాల్లో ఆహారంగా తీసుకునేవారు కానీ ప్రస్తుతం పాలీష్ చేసిన వరి బియ్యం ఆహారంగా తీసుకోవడం మూలంగా శరీరానికి అవసరమైన ప్రొటీన్లను పొంద లేకపోతున్నామని అన్నారు. కరోనా వైరస్ పౌష్టికాహారం విలువను ప్రపంచానికి తెలిపేలా చేసిందని, మానవాళికి ఆరోగ్యవంతమైన ఆహారాన్ని అందించే ఉత్పత్తుల సృష్టి జరిగేలా ఉద్యాన విద్యార్థులు నిరంతరం పరిశోధనలు నిర్వహించాలని ఆమె కోరారు. శాకాహారం, పండ్లు, పూల వల్ల మానవాళికి జరిగే లాభాలను ప్రజల్లోకి తీసుకెళ్ళేలా కృషి చేయాల న్నారు. నెగిటివ్ ఆలోచనలు చేయకుండా పాజిటీవ్‌గా ఆలోచించి విశ్వవిద్యాలయంలో కల్పించిన సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని సమాజ శ్రేయస్సు కు ఉపయోగపడేలా నైపుణ్యాన్ని సాధించాలని ఈ సందర్భంగా గవర్నర్ విద్యార్థులకు సూచించారు. భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి డిప్యూటీ డైరెక్టర్ జనరల్ (ఆర్టికల్చర్) డాక్టర్ ఆనంద్‌కుమార్‌సింగ్ మాట్లాడుతూ దేశంలో సగం జనాభా వ్యవసాయం మరియు వ్యవసాయ అనుబంధ రంగాలపై ఆధారపడి ఉందని, వ్యవసాయ రంగానికి ఉద్యాన పంటలు తోడైనప్పుడు మాత్రమే రైతులు అభివృద్ధి సాధిస్తారని అన్నారు. ఈ కార్యక్రమం లో యూనివర్సిటీ ప్రొఫెసర్లు, అండర్ గ్రాడ్యుయేషన్, గ్రాడ్యుయేషన్, పిహెచ్‌డి విద్యా ర్థులు, విద్యార్థుల తల్లి దండ్రులు, యూనివర్సిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థికి పట్టా అందజేస్తున్న గవర్నర్ తమిళిసై

## హత్య కేసులో ఏడుగురికి యావజ్జీవ శిక్ష

### ఒక్కొక్కరికి రూ. 13 వేలు జరిమానా

**పెద్దేముల్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** పెద్దేముల్ మండలంలోని తట్టెపల్లిలో జరిగిన హత్య కేసులో ఏ1గా మల్ల జాయినల్మిన్, ఏ3 ముల్లా ఫజిల్, ఏ3 ముల్లా సులేమాన్, ఏ5 ముల్లా షఫీ, ఏ7 ఖాజ, ఏ8 నయుం, ఏ9 ఫయుం లకు వికారాబాద్ జిల్లా సేషన్ జడ్జి సుదర్శన్ యావజ్జీవ కారగార శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ.13 వేలు జరిమాన విధించినట్లు ఎస్ఐ అబ్దుల్ రవూఫ్ తెలిపారు. ఎస్ఐ రవూఫ్ తెలిపిన వివరాల ప్రకారం... పెద్దేముల్ మండలం తట్టెపల్లిలో ఏ1 నేరస్థుని కుమారుడు అయిన మహబూబ్ ఒక నెల క్రితం పిర్యాదుదారుని పొలం వద్ద కరెంటు షాకు తగిలి మృతిచెందాడు. ఈ విషయంలో మహబూబ్‌ని పిర్యాదు దారుని కుటుంబ సభ్యులు చంపి ఉంటారని అనుమానంతో జులై 9,2011నాడు పిర్యాదు దారుడి కుమారుడు ఖాజమై నొద్దిన్‌ని నేరస్తులు కత్తులు, గొడ్డళ్లతొ దాడి చేసి చంపారని పెద్దేముల్ ఎస్ఐ రఘునాథ్ 2011లో కేసు నమో దు చేసినారు. వాదో పవా దాలు విన్న న్యాయమూర్తి ముద్దాయిలకు శుక్రవారం యావ జ్జీవ కారగారశిక్షతోపాటు ఒక్కొక్కరికి రూ.13 వేలు జరిమానా విధించారని అన్నారు. ఈ కేసులో ఎస్‌పి కోటిరెడ్డి, అడి షనల్ ఎస్‌పి రషీద్ పర్య వేక్షణలో శిక్ష పడేందుకు కృషి చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ నారాయన్‌గౌడ్, శుక్లవర్ధన్ రెడ్డి, తాండూరు డిఎస్‌పి శేఖర్ గౌడ్, తాండూరు రూరల్ సిఐ రాంబాబు పెద్దేముల్ ఎస్ఐ రవూప్, సిడిఓ రామకృష్ణ సిబ్బందికి మృతుని కుటుంబ సభ్యుల ధన్యావాదాలు తెలి పారు.

IN THE COURT OF THE HON'BLE IInd SENIOR CIVIL JUDGE, CCC At HYDERABAD
OS No 1000 of 2018
BETWEEN:
M/S ICICI BANK LIMITED
Rep by its Authorised Representative & POA Holder ...Plaintiff
AND
Sanjay Verraragavulu Senthamaraj ...Defendant
To
Sanjay Veeraragavulu Senthamaraj,
S/o. S. Veeraragavulu, Age Major, 13-1-95, Flat No. 502, Sri Harsha Residency Mothi Nagar, Hyderabad-18
Please take Notice that the above OS No 1000 of 2018 is stand posted to 04.01.2023 at 10.30 AM for your appearance. You are here by directed by the Hon'ble court to appear before the said court on the date and time mentioned above. If you fail to appear, then the matter will be heard in your absence.
Hyderabad.
14.12.2022
(BY ORDER OF THE COURT)
B. PRAVEEN KUMAR
Advocate
9618131713

FORM NO. 14
[See Regulation 33(2)]
By Regd. A/D, Dasti failing which by Publication.
OFFICE OF THE RECOVERY OFFICER - I/II DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD(DRT 2)
1st Floor, Triveni Complex Abids, Hyderabad- 500001
DEMAND NOTICE
NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961
RC/171/2020 09.12.2022
ICICI Bank Limited
Versus
Bellam Ramadevi And Others
To,
(CD 1) Bellam Ramadevi
R/o. Plot No. 1980, Flat No 102, Smile Homes, Kakatiya Hills, Pragathinagar, Quthbullapur Hyderabad, Telangana - 500090
(CD 2) Bellam Ashok Kumar
R/o. Plot No. 1980, Flat No 102, Smile Homes, Kakatiya Hills, Pragathinagar, Quthbullahpur, Hyderabad, Telangana-500090
(CD 3) Ashok Kumar Transport
R/o. Plot No. 1980, Flat No 102, Smile Homes, Kakatiya Hills, Pragathinagar, Quthbullahpur, Hyderabad, Telangana-500090
This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD(DRT 2) in OA/672/2019 an amount of Rs. 4634024.85 (Rupees Forty Six Lakhs Thirty Four Thousands Twenty Four And Paise Eighty Five Only ) along with pendentellite and future interest @ 9.49 % Simple Interest Yearly w.e.f. 29/08/2019 till realization and costs of Rs 83000 (Rupees Eighty Three Thousands Only) has become due against you (Jointly and severally/ Fully/ Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on 17/02/2023 at 10:30 a.m. for further proceedings.
5. In addition to the sum aforesaid, you will also be liable to pay:
(a) Such interests as is payable for the period commencing immediately after this notice of the certificate / execution proceedings.
(b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and warrants and other processes and all other proceedings taken for recovering the amount due.
Given under my hand and the seal of the Tribunal, on this date: 09/12/2022.
Recovery Officer
DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT 2)

## ఔట్‌డోర్ డిజిటల్ ప్రకటనల్లో రెండు డిస్‌ప్లేతో యాడ్స్

- సరికొత్త టెక్నాలజీతో ముందుకొస్తున్న కంపెనీలు
- అన్ని మెట్రో నగరాల్లో విస్తరణ

**హైదరాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** ఔట్‌డోర్ డిజిటల్ ప్రకటనల్లో సరికొత్త టెక్నాలజీతో కంపెనీలు ముందుకు వస్తున్నాయి. కొత్తగా ఔట్‌డోర్ డిజిటల్ ప్రకటనల్లో రెండు డిస్‌ప్లేతో యాడ్స్‌ను ప్రారంభించాయి. అందులో భాగంగా బెల్ ప్లస్ మీడియా సంస్థ డిజిటల్ ప్రకటనల్లో రెండు డిస్‌ప్లేలతో ఔట్‌డోర్ యాడ్స్‌తో అన్ని మెట్రో నగరాల్లో విస్తరించింది. ప్రకటన కర్తలకు అందుబాటు ధరలతో ముందుకు సాగుతున్నట్టు సంస్థ కో ఫౌండర్లు గాయత్రీ, అభిలాష్ మీడియాకు తెలిపారు. కంపెనీ ఏర్పాటైన రెండేళ్లల్లోనే దేశంలోని మెట్రో నగరాల్లో 3200 పైగా స్క్రీన్లతో విస్తరించినట్టు తెలిపారు. భారత్‌లో ఔట్‌డోర్ డిజిటల్ ప్రకటనల్లో వేగంగా వృద్ధి చెందుతున్న కంపెనీగా నిలిచినట్టు సంస్థ కో ఫౌండర్లు గాయత్రి రెడ్డి చప్పిడి, దేవ్ అభిలాష్ రెడ్డి కొత్తపు చెప్పారు. దేశంలో తొలిసారిగా రెండు డిస్‌ప్లేలతో స్క్రీన్లను ఏర్పాటు చేసిన ఘనత తమదేనన్నారు. అత్యాధునిక సాఫ్ట్‌వేర్‌తో అతి తక్కువ ఖర్చుతో సౌకర్యవంతంగా ప్రకటనలను వాడుతున్నట్టు వారు తెలిపారు. ఈ ఏడాది డిసెంబర్ చివరి నాటికి 20వేల స్క్రీన్లు ఏర్పాటయ్యే అవకాశం ఉన్నట్టు చెప్పారు.

## బీబీనగర్ ఎయిమ్స్ పూర్తి చేయడంలో కేంద్ర, రాష్ట్ర సర్కార్లు విఫలం

### లోకసభలో ఈ అంశాన్ని లేవనెత్తిన ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** బీబినగర్‌లోని ఎయిమ్స్‌ని పూర్తి చేయడంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం జాప్యం చేస్తుందని కాంగ్రెస్ ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మండి పడ్డారు. తెలంగాణలోని టిఆర్ఎస్ ప్రభుత్వం ఈ విషయంలో కేంద్రంతో ఖచ్చితమైన వైఖరిని అనుసరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. శుక్రవారం లోకసభలో లోకసభలో లేవనెత్తిన ఎయిమ్స్ బీబీనగర్‌కు సంబంధించిన ప్రశ్నకు కేంద్ర మంత్రి మన్సుఖ్ మాండవీయ ఇచ్చిన సమాధానానికి తాను దిగ్భ్రాంతి గురయ్యానని అన్నారు. గత నాలుగు సంవత్సరాలలో ఎయిమ్స్ బీబీనగర్ ఏర్పాటులో ఎలాంటి పురోగతి లేదన్నాని మంత్రి అందించిన గణాంకాలు స్పష్టంగా తెలిసిపోతున్నాయన్నారు. ప్రధానమంత్రి స్వస్త సురక్ష యోజన కింద 22 కొత్త ఎయిమ్స్ మంజూరు కాగా ఆరు ఎయిమ్స్ పనిచేస్తుండా, బీబీనగర్ ఎయిమ్స్‌తో పాటు మరో 16 వివిధ దశల్లో ఉన్నాయన్నారు. బీబీనగర్ ఎయిమ్స్‌ను పూర్తిచేసేందుకు కేంద్రం నిధులు విడుదల చేయడంలేదని, ఖాళీలను భర్తీ చేయడం లేదన్నారు. బీబీనగర్ ఎయిమ్స్‌ను 17, డిసెంబరు 2018 కేంద్రమంత్రి వర్గం ఆమోదం తెలుపగా రూ. 1028 కోట్లు మంజూరు చేసిందని, అయితే ఇప్పటి వరకు రూ.31.71కోట్లు మాత్రమే మంజూరు అయ్యాయన్నారు. సెప్టెంబరు 2022 పూర్తిచేసేందుకు తుది గడువు ఉండగా, దీన్ని జనవరి 2025కు పొడగించారన్నారు. ఎయిమ్స్‌పై తాను పది సార్లు పార్లమెంటులో ప్రశ్నలను లేవనెత్తినట్లుతెలిపారు. 183 ఫ్యాకల్టీ పోస్టులుంటే 94 ఖాళీలున్నాయని, 971 అధ్యాపకేతర పోస్టులలో 784 ఖాళీలు ఉన్నాయన్నారు. ఏపి పునర్వ్యస్థీకరణ చట్టం ప్రకారం ఏపిలో మంగళగిరిలో ఏయిమ్స్‌కు రూ.1618 కోట్లకు గానూ రూ.1288.98 కోట్లు కేటాయించిందన్నారు. తెలంగాణాకు మాత్రం రూ.31.71 కోట్లుకేటాయించిందన్నారు. తెలంగాణ వివక్ష చూపుతూ సవతి తల్లి ప్రేమ చూపుతుందన్నారు. ఎయిమ్స్ జాప్యానికి రాష్ట్రంలోని టిఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు.

### ప్రధాని విధానాలకు వ్యతిరేకంగా

## కార్మికులు, రైతులు, యువత నడుం బిగించాలి

### పేదల హక్కుల కోసం సమరమే లక్ష్యం: కేరళ కార్మిక మంత్రి శివనుట్టి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** కేంద్ర సర్కారు అవలంభిస్తున్న విధానాలతో కార్మిక లోకానికి ఏలాంటి సంక్షేమం అందడం లేదని కేరళ రాష్ట్ర కార్మికశాఖ మంత్రి శివనుట్టి అన్నారు. జిల్లా కేంద్రంలో గత మూడు రోజులుగా నిర్వహించిన సీఐటీయూ 4వ రాష్ట్ర మహాసభల ముగింపు సందర్భంగా శుక్రవారం డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించిన బహిరంగ సభలో అయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వాల విధానాలతో అసంఘటిత కార్మిక రంగం అగమవుతుందన్నారు. బూర్జువా పార్టీలలాగ ఎన్నికల్లో కోట్లు ఖర్చుపెట్టి, ప్రజలకు పైసలు ఇచ్చి అధికారంలోకి వచ్చేటోళ్లం కాదన్నారు. పేదల హక్కుల కోసం పోరాడడమే తమ లక్ష్యమన్నారు. అంగన్‌వాడీ, అశ కార్యకర్తల పరిస్థితి దారుణంగా ఉందన్నారు. అంగన్‌వాడీ టీచర్లుకు కేరళలో రూ.12 వేలు ఇస్తుంటే యూపిలో రూ.4 వేలు ఇసు_న్నారని ఇదేనా సబ్‌క సాత్ సబ్ కా వికాస్ అని ప్రశ్నించారు. వ్యవసాయ రంగం రోజు రోజుకూ దిగజారిపోవడంతో కోట్లాది ప్రజలు కూలీలులగా వలసలు వెళ్తున్నారని వాపోయారు. సుదీర్ఘంగా దేశాన్ని పాలించిన కాంగ్రెస్ హయాంలో పేదల సంక్షేమానికి ఒరిగిందేమిలేదన్నారు. అచ్చె దిన్ అంటూ వచ్చిన మోడీ కార్పోరేట్ పాలన సాగిస్తున్నారని మండిపడ్డారు. దేశంలో అచ్చేదిన్ పేదలకు, కార్మికులకు రాలేదని కార్పోరేట్ సంస్థలకు వచ్చిందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ సబ్కాసాత్ సబ్కా వికాస్ అని మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. కార్మికుల హక్కులను మోడీ సర్కారు పూర్తిగా కాలరాస్తుందన్నారు. అన్ని జాతీయ సంస్థలను కార్పోరేట్‌కు కంపెనీలకు ధారాదత్తం చేస్తున్నారని తెలిపారు. రైల్వే, హైటెన్షన్ వైర్లు, బిఎస్ఎన్ఎల్ లాంటి దేశ సంపదను కార్పోరేట్ శక్తులకు అప్పనంగా అప్పగిస్తున్నారని పేర్కొన్నారు. ప్రధాని మోడీ విధానాలకు వ్యతిరేకంగా దేశ ప్రజలు, కార్మికులు, రైతులు, యువత నడుం బిగించాలన్నారు. సెక్యూలరిజం అశయాన్ని చంపి, హిందు రాజ్యమే లక్ష్యంగా కేంద్రం అడుగులు వేస్తుందన్నారు. మైనార్టీలు, దళితులు, గిరిజనులపై దాడులు పెరిగాయన్నారు. కార్మికుల ఐక్యత దెబ్బతింటే పెట్టుబడి వర్గాలను ఎది రించే శక్తి కోల్పోతామన్నారు. సీఐటీయూ జాతీయ అధ్యక్షురాలు హేమ లత, ప్రధాన కార్యదర్శి తపన్ సేన్, సాయిబాబా, రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు వీరయ్య, రమ, జయలక్ష్మీ, వెంకటేశ్వరావు, మల్లికార్జున్, విఎస్‌రావు, ఈశ్వరావు, రాజారెడ్డి, భాస్కర్, వెంకటేష్, పద్మశ్రీ, చంద్రశేఖర్, మధు, మల్లేష్, రాములు తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు.



సిఐటియు 4వ మహాసభలలో మాట్లాడుతున్న కేరళ కార్మిక మంత్రి శివనుట్టి

## రాజధానిలో మహిళల భద్రతకు మరింత ప్రాధాన్యం

### త్వరలో ఏడు జోన్ల ఏర్పాటు

### ప్రతి జోన్‌లో మహిళా పోలీస్‌స్టేషన్, సైబర్‌క్రైమ్ స్టేషన్ల ఏర్పాటు

### బేగంపేట మహిళా పోలీస్‌స్టేషన్‌ను ప్రారంభించిన నగర పోలీస్ కమీషనర్ సివి ఆనంద్



పోలీసు సిబ్బందితో కమిషనర్ సివి ఆనంద్

**హైదరాబాద్ (బేగంపేట) డిసెంబరు 23, ప్రభాతవార్త:** రాష్ట్ర రాజధానిలో మహిళల భద్రత కోసం మరింత ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు హైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్ సీ.వీ.ఆనంద్ పేర్కొన్నారు. శుక్రవారం బేగంపేట లో ఆధునీకరించిన మహిళా పోలీస్‌స్టేషన్‌ను నగర పోలీస్ కమీషనర్ సీ.వీ.ఆనంద్ నార్త్‌జోన్ డీసీపీ చందనా దీప్తితో కల్సి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ సీ.వీ ఆనంద్ మాట్లాడుతూ నగరంలో ప్రజలకు పోలీసు సేవలను మరింత అందుబాటులోకి తీసుకు వచ్చే విధంగా రెండు కొత్త సౌకర్యాలను అందుబాటులోకి తీసుకు రానున్నట్లు వెల్లడించారు. త్వరలో 7జోన్లను ఏర్పాటు చేయనున్నామని, ప్రతి జోన్‌లో ఒక మహిళా పోలీస్‌స్టేషన్, సైబర్ క్రైం పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేసి ప్రజలకు పోలీసు సేవలను మరింత సౌలభ్యంగా అందించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. నూతనంగా ప్రారంభించుకున్న మహిళా పోలీస్‌స్టేషన్ ఎంతో విశాలంగా ఉందని, మహిళా పోలీస్‌స్టేషన్ ఇన్స్‌పెక్టర్ శివశంకర్ చొరవ, దాతల సహకారంతో పలు సౌకర్యాలు ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. గ్రౌండ్‌ఫ్లోర్‌లో అడ్మిన్ ఎస్సైల కార్యాలయాలు, రిసెప్షన్ కౌంటర్లు, మొదటి అంతస్తులో ఎస్ హెచ్ ఓ కార్యాలయం టెక్ టీమ్‌ల కోసం వర్క్‌స్టేషన్లు, సౌకర్యవంతమైన వెయిటింగ్ ఏరియా, మహిళా సిబ్బందితో పాటు ఫిర్యాదు దారుల కోసం టాయ్‌లెట్లు ఏర్పాటు చాలా బాగుందన్నారు. స్టేషన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పూల మొక్కలు ఆహ్లాదకరమైన వాతావరణం ఉందన్నారు. ఆపదలో ఉన్న మహిళల ఫిర్యాదుల పరిష్కారానికి మహిళా పీఎస్ సిబ్బంద కృషి చేయాలని అధికారులకు సిబ్బందికి సీపీ సూచించారు. ఈ కార్య క్రమంలో అడిషినల్ సీపీ క్రైమ్స్ ఏఆర్ శ్రీనివాస్, జాయింట్ సీపీ గజరావుభూపాల్, షీటీమ్స్ అడిషినల్ డీసీపీ శిరీషా, నార్త్‌జోన్ డీసీపీ చందనాదీప్తి, బేగంపేట ఏసీపీ పృథ్వీధర్‌రావు, బేగంపేట ఎస్‌హెచ్‌ఓ శ్రీనివాసరావు, మహిళా పోలీస్‌స్టేషన్ ఇన్స్‌పెక్టర్ శివశంకర్, మహిళా ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
పురపాలక సంఘ కార్యాలయము దుబ్బాక, జిల్లా: సిద్దిపేట
టెండరు నోటీసు
నం. EI/667/PP/2022 తేదీ: 22.12.2022.
దుబ్బాక పురపాలక సంఘ పరిధిలో పట్టణ ప్రగతి నిధులు (8 పనులు) మొత్తం రూ.55.80 లక్షలు. వివిధ రకాల అభివృద్ధి పనులు చేపట్టుటకు ఈ ప్రొక్యూర్‌మెంట్ ద్వారా అభివృద్ధి పనులకు టెండర్ ఆహ్వానించనైనది. 1. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడింగ్ ప్రారంభ తేదీ: 23.12.2022 ఉ.10.00 గం. 2. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడింగ్ చివరి తేదీ: 28.12.2022 సా.4.00గం. 3. బిడ్ వ్యాలిడిటీ పీరియడ్: 90 రోజులు. 4. వివరములకు సంప్రదించు ఫోన్ నెం. 9849069769, 7702900570. పైన తెలిపిన పనులకు టెండర్ ద్వారా ఆహ్వానించనైనది. తదుపరి వివరాలకు ఈ ప్రొక్యూర్‌మెంట్ వెబ్‌సైట్: www.eprocurement.telangana.gov.in సంప్రదించగలరు.
DIPR.No.10481-PP/CL/Advt/1/2022-23 తేదీ: 23.12.2022 సం/-.కమిషనర్, పురపాలక సంఘం, దుబ్బాక.

తెలంగాణ ప్రభుత్వం
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
నిట్ నెం..63/2022-23/ABD/DB/NIT/1024 తేదీ: 21.12.2022.
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (R&B) అసెంబ్లీ భవనముల డివిజను వారు దిగువ పనులకుగాను టెండర్లను ఆహ్వానించుచున్నారు (1) తెలంగాణ లెజిస్లేటివ్ అసెంబ్లీ ప్రాంగణము హైదరాబాద్ యందు గల TSLA క్యాంటీను యందు కొత్త టాయిలెట్ ఏర్పాటు మరియు AAC మెసనరీ గోడలతో వెల్డెడ్ మెష్ రీప్లేస్‌మెంట్. కొత్త షెడ్ నిర్మాణం. తలుపులు మరియు కిటికీల ఏర్పాటు మరియు స్టోర్ రూమ్‌నకు పెయింటింగ్ (టర్న్‌కీ)-3వ పిలుపు, అంచనా విలువ: రూ.3,82,085/-, (2) తెలంగాణ లెజిస్లేటివ్ అసెంబ్లీ పరిపాలక భవనం పై ఫ్లోర్ పై గల RO ప్లాంటునకు పై కప్పు, పైపులు మరియు అవసరమైన సివిల్ పనులు చేయుట (టర్న్‌కీ), 5వ పిలుపు ECV రూ. 3,90,319/-. డౌన్‌లోడ్ ముగింపు తేది: 30.12.2022న మ.2.00గం.లు, బిడ్ తెరచు తేది: 30.12.2022న మ.2.30గం.ల నుండి. ఫోన్ నెం. 040-29700814/సెల్ నెం. 9440818113, మరిన్ని వివరములు https://www.tender.telangana.gov.in చూడగలరు.
DIPR.No.2817-DP/CL/Advt/1/2022-23 తేదీ: 23.12.2022 సం/-.ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (R&B), అసెంబ్లీ భవనముల డివిజన్, హైదరాబాద్.

రైల్ ల్యాండ్ డెవలప్‌మెంట్ అథారిటీ
(రైల్వే మంత్రిత్వ శాఖ క్రింద చట్టబద్ద అథారిటీ, భారత ప్రభుత్వము)
యూనిట్ నెం.702-B, 7వ అంతస్తు, కొనెక్షస్ టవర్-II, DMRC భవనం, భవభూతి మార్గ్ అజ్మేరీ గేట్, న్యూఢిల్లీ-110002
ఇ-టెండరు ద్వారా ప్రతిపాదన కోసం విజ్ఞప్తి
(RFP ప్రకటన నెం.RLDA/RFP/CD-80 ఆఫ్ 2022, తేది: 08.12.2022)
కొన్నూర్ హై రోడ్ మరియు రైల్వే యొక్క డంకన్ రోడ్ వెంట ఉన్న అయనవరం రైల్వే కాలనీ, చెన్నై (TN) రైల్వే భూమి యొక్క పార్ట్ A ఎక.2.5, పార్ట్ B ఎక.2.5, పార్ట్ C ఎక.3.6 మూడు భూమి భాగాల పేరిట, వర్తకాభివృద్ధి కొరకు 60 సంవత్సరాలకు లీజు మంజూరు

| భూ భాగం | విస్తీర్ణత | అనుమతించిన FSI | బిడ్ సెక్యూరిటీ | రిజర్వు వెల |
|---|---|---|---|---|
| A | 2.5 ఎకరాలు | 3.25 | రూ.75.00 లక్షలు | రూ.28.55 కోట్లు |
| B | 2.5 ఎకరాలు | 2.0 | రూ.35.00 లక్షలు | రూ.19.12 కోట్లు |
| C | 3.6 ఎకరాలు | 2.0 | రూ.75.00 లక్షలు | రూ.27.44 కోట్లు |

WEBEX పై ఆన్‌లైన్ ప్రి-బిడ్ సమావేశం: 06వ జనవరి, 2023 ఉ.11.30 గం. వద్ద
(ఆన్‌లైన్ WebEx సమావేశం ID: 25546230945, పాస్‌వర్డ్: meeting@1234)
ఇ-బిడ్ ఆన్‌లైన్ దాఖలుకు చివరి తేది: 22.02.2023న మ.15.30 గం. వరకు.
ప్రాజెక్టు యొక్క మరిన్ని వివరముల కోసం మా వెబ్‌సైట్ www.rlda.indianrailways.gov.in ను లేదా ఇ-ప్రొక్యూర్‌మెంట్ పోర్టల్ www.tenderwizard.in/RLDA ను హెడింగ్ 'e-tender' క్రింద చూడగలరు.
ఏదేని సందేహ నివృత్తుల కోసం దయచేసి సంప్రదించండి:
మేనేజరు/ప్రాజెక్ట్ మొ: 99994 68468 mgrprojects@rlda.railnet.gov.in | చీఫ్ ప్రాజెక్ట్ మేనేజరు/ బెంగలూరు, మొ: 93615 91387 cpmbangalore@rlda.railnet.gov.in | ప్రాజెక్ట్ ఇంజనీర్ కన్‌స్ట్రక్షన్/RLDA శ్రీ M. రామమూర్తి, మొ: 96779 85778 ramamurthymurugesan@gmail.com | బిడ్ విచారణల కొరకు శ్రీ సూరజ్ సింగ్, మొ: 95996 53865 suraj@etenderwizard.com
గమనిక: ఏ సవరణ లేదా చేర్పు అయినా పైన పేర్కొన్న వెబ్‌సైట్‌పై మాత్రమే ప్రచురింపబడతాయి. DGM/టెండరు, (మొ.) 9013164466

కార్మిక రాజ్య బీమా సంస్థ
కార్మిక మరియు ఉపాధి మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం
कर्मचारी राज्य बीमा निगम
श्रम एवं रोजगार मंत्रालय, भारत सरकार
EMPLOYEES' STATE INSURANCE CORPORATION (Ministry of Labour & Employment, Govt of India)
क.रा.बी.नि E.S.I.C
ప్రాంతీయ కార్యాలయం/क्षेत्रीय कार्यालय/Regional office
5-9-23, హిల్‌ఫోర్ట్ రోడ్, ఆదర్శనగర్, హైదరాబాద్-500063
5-9-23, हिलफोर्ट रोड, आदर्शनगर, हैदराबाद-500063
5-9-23, Hillfort Road, Adarshnagar, Hyderabad-500063
Phone 040-23232356/57/58/59
Email: rd-telangana@esic.nic.in
Website : www.esic.nic.in/www.esic.in
No.52.W/17/18/ARM/NCM(C)/2022-PMD(256) తేది: 23/12/2022
ఇ-టెండర్లు కోరుతూ ప్రకటన
ESI కార్పొరేషన్, హైదరాబాద్ ది అడిషనల్ కమిషనర్ మరియు రీజినల్ డైరెక్టర్ వారు, ఈ దిగువ పనులకు నిర్దిష్టముగా పేర్కొనబడిన సంబంధిత నిట్స్ ప్రకారం తగిన క్లాస్ మరియు కేటగిరీతో జాబితాలో ఉండి అర్హులైన కాంట్రాక్టరుల నుండి CPP పోర్టల్ ద్వారా ఇ-టెండరింగ్ పద్ధతి ద్వారా టు-బిట్ విధానంలో ఆన్‌లైన్ పర్సంటేజ్ రేట్ బిడ్స్ కోరుతున్నారు.

| క్ర. సం. | పని పేరు మరియు స్థలం | బిడ్స్ దాఖలుకు చివరి తేది |
|---|---|---|
| 1 | ఇ-టెండర్ ID No.2022_ESIC_730965_1 2023లో ESI ఆసుపత్రుల యొక్క అంతర్గత విద్యుత్ పనుల యొక్క వార్షిక మరమ్మతు మరియు నిర్వహణ (ARM) ESI ఆసుపత్రి నాచారం, కవాడీగూడా ESI ఔషధశాల, ESI ఆసుపత్రి గోషామహల్, ESI శాఖా కార్యాలయం చిక్కడపల్లి మరియు కవాడీగూడ, హైదరాబాద్ DIMS మరియు JDIMS కార్యాలయాలు టెండర్ విలువ: రూ.29,05,085-00 | 11/01/2023 సా॥ 05.00 గం. వరకు |
| 2 | ఇ-టెండర్ ID No.2022_ESIC_730951_1 2023లో ESI ఆసుపత్రుల సివిల్ పనుల వార్షిక మరమ్మతు మరియు నిర్వహణ (ARM). ESI ఆసుపత్రి నాచారం, ESI ఔషధశాల, కవాడీగూడా ESI గోషామహల్ ఔషధశాల, చిక్కడపల్లి ESIC శాఖా కార్యాలయం, మరియు కవాడీగూడ, హైదరాబాద్ DIMS మరియు JDIMS కార్యాలయాలు టెండర్ విలువ: రూ.29,96,415-00 | 11/01/2023 సా॥ 05.00 గం. వరకు |

బిడ్ ఫారాలు మరియు ఇతర వివరాలు వెబ్‌సైట్ www.esic.nic.in/tenders మరియు https://eprocurement.gov.in/eprocure/app నుండి పొందవచ్చును.
సం/- అడిషనల్ కమిషనర్ & రీజినల్ డైరెక్టర్

कर्मचारी राज्य बीमा निगम
सुपर स्पेशलिटी अस्पताल
सनाथनगर, हैदराबाद-500038
(श्रम एवं रोजगार मंत्रालय, भारत सरकार)
क.रा.बी.नि. ESIC
కర్మచారి రాజ్య బీమా నిగమ్ సూపర్ స్పెషాలిటి హాస్పిటల్ సనత్‌నగర్, హైదరాబాద్-500 038
(కార్మిక మరియు ఉపాధి మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం)
EMPLOYEES' STATE INSURANCE CORPORATION
SUPER SPECIALITY HOSPITAL
SANATHNAGAR, HYDERABAD-500038
(Ministry of Labour & Employment, Govt. of India)
Phone: 040-69031181, 04069031105
E-mail: ms-sanathnagar.ts@esic.nic.in
esih-sanathnagar.ts.esic.nic.in
NABH PRE ACCREDITED

ADVERTISEMENT NO.01/2022 DATE:24-12-2022

WALK-IN INTERVIEW FOR THE POST OF SUPER SPECIALIST (SENIOR LEVEL)/ SR CONSULTANT, SUPER SPECIALIST (ENTRY LEVEL)/ JR CONSULTANT SPECIALIST & SENIOR RESIDENT (ON CONTRACT BASIS)

Applications are invited from eligible candidates for the post of Super Specialist (Senior Level)/ Consultant, Super Specialist (Entry Level)/ Junior Consultant, Specialist and Senior Residents on contract basis through walk-in-interview at ESIC Super Speciality Hospital, Sanathnagar, Hyderabad, Telangana. The details of vacancies and reservation position are as under:

SENIOR RESIDENT

| Sl. No. | Department | Category: UR | SC | ST | OBC | EWS | Total | Date of Interview |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | Anesthesia | - | 1 | - | 1 | - | 2 | 30-12-2022 at 02.30 PM |
| 2 | Radiology | 3 | 2 | - | 1 | 1 | 7 | 30-12-2022 at 10.00 AM |
| 3 | Paediatric Surgery | 1 | 1 | 1 | - | - | 3 | 29-12-2022 at 10.00 AM |
| 4 | Neuro Surgery | - | 1 | 1 | 1 | - | 3 | 29-12-2022 at 02.30 PM |
| 5 | Pediatric critical care | - | - | - | 1 | - | 1 | 29-12-2022 at 10.00 AM |
| 6 | Nephrology | - | 2 | - | - | 1 | 3 | 29-12-2022 at 12.00 Noon |
| 7 | Neurology | - | 1 | - | 1 | - | 2 | 28-12-2022 at 02.30 PM |
| 8 | CTVS | - | 1 | - | - | - | 1 | 28-12-2022 at 10.00 AM |
| | TOTAL | 4 | 9 | 2 | 5 | 2 | 22 | |

SUPER SPECIALIST (SENIOR LEVEL)/ SENIOR CONSULTANT

| Sl. No. | Department | UR | SC | ST | OBC | EWS | Total | Date of Interview |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | Cardiology | - | 1 | - | - | - | 1 | 28-12-2022 at 12.00 Noon |
| 2 | CTVS | - | - | - | 1 | - | 1 | 28-12-2022 at 10.00 AM |
| 3 | Neurology | 1 | - | - | - | - | 1 | 28-12-2022 at 02.30 PM |
| 4 | Paediatric Surgery | 1 | - | - | - | 1 | 2 | 29-12-2022 at 10.00 AM |
| | TOTAL | 2 | 1 | - | 1 | 1 | 5 | |

SUPER SPECIALIST (ENTRY LEVEL)/ JUNIOR CONSULTANT

| Sl. No. | Department | UR | SC | ST | OBC | EWS | Total | Date of Interview |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | Cardiology | - | 1 | - | - | - | 1 | 28-12-2022 at 12.00 Noon |
| 2 | CTVS | 1 | - | - | - | - | 1 | 28-12-2022 at 10.00 AM |
| 3 | Neuro Surgery | - | - | - | - | 1 | 1 | 29-12-2022 at 02.30 PM |
| | TOTAL | 1 | 1 | - | - | 1 | 3 | |

SPECIALIST

| Sl. No. | Department | UR | SC | ST | OBC | EWS | Total | Date of Interview |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | Anaesthesia | 1 | - | - | - | - | 1 | 30-12-2022 at 02.30 PM |
| 2 | Microbiology | 1 | - | - | - | - | 1 | 30-12-2022 at 11.00 AM |
| 3 | Radiology | - | - | - | 1 | - | 1 | 30-12-2022 at 10.00 AM |
| | TOTAL | 2 | - | - | 1 | - | 3 | |

The complete details are available on the website www.esic.gov.in
Sd/-
DEAN

వార్త

ఎవరైనా చక్రవర్తిగా, రాజుగా, న్యాయమూర్తిగా జీవించవచ్చుగాని మనిషిగా అతను మరణించి తీరాలి.

-డేనియల్ వెబ్‌స్టర్

# అప్రమత్తతే అసలు అస్త్రం!

జనారోగ్యమే జాతిమహాభాగ్యం. ప్రజలను పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా చేసేందుకు గత ఏడున్నర దశాబ్దాల్లో లక్షలాది కోట్ల రూపాయలు ఖర్చుచేశారు, చేస్తూనే ఉన్నారు. అటుకేంద్ర ప్రభుత్వం కానీ, ఇటు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు కానీ లెక్కలేనన్ని పథకాలు ప్రవేశపెట్టాయి. మన రాజ్యాంగ నిర్మాతలుకూడా ఆరోగ్యం విషయంలో పాలకులు తీసుకోవాల్సిన చర్యల గురించి రాజ్యాంగంలో పొందుపరిచారు. కానీ నేటికీ పరిపూర్ణ ఆరోగ్యం సంగతి దేవుడెరుగు, అందరికి కనీస ఆరోగ్య వసతులు కల్పించడంలో కేంద్ర,రాష్ట్ర పాలకులు విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. ప్రజారోగ్యంపై రోగాల దాడుల పరంపర కొనసాగుతూనే ఉంది. కొన్ని వ్యాధులను కొందరు వ్యక్తులు తమకుతాముగా తెచ్చుకొని సమాజంపైకి వదులుతుంటే మరికొన్ని ప్రకృతి విసురుతున్నవిగా చెప్పొచ్చు.ఈ రక్కసి ఇప్పటికే ఎంతమందిని బలితీసుకున్నదో, మరెందరిపై ఆ ప్రభావం ఇంకా వదలడం లేదో స్పష్టమైన లెక్కలు లేవనే చెప్పొచ్చు. ఈ వ్యాధి దాడికి అగ్రరాజ్యమని విర్రవీగే అమెరికా లాంటి దేశం కూడా చిగురుటాకులా వణికింది. మూడో దశతో ఈ వ్యాధి ముగిసిపోయిందని భావిస్తున్న తరుణంలో చైనాలో మళ్లీ ఈ వ్యాధి విజృంభించిందనే వార్తలు ప్రపంచవ్యాప్తంగా ఆందోళన కలిగిస్తున్నాయి. భారతదేశానికి సంబంధించినంతవరకు కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది.ఎలాంటి పరిస్థితులను అయినా ఎదుర్కొనేందుకు సర్వసన్నద్ధంగా ఉండాలని ప్రధానమంత్రి నరేంద్రమోడీ గురువారం కేంద్ర,రాష్ట్ర అధికారులను ఆదేశించారు. ఆస్పత్రుల్లో మౌలిక వసతులు, మానవ వనరులు,ఆక్సిజన్ లాంటివి సిద్ధం చేసుకోవాలని నిర్దేశించారు. రోజువారీ పరీక్షలు పెంచడంతోపాటు జన్యు పరిణామక్రమ విశ్లేషణకు వీలైనంతవరకు అధిక శ్యాంపుల్స్‌ను సేకరించి పంపించాలని సలహా ఇచ్చారు. దీనివల్ల ఎక్కడైనా కొత్తవేరియంట్లు పుట్టుకొస్తే వెంటనే సమాచారం అందడంతోపాటు నియంత్రించేందుకు చర్యలు తీసుకోవడానికి వీలవుతుందని పేర్కొన్నారు. ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిన్న ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు.ఆరోగ్యరంగంలో మౌలిక వసతులు,లాజిస్టిక్స్, వ్యాక్సినేషన్ పరిస్థితి కొంత వేరియంట్ల వ్యాప్తి,వాటి ద్వారా ప్రజారోగ్యంపై పడే ప్రభావం గురించి ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు. వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి నీతిఆయోగ్ సభ్యుడు తదితర ఉన్నతాధికారులు ప్రపంచవ్యాప్తంగా కొవిడ్ పరిస్థితుల గూర్చి సమీక్షా సమావేశం నిర్వహించారు. గత ఆరువారాలుగా ప్రపంచవ్యాప్తంగా రోజూ ఐదు,ఆరు లక్షల కేసులు నమోదు అవుతున్నట్లు అధికారవర్గాలు పేర్కొన్నాయి. ఇక చైనాలో పరిస్థితి చేతులు దాటుతున్నట్లు కూడా చెబుతున్నారు. గతంలో ఎన్నడూలేని విధంగా ఆ దేశంలో కేసులు పెరిగిపోతున్నాయి. ఒమిక్రాన్‌కు చెందిన బిఎఫ్.7 ఉప వేరియంట్ అనేది చైనాలో ఈ వ్యాధి వ్యాప్తికి ప్రధాన కారణమని కనుగొన్నారు. జీరో కొవిడ్ పేరుతో కరోనా ఆంక్షల విషయంలో చైనా ముందు నుంచి జాగ్రత్తలు తీసుకుంటూనే ఉంది. నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తున్నారు. అందుకే డెల్టా, ఒమిక్రాన్‌తోసహా పలువేరియంట్లు ఆదేశంలో ఎక్కువగా వ్యాప్తి చెందలేదు. ప్రస్తుతం చైనీయుల్లో సంబంధిత రోగనిరోధకశక్తి తక్కువగా ఉన్నట్లు చెప్పొచ్చు. అందుకే ఇప్పుడు ఈ వ్యాధి విస్తృతంగా వ్యాపిస్తున్నదని అభిప్రాయపడుతున్నారు. దీంతోపాటు చైనాలో ఎక్కువగా అచేతన వైరస్ ఆధారంగా ఉత్పత్తి చేసిన టీకాలను పంపిణీ చేశారు. అవి ఈ కొత్త వేరియంట్‌ను సమర్థవంతంగా అడ్డుకోలేకపోతున్నాయి. భారతదేశానికి సంబంధించినంత వరకు డెల్టా, ఒమిక్రాన్ వంటి వివిధవేరియంట్లు విస్తృతంగానే వ్యాప్తి చెందాయి. ప్రజల్లో కొవిడ్ సంబంధిత రోగనిరోధకశక్తి అధికంగా ఉంది.దీంతో బిఎఫ్.7 పెద్దగా ప్రభావం చూపకపోవచ్చునని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అలాగేగతంలో మహమ్మారి ఉధృతంగా పెరిగిన దానిని బట్టి చూస్తే ఈ సబ్ వేరియంట్‌ను తేలికగా తీసుకోకూడదని కూడా సూచిస్తున్నారు.కొవిడ్ వ్యాప్తి చైనాలో తీవ్రంగా ఉందనిప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధనోమ్ ఆందోళన వ్యక్తంచేశారు. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా భారత్ కూడా అప్రమత్తమైంది.కొవిడ్ నిబంధనలను పాటించేందుకు ప్రజలను సమాయత్తం చేయాలని ఆయా రాష్ట్ర ప్రభుత్వాలను అప్రమత్తం చేసింది. విదేశాల నుంచివచ్చే ప్రయాణికుల్లో రెండు శాతం మందిని ఎంపిక చేసి విమానాశ్రయంలో పరీక్షలు నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిబంధనలను శనివారం నుంచి అమలులోకి వస్తాయని సంబంధిత అధికారవర్గాలుస్పష్టం చేశాయి. అయితే దేశంలో తొంభైఐదు శాతంపైగా టీకాలు పూర్తయిన నేపథ్యంలో లాక్‌డౌన్ పెట్టాల్సిన పరిస్థితులు రాకపోవచ్చునని భారత వైద్యుల సంఘం ప్రతినిధి ఒకరు స్పష్టంచేశారు. అయితే ఇప్పటికీ కూడా దేశంలో వైద్యరంగం మౌలికవసతుల కొరతను తీవ్రంగా ఎదుర్కొంటున్నది. దేశంలో వైద్యఆరోగ్యరంగం కొన్నేళ్లుగా తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతున్నదని ఇటీవలనే పార్లమెంటరీ స్థాయీ సంఘం ఆవేదన వ్యక్తం చేసింది. నిధుల కేటాయింపులో సముచిత ప్రాధాన్యత దక్కడంలేదని స్పష్టంగాపేర్కొన్నది. ఫలితంగా ఆస్పత్రుల్లో మౌలిక వనరులు, మౌలికవసతుల కొరత తీవ్రంగా ఉందని నివేదికలో వెల్లడించింది.ఇలాంటి విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు వైద్యరంగాన్ని మరింత బలోపేతం చేయాలి. వైపరీత్యాలు ముంచుకొస్తే అత్యుత్తమరీతిలో స్పందించడానికి అవసరమైనమానవ వనరులను ముందుగానే సమకూర్చుకోవాలి. అందుకు అవసరమైన నిధులను పాలకులు కేటాయించాలి.

మనుషులందరూ మట్టి నుంచి వచ్చినవాళ్లే. వారు పరస్పరం గౌరవప్రదంగా వ్యవహరించవలసిన అవసరం ఉంది.



అంబేద్కర్

మనుషులకు వారి అవసరాలు గుర్తుంటాయే కానీ, సామర్థ్యాలు గుర్తుండవు.



నెపోలియన్

# తెలంగాణలో కాంగ్రెస్‌ను బతకనిస్తారా?

**ఇప్పటికైనా కాంగ్రెస్ పెద్దలు వాస్తవాలు గ్రహించాలి. వారందరిని హృదయాలను పరిశుభ్రం చేసుకొని త్రికరణశుద్ధిగా ఏకం కావాలని కోరుకోవడం లేదు. మనసులో ఎలా ఉన్నా బహిరంగంగానైనా తామంతా ఒక్కటే అన్నట్లుగా వ్యవహరించాలి. ప్రజలకు కావలసింది కంటికి కనపడని అంతరంగిక భావాలు కాదు. కంటిముందు కనపడే దృశ్యం. ఇప్పటికైనా రాష్ట్ర కాంగ్రెస్ నేతలు అధిష్టానవర్గం మనసుపెట్టి ఆలోచించాలి. ఇలాగే ముఠాలు, గ్రూపులు, వర్గాలతో పార్టీ సమావేశాల్లో గొడవలు, వాదులాటలు చేస్తూ, చేయిస్తూ పెద్దపార్టీఅంటూ గొప్పలు చెప్పుకొంటూ ఇదే సంస్కృతిని కొనసాగిస్తూ పార్టీ ప్రతిష్టను మంటగలుపుతుంటే నవ్వులపాలుకాక తప్పదు.**

దామెర్ల సాయిబాబ

‘త్రివిరి ఇసుంబున తైలంబు తీయవచ్చు నేమోకానీ కాంగ్రెస్ వాదులను ఐక్యంగా, క్రమశిక్షణతో ఉంచడం బ్రహ్మతరం కూడా కాదేమోననిపిస్తున్నది.త్రికరణశుద్ధిగా కాంగ్రెస్ నేతలందరూ ఒక్కతాటిపై ఐక్యంగా ఉంటారని, ఉండాలని కోరుకోవడం హాస్యాస్పదమే అవుతుంది.కలిసికట్టుగా ఉన్నట్లు కన్పిస్తే చాలునని చాలా మంది కాంగ్రెస్ అభిమానుల కోరిక తీరే అవకాశాలు కనుచూపు మేరలో కన్పించడం లేదు. వరుస అవమానకర పరాజయాలతో బొప్పిగట్టే దెబ్బలు తగులుతున్నా కాంగ్రెస్ నేతల ప్రవర్తనలో మార్పురాకపోవడం దురదృష్టకరం. ఇటీవల కాంగ్రెస్ అధిష్టాన వర్గం ప్రకటించిన జంబో కమిటీపై పెల్లుబుకుతున్న విమర్శలు, ఆరోపణలు అసంతృప్తులతో కొందరు నాయకులు చేస్తున్న ఫీట్లు, విన్యాసాలు, ప్రవర్తిస్తున్నతీరు కాంగ్రెస్ అభిమానులకు తీవ్ర ఆవేదన కలిగిస్తున్నది. 2014నుండి వరుస అవమానకర పరాజయాలతో పార్టీప్రతిష్ట అడుగంటుతూ ప్రజలకు దూరమవుతున్న తరుణంలో ముఠాతగాదాలు, వర్గవైషమ్యాలు వదిలి బయటపడలేకపోతున్నారు. ఒకనాడు కాంగ్రెస్‌పార్టీకి కంచుకోటగా ఉన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలు విడిపోయిన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ఉనికి దాదాపు కనుమరుగైందనే చెప్పొచ్చు. కానీ తెలంగాణలో పరాజయాల మీద పరాజయాలపాలవుతున్నా దింపుడు కళ్లం ఆశలేవోఉన్నాయి. ఎన్నికలు ముంచుకొస్తున్న ఈ తరుణంలో గత ఐదారునెలలుగా జరిగిన,జరుగుతున్న సంఘటనలు కొందరు నాయకులు వ్యవహరిస్తున్న తీరు కాంగ్రెస్ అభిమానుల్లో ఆవేదనే కాదు ఆందోళన కలిగిస్తున్నది.వచ్చేఎన్నికల్లో పార్టీ టిక్కెట్లు ఎవరికి ఇస్తారో? ఏ ప్రాతిపదికన ఎంపికలు జరుగుతాయో? అనేవన్నీ అధిష్టానవర్గమే నిర్ణయిస్తుందనే విషయం రాష్ట్ర నేతలకు తెలియందికాదు. ఇక ఎవరు ఎక్కడినుంచి చక్రం తిప్పుతారో? అధిష్టానం చెవిలో ఇల్లుకట్టుకొని ఎవరు, ఏం చెబుతారో? ఊహలకు అందనివేమికాదు. ఇక మొన్న వేసిన జంబో కమిటీలో కొందరికి అన్యాయం జరిగిందని, కొన్ని వర్గాలను పూర్తిగా విస్మరించారని, ముఖ్యంగా పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ,రాష్ట్ర కాంగ్రెసు పార్టీ ఇంచార్జీ మాణిక్యం ఠాగూర్ లక్ష్యంగా కొందరు సీనియర్లు దాదాపు యుద్ధమే ప్రకటించారు.వలసవాదులకు పెద్దపీట వేశారని కొత్త పల్లవి అందుకొన్నారు. కొందరు మీడియాకెక్కారు.కొందరు నేతలు కమిటీలో వచ్చిన పదవులకు రాజీనామా చేశారు. మరికొందరు అయితే ఒకఅడుగు ముందుకు వేసి పార్టీలో కోవర్టులు ఉన్నారని, వారిని పారద్రోలేంతవరకు పార్టీ పరిస్థితి మెరుగయ్యే అవకాశాలు లేవన్నట్లు కూడా మాట్లాడారు. పార్టీలో కోవర్టులెవరు లేరని సీనియర్ నేత జానారెడ్డి వివరించారు. ఈఅసంతృప్తి జ్వాలలు రోజురోజుకు పెరుగుతున్నా అధిష్టానవర్గం అంతగా పట్టించుకోలేదు. ఇదే కాదు ఏ సమస్యనైనా నాన్చినాన్చి ఎవరి ఊహలకు వారిని వదిలి అందరిని టెన్షన్‌లో పెట్టి ఆనందించడం కాంగ్రెస్ అధిష్టానవర్గానికి ఏనాటినుంచో అలవాటుగా మారిపోయింది. ఈ విషయంలో కూడా సీనియర్లను పిలిపించి ఆదిలోనే మాట్లాడి ఉంటే ఈ స్థాయికి వచ్చేదికాదు. ఇప్పుడు పరిస్థితి చేయిదాటుతుందనే సమాచారం అందడంతో సీనియర్ కాంగ్రెస్‌నేత దిగ్విజయ్‌సింగ్‌ను ఆఘమేఘాలపై బుధవారం రాత్రికి రాత్రే హైదరాబాద్‌కు పంపారు. గురువారం ఉదయం గాంధీభవన్‌కు చేరుకొని ఉదయం నుంచి రాత్రి పొద్దుపోయేవరకు రాష్ట్ర కాంగ్రెస్‌నేతలతో విడివిడిగా మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీలో నెలకొన్న సమస్యలు అంతర్గత విభేదాలు, పంచాయతీల గూర్చి ఆయన గాంధీభవన్‌లో నేతలతో మాట్లాడుతుండగా మరోవైపు గాంధీభవన్ బయట ఆ పార్టీ నేతలు ఒకరిపై విమర్శలు, ఒకరు తోపులాటలు, వాదులాటలు,చివరకు ఘర్షణలకు దిగే పరిస్థితి ఏర్పడింది. మరోపక్క సేవ్‌కాంగ్రెస్ దొంగల నుంచి పార్టీని కాపాడండి అంటూ నినాదాలు పెల్లుబుకాయి.ఈ దశలో కొందరు నేతలు జోక్యం చేసుకొని వ్యక్తిగత దూషణలు చేయవద్దని, అన్ని సమస్యలపై మాట్లాడుకుందామంటూ వేడుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి.కొందరు నేతలు వ్యవహరిస్తున్నతీరు అభ్యంతరకరమే. ఏ కోణంలోచూసినా కమిటీల కూర్పుకానీ, రేపు జరగబోయే ఎన్నికలకు అభ్యర్థుల ఎంపికలు కానీ, ఢిల్లీలోని అధిష్టానవర్గమే నిర్ణయిస్తుందని తెలిసికూడా ఎందుకు ఇలా వ్యవహరిస్తున్నారో అర్థం కాదు.ప్రజలకు కార్యకర్తలకు ఆదర్శంగా,అనుకరణీయంగా ఉండాల్సిన నేతలు ముందు,వెనుక చూసుకోకుండా ఒకరిపై ఒకరు

ఒక్క మాట

బురద జల్లుకోవడం,వాదులాడుకోవడం పార్టీకి ఎంత నష్టం జరుగుతుందో ఆలోచించడం లేదు. ఇన్ని ఎదురుదెబ్బలు తిన్నతర్వాత కూడా ఇలా వ్యవహరిస్తున్నారంటే ఏమనుకోవాలి? అభిప్రాయ బేధాలు ఉండవచ్చు. అవి అంతర్గతంగానే వ్యక్తం చేయవచ్చు. అందులో ఎలాంటి అభ్యంతరాలు ఉండవు. కానీ ప్రస్తుతం జరుగుతున్నదేమిటి? వాదోపవాదాలే కాదు తోపులాటలు, ముష్టియుద్ధాలు, ఒకరినొకరు విమర్శించుకుంటూ బహిరంగంగా మాట్లాడేందుకు కూడా వెనుకాడడం లేదు. కాంగ్రెస్ సుదీర్ఘచరిత్ర కలిగిన పెద్ద పార్టీ కనుక అందులో ప్రజాస్వామ్యం ఉందని, అందువల్లనే ఇది జరుగుతుందని కొందరు పెద్దలు సెలవిస్తున్నారు. ప్రజాస్వామ్యం అంటే ఇదేనా? ఈ వాదులాటలు, ఘర్షణలు అన్నీ ప్రత్యక్షంగా మీడియాలో ప్రముఖంగా ప్రచారం అవుతున్నా ప్రజాస్వామ్యమంటూ చెప్పుకుంటూ నేతలు సమర్థించుకోవడం సమంజసమేనా ? ఒక్క విషయం కాంగ్రెస్ పెద్దలు గుర్తుంచుకోవాలి. కాంగ్రెస్ పార్టీ నేటికీ సజీవంగా ఉందంటే ఆనాడు స్వాతంత్ర్య సమరంలో పెద్దలు చేసిన త్యాగం, ఆ తర్వాత ఇందిరాగాంధీ పేద ప్రజల అభ్యున్నతి కోసం చేపట్టిన సంస్కరణలు నేటికీ కాంగ్రెస్ పార్టీకి కొన్నివర్గాల మనస్సుల్లో స్థానం సంపాదించిపెట్టాయి. ఆ మాత్రం ఓట్లు రావడం కూడా అందుకేననేది కాదనలేని వాస్తవం. కానీ ఇప్పుడు ఆవర్గాలు కూడా క్రమేపీ పార్టీకి దూరమై పోతున్నాయి.ఫలితంగా ఎన్నో నియోజకవర్గాల్లో డిపాజిట్లు కోల్పో వలసిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇక రాజకీయ రంగం కలుషిత మైన మాట నిజం. ఆ మాటకొస్తే రాజకీయ రంగమే కాదు మారినకాలమాన పరిస్థితుల్లో అన్నిరంగాలు అలానే దిగజారిపోతు న్నాయి.కానీ రాజకీయాలు మరింత పతనావస్థకు చేరుకుంటున్నా యి. ‘పురుషులందు పుణ్యపురుషులు వేరయా’ అన్నట్లు నాయ కుల్లో అనేక రకాలు బయలుదేరారు. మేధాసంపత్తితో తమ ప్రజ్ఞాపాటవాలతో నాయకులు అయ్యేవారు కొందరు అయితే ధనబలం, కులబలంతో నాయకత్వం సంపాదించేవారు ఇంకొందరు. ఈ తర గతులేకాక ఇటీవల కొత్తరకం బయలుదేరింది.గతంలో లేదని చెప్ప లేం కానీ ఇటీవలకాలంలో ఈ వర్గమే ఎక్కువైపోతున్నది.ఏనాడూ ప్రజలతో సంబంధాలు లేనివారు,ప్రజాసేవ చేయనివారు, కేరాఫ్ అడ్రస్‌లేనివారు వెలుగులోకి రావడమేకాదు అత్యంత ప్రచారం పొందుతున్నారు.నాయకులుగా చెలామణి అవుతున్నారు. ఇందుకు వీరిని తప్పు పట్టలేం. వారు ఎవరో, వారిస్థాయి ఏమిటో తెలియకుండా, తెలుసుకునే ప్రయత్నం చేయకుండా ఏదో నాయకుడికి చెంచాగా ఉండడమో తప్పమరో అర్హతలేనివారు ఏదో పదవి కట్టబెట్టిపంపే పార్టీ అనాలోచిత చర్యలను తప్పుపట్టాలి. అర్హత, యోగ్యతలతో నిమిత్తం లేకుండా తమ తోకలుగా, భజనపరులుగా ఉన్నవారినే ఆ పదవుల్లోకి ఎక్కించిన నాయకులను నిందించాలి. రోజురోజుకు ఈ సంస్కృతి పెరగడం ఆందోళన కలిగిస్తున్నది. మిగిలిన పార్టీల్లో అంతోఇంతో ఉన్నా కాంగ్రెస్ పార్టీకి సంబంధించి నంతవరకు మిగిలిన పార్టీలకంటే ఎక్కువగా ఉంది. తళుకుబెళుకు, నకిలీకార్యకర్తలు ఎక్కువైపోతున్నారు. కాంగ్రెస్‌పట్ల విశ్వాసం,విధేయత, చిత్తశుద్ధి కలిగిన కార్యకర్తలు తగ్గిపోతున్నారు. ప్రజాసేవ కంటే రాష్ట్ర నాయకులనో, ఢిల్లీలోని పెద్దల సేవలోతరిస్తే ఫలితం ఉంటుందనే భావన పెరిగిపోతున్నది.దీంతో ఎంత క్రమశిక్షణరహితంగా వ్యవహరించినా, ఎంత బీభత్సం సృష్టించినా తమను ఎవరు ఏమీ చేయలేరనే విశ్వాసం స్థిరపడిపోతున్నది. ఇలాంటివారి తోటే సమస్యలు ఉద్భవిస్తున్నాయి.పార్టీప్రతిష్ట మంటగలుస్తున్నది. ఫలితంగా కార్యకర్తలు నిర్వీర్యంకావడంతో పార్టీబలహీనమైపోతున్నది. అసలు కాంగ్రెస్ పార్టీకి తెలుగు రాష్ట్రాల్లో ఈ పరిస్థితి దాపురించడానికి ఢిల్లీపెద్దలపాత్ర ప్రధానమైందని చెప్పొచ్చు. పై స్థాయి నాయకుల ప్రవర్తన చూసి జిల్లా,మండల నాయకులుకూడా అదే ధోరణిలో వ్యవహరిస్తున్నారు. పార్టీ బలహీనమవుతున్నా పట్టించుకోవడం లేదు.అందరు చేసినట్లే మేమూ చేస్తాం. అందరికి ఎలా జరిగితే మాకు అలాగే జరుగుతుంది. ‘ఏడ్చేదానికి మొగుడు వస్తేనాకు మొగుడు వస్తాడన్నట్లు’గా వ్యవహరిస్తున్నారు.ఇప్పటికైనా కాంగ్రెస్ పెద్దలు వాస్తవాలు గ్రహించాలి. వారందరిని హృదయాలను పరిశుభ్రం చేసుకొని త్రికరణశుద్ధిగా ఏకం కావాలని కోరుకోవడం లేదు.మనసులో ఎలా ఉన్నా బహిరంగంగానైనా తామంతాఒక్కటే అన్నట్లుగా వ్యవహరించాలి. ప్రజలకు కావల సింది కంటికి కనపడని అంతరంగిక భావాలు కాదు. కంటి ముందు కనపడే దృశ్యం.ఇప్పటికైనా రాష్ట్రకాంగ్రెస్ నేతలు అధిష్టానవర్గం మనసుపెట్టి ఆలోచించాలి. ఇలాగే ముఠాలు, గ్రూపులు, వర్గాలతో పార్టీ సమావేశాల్లో గొడవలు,వాదులాటలు చేస్తూ, చేయిస్తూ పెద్దపార్టీ అంటూ గొప్పలు చెప్పుకొంటూ ఇదే సంస్కృతిని కొనసాగిస్తూ పార్టీ ప్రతిష్టను మంటగలుపుతుంటే నవ్వులపాలుకాక తప్పదు. ●

# జడలు విప్పుతున్న కరోనా విశ్వరూపం



పూసాల సత్యనారాయణ

చేసుకున్నోనికి చేసుకున్నంత అన్న చందంగా ఉంది చైనా వైఖరి. కరోనా పుట్టినచోటనే ఆస్పత్రిలో గుట్టలుగా శవాలుపడి ఉండడం పరీక్షల కొరకు కిలోమీటర్ల కొద్ది లైన్లు కట్టడం మరణం అంచున ఉన్నామని సంకేతాలు ఇస్తుంది.రోజుకు దాదాపు నలభైవేల మందికి కరోనా సోకుతున్నట్లు సోషల్ మీడియా కోడై కూస్తుంది. ఆందోళన కలిగిస్తున్న బాధాకరమైన విషయం. చలికాలంలో మూడువేవ్‌లు దేశాన్ని అతలాకుతలం చేస్తాయంటూ నిపుణులు చెబుతున్నారు.జనం పిట్టల్లాగా రాలిపోతున్నా చైనాప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుఉండడం. లెక్కలు గోప్యంగా ఉంచడం వలన నిజందాగక మానదు. చైనా గడ్డు రోజులు ఎదుర్కోబోతుందని జనాభాలో 60 శాతానికి పైగా కరోనాబారిన పడతారని లక్షల మరణాలు సంభవిస్తాయని అంతర్జాతీయ వ్యాధి నిపుణుడు ఎరిక్ ఫీగల్ నివేదికలు వెల్లడిస్తున్నాయి. 50ఏళ్ల కాలంలో చైనా ఆర్థికపరిస్థితి ఈ ఏడాదే అధ్వాన్నంగా మారిందని అన్ని రంగాలలో ఉత్పత్తిదారుణంగా పడిపోయిందని నివేదికలు చెబుతున్నాయి.దీని కంతటికికారణం కరోనావిసిరిన పంజాకు బలికావడమే. భారత్ విషయానికి వస్తేకరోనా పెద్దగా లేదనేచెప్పాలి.కరోనా కేసుల సంఖ్య దేశవ్యాప్తంగా నిత్యం వందలోపే ఉండడం శుభపరిణామం. ఒక విధంగాచెప్పాలంటే భారత ప్రభుత్వంతీసుకున్న ముందుజాగ్రత్త చర్యలు ప్రజలకు రక్షణ కవచాలుగా మారినాయి అనడంలో అతిశయోక్తిలేదు. అభినందనీయంకూడా. ఇప్పుడు చైనాలో మొదటి దశలో వచ్చిన కేసుల తరహాలోనే భారీగా వెలుగులోకి వస్తున్నాయి.ఇది భారత్‌కు పరోక్షంగా హెచ్చరికలుజారీ చేసినట్లే మరి! చైనా దుందుడుకు చర్యలు మానవాళికి ముప్పు కలిగించినందులకు ఇప్పుడు మూల్యం చెల్లించుకొంటుంది. పలుదేశాల్లో కరోనా నాలుగవదశ విజృం భిస్తున్నవేళ అందరు అప్రమత్తంగా ఉండవలసిన అవసరం ఎంతైనా ఉంది. మూఢనమ్మకాలకు



పుట్టినిల్లు అయిన భారత్ విషయానికి వస్తే ఇక్కడ లెక్కకు మించిన దేవుళ్లు ఉన్నారు.వేడుకల పేరిట సమూహాలలోసందడి చేసి కరోనాను రెచ్చగొ డుతున్నారు. ఈ తీరు మారకపోతే పెద్దఎత్తున మూల్యం చెల్లిం చుకోకతప్పదు. రక్షించే నాథుడే లేడు. తీర్థయాత్రలు, పెళ్ళిళ్లు, పేరంటాలు, పబ్‌లు, రెస్టారెంట్లు అగ్నికిఆజ్యం పోసినట్లు అవుతుంది.ఈ గడ్డు రోజులలో హంగామాలు అంత అవసరమా! మన రక్షణ మన చేతుల్లోనే ఉందని తెలియదా!మనం చేసుకున్న కర్మలకు వినిపించుకోని కనిపించని భగవంతుడు బాధ్యుడు ఎలాఅవుతాడు. తప్పుడు చేసుకుంటూపోతే ఆయన మాత్రం ఎలా రక్షించుతాడు. వైజ్ఞానిక స్పృహ లేని చదువు కున్న మేధావులా! స్మార్ట్‌ఫోన్ వచ్చి గ్రహాలపై నివాసాలు ఏర్పరచుకునే రోజులలో మూఢత్వం కలిగి ఉండడం తార్కి దృష్టిలేక పోవడం దురదృష్టకరం. బూజుపట్టిన సనాతన సంస్కృతి సంప్రదాయాలు పట్టుకొని వేళాడడం చూస్తుంటే చదువుకున్న వాళ్లలో శాస్త్రీయదృక్పథం వైజ్ఞానిక స్పృహ వికసించకపోవడం గుడ్డి నమ్మకమే కారణం. మనుషులు చేసిన దేవుళ్ల పేరిట కోట్లుగుమ్మరించి ప్రభుత్వ ఖజానా గండి కొడుతున్నారు. మరో దిక్కు ఆకలితో అలమటించి అసువులు బాసేవారిసంఖ్య ప్రపంచ దేశాలతోపోలిస్తే మనదేశంలో రోజురోజుకు గణనీయంగా పెరుగుతుంది. దేశం ఎటువైపు ప్రయాణం చేస్తుందో తెలుస్తుంది. ఎక్కడ ఉంది అభివృద్ధి? ఎక్కడ ఉన్నావే కంబళి అంటే వేసిన చోటనే ఉన్నాను గొంగళి అన్నదట. ముంచుకొస్తున్న ముప్పును గమనించాలి. గుజరాత్‌లో రెండు, ఒడిశాలో రెండు బిఎఫ్7వేరియంట్లు గుర్తించారు. చైనా, అమెరికా, బ్రెజిల్,జపాన్ దేశాల్లో పెరుగుతున్న కరోనా కేసులు భారత్‌ను కలవరపెడుతున్నాయి. అగ్రరాజ్యాలలో కూడా విజృంభించింది. ఇంతకు ముందు కూడా జాగ్రత్తలు పాటించకపోవడం వలన భారీగా కేసులు పెరిగి ప్రాణాలు కోల్పోయారు. కరోనా వ్యాప్తికి అవకాశాలు ఉన్న ప్రాంతాల్లో మాస్కులు శానిటైజర్లు తప్పనిసరిగా వాడాలి. భౌతిక దూరం పాటించాలి. విదేశాలకు విమాన సర్వీస్‌లు నిలుపువేయాలి. జోడో పాదయాత్రలు రాజకీయ సభలు, సమావేశాలు వాయిదా వేసి అవసరం అనిపిస్తే తప్పనిసరిగా లాక్‌డౌన్‌విధించాలి. ప్రజల ప్రాణాల కన్నా రాజకీయ పదవులు డబ్బులు మిన్నకాదని పాలకులు విజ్ఞతతో గ్రహించాలి. ●

# నేరస్తులకు స్వాగత సత్కారాలా?



తడకమళ్ల మురళీధర్

హత్య, అత్యాచారం, కుట్ర లాంటి నేరాల కింద యావజ్జీవ శిక్షపడి ప్రభుత్వాల దయతో ముందస్తుగా జైలు నుండి విడుదలైన దోషులకు, బెయిల్‌పై విడుదలైన విచారణ ఖైదీలకు పూలదండలు, బొకేలు, స్వీట్లు, ఊరేగింపులతో, డప్పులతో, జయజయ ధ్వానాలతో, పాదాభివందనాలతో అభిమానులు, రాజకీయ నాయకులు ఘనస్వాగతం పలికే చెడు సంస్కృతి దేశమంతటాపాకింది. జైలు నుండి విడుదలైన మరుక్షణం నుండి రెచ్చగొట్టే ప్రసంగాలు, ప్రత్యర్థి రాజకీయ నాయకులను ఉద్రేకపరిచే బూతు వ్యాఖ్యనాలు, తిట్ల దండకాలు షరామామూలే. ఇటువంటి సంఘటనలను ప్రోత్సహించరాదనే కాబోలు ఇటీవల ఒక నాయకునికి బెయిల్ మంజూరు చేస్తూ ఊరేగింపులు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయవద్దని ఒక ఉన్నత న్యాయస్థానం షరతు విధించింది. గోద్రా అల్లర్లలో హత్య, సామూహిక అత్యాచారం, కుట్ర లాంటి ఘోరమైన నేరాలు చేసినట్లు రుజువై సెషన్స్ న్యాయస్థానం, ఉన్నత న్యాయస్థానాలచే యావజ్జీవ శిక్ష విధింపబడి 14 సంవత్సరాలు పైబడి జైలు జీవితం గడిపి నిబంధనల ప్రకారం ముందుస్తుగా విడుదలైన 11మంది దోషులకు కూడా డప్పుల దరువులు, పూలదండలు, పాదాభివందనాలతో ఘన స్వాగతం లభించిందంటే మనం దీన్నిప విధంగా తీసుకోవాలి.సమాజవాది పార్టీకి చెందిన ఆజాం ఖాన్ చీటింగ్ కేసులో 27 నెలల జైలు జీవితం గడిపి బెయిల్ మీద విడుదలైతే పార్టీ కార్యకర్తలు బ్యానర్లు, ఫ్లెక్సీలు కట్టి బ్రహ్మాండంగా స్వాగతం చెప్పారు.అతనిపై భూకబ్జా కేసులతోసహా దాదాపు 88క్రిమినల్ కేసులు పెండింగులో ఉన్నట్లు వార్త. ఆర్‌జెడి నాయకుడు మహమ్మద్ షాబుద్దీన్ హత్యానేరంపై 11 సంవత్సరాల జైలు జీవితం గడిపిన అనంతరం బెయిల్‌పై విడుదల కాగా రాజకీయ పార్టీలు దాదాపు 300 వాహనాలతో జైలు నుండి ఊరేగింపుగా తీసుకువెళ్లాయి. అతనిపై హత్యా, కిడ్నాప్ లాంటి 39క్రిమినల్ కేసులు పెండింగులో ఉన్నాయని సమాచారం. శ్రీకాంత్ త్యాగి అనే రాజకీయ నాయకుడు గ్యాంగ్‌స్టర్ నేరాలపై జైలు జీవితం గడిపి బెయిల్‌పై విడుదలకాగా అతని అనుచరులు పూలదండలు,బొకేలు, స్వీట్లతో ‘శ్రీకాంత్ భయ్యా జిందాబాద్’ అని నినాదాలు చేస్తూ అట్టహాసం చేశారు. అప్పటి పార్లమెంటు సభ్యుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి క్విడ్ ప్రోకో కేసులు, అక్రమ ఆస్తులకేసుల్లో 16 నెలలపాటు జైలులో విచారణ ఖైదీగా గడిపి బెయిల్‌పై విడుదలైతే,వందల కొద్దీ కాన్వాయ్‌లతో, బుల్లెట్ ప్రూఫ్ వాహనంలో అభిమానులకు, పార్టీ కార్యకర్తలకు అభివాదం చేస్తుండగా జైలు నుండి ఇంటి దాకా తోడుకొని వెళ్లారు. తర్వాత కాలంలో రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్నుకోబడ్డారు. అప్పటి తెలుగుదేశం పార్టీ నాయకుడు రేవంత్‌రెడ్డి ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థికి ఓటు వేయడానికి ఒక ఎమ్మెల్సీకి లంచం ఇస్తూ అవినీతి నిరోధక శాఖ వారికి రెడ్‌హ్యాండెడ్‌గా దొరికిన కేసులో విచారణ ఖైదీగా నెలపైగా జైలులో ఉండి బెయిల్‌పై విడుదలైతే, వేలమంది అనుచరులు, పార్టీ కార్యకర్తలు టపాసులు పేలుస్తూ డప్పుల దరువులతో, పూలదండలతో ఊరేగింపుగా, కార్యకర్తల జైజై నినాదాలతో జైలునుండి తెలుగుదేశం పార్టీ ఆఫీసు దాకా తీసుకువెళ్లారు. మహిళాకార్యకర్తలు దిష్టితీయడం, హారతులు ఇవ్వడం మామూలే. తర్వాత కాలంలో రేవంత్‌రెడ్డిపార్టీ మారి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడయ్యారు. జార్ఖండ్ రాష్ట్రంలో ఒక హత్య కేసులో యావజ్జీవ శిక్ష విధింపబడి, ఉన్నత న్యాయస్థానం బెయిల్ మంజూరు చేయగా జైలు నుండి విడుదలైన 8మంది దోషులను ప్రస్తుతం కేంద్రంలో పదవిలోనున్న మంత్రివర్యులు తన నివాసంలోదండలు వేసి సత్కరించినట్లు వార్తలు చదవడమేకాకుండా ఆ ఫొటోలు మీడియాలో హల్‌చల్ చేశాయి. ప్రత్యర్థి పార్టీలు విమర్శలు ఎక్కుపెట్టాయి.దేవుడి ప్రత్యక్ష రూపంగా కొలువబడే హర్యానాకు చెందిన దేరా బాబా గుర్మీత్ రామ్‌రహీం సింగ్ రాజకీయ నాయకులను మించి బాగా పలుకుబడి ఉన్నవాడు. చాలా పెద్ద ఆశ్రమాన్ని నడిపిస్తూ లక్షల మందిని తన భక్తులుగా చేర్చుకున్నాడు.రెండు అత్యాచార కేసుల్లో, రెండు హత్య కేసుల్లో, ఇంకా ఇతర కేసుల్లో 20 సంవత్సరాలు కారాగారశిక్ష, జీవిత ఖైదు విధింపబడి కటకటాలు లెక్కిస్తున్న దేరాబాబా ఆరోగ్యకారణాలు చూపిస్తూ మూడు, నాలుగు పర్యాయాలు 20 రోజులు, 30 రోజులు, 40 రోజులు పెరోల్ మీద జైలు నుండి విడుదలైన ప్రతిసారి జైలు బయట అతడికి గ్రాండ్‌గా స్వాగతం లభిస్తుంది. విచిత్ర మేమంటే ఉప ఎన్నికలు, పంచాయతీ ఎన్నికలకు ముందు అతడు పెరోల్‌పై విడుదల అవుతున్నాడంటే ఇందులో ఏదో మతలబు ఉండవచ్చు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహానుభావులకు కూడా ఇటువంటి స్వాగత సంబురాలు జరిగి ఉండవు. ప్రత్యక్షం గా మనకళ్లతో చూస్తున్నహత్య, అత్యాచార, రాజకీయనాయకులు, దేవుడి పేరిట క్రిమినల్‌చర్యలకు పాల్పడిశిక్షలు అనుభవించే వారికి ఇటువంటి స్వాగతాలు అవసరమా ప్రజలు ఆలోచించాలి. ●

(రచయిత: జిల్లా జడ్జి రిటైర్డ్)

# ప్రజావాక్కు



## వ్యవసాయ బోర్లకు మీటర్ల బిగింపు

ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం పెట్టిన షరతులతో రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ బోర్లకు మీటర్లు బిగించే ప్రయత్నం పట్ల రైతుల నుండితీవ్రవ్యతిరేకత ఎదురవుతున్నా ఈప్రక్రియలో ముందుకు వెళ్తూనే ఉంది.తాజాగా అమృత్ జల్ పేరుతో మున్సిపల్ సంస్కరణల్లో భాగంగావిజయవాడ పట్టణంలో పలు ప్రాంతాలలో ఇంటి కుళాయిలకు మీటర్లు బిగించడం ప్రారంభమైంది. ఈ పైలట్ ప్రాజెక్టు విజయవంతం అయితే, వచ్చే రెండేళ్లలో రాష్ట్రమంతటా ఈ మీటర్ల బిగింపు ప్రక్రియ పూర్తి చేస్తామని పురపాలక శాఖామాత్యులుఇటీవలే ప్రకటించారు. ఇంటి యజమానులకు చెప్పకుండా, వారి అనుమతి లేకుండా ఏకపక్షంగా నీటి మీటర్ల బిగింపు ప్రక్రియ పట్ల తీవ్ర స్థాయిలో వ్యతిరేకత ఎదురవుతున్నా ప్రభుత్వం వెనుకడుగు వేయకపోవడం బాధాకరం. నీటి మీటర్లవల్ల భారంఉండదని పాలకులు, అధికారులు చెబుతున్నా, భవిష్యత్తులో ప్రజలపై తీవ్ర భారం పడుతుంది. 24 గంటలు నీటి సరఫరా పేరుతో నీటి మీటర్లు పెట్టడం సరికాదు. భవిష్యత్తులో ప్రతి ఒక్కరూ ఇళ్లల్లో బిందెలు, బకెట్లలో నీళ్లు కొనుక్కోవాల్సి వస్తోంది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## ఇతర శాఖల్లో ఖాళీల భర్తీ మాటేమిటి?

**కొలీజియం** విధానం వలన న్యాయమూర్తుల ఎంపిక, భర్తీ ఆలస్యమవుతుందని కేంద్ర న్యాయశాఖ మంత్రి అంటున్నారు. మరి, సి.బి.ఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, వివిధ ట్రిబ్యునళ్ల ఖాళీలభర్తీ ఎందుకు చేయలేకపోతున్నారు? కేంద్ర ఆరోగ్య శాఖలో20వేల పైచిలుకు ఖాళీలు భర్తీ చేయాల్సి ఉంది. కేంద్ర ప్రభుత్వ రాజ్యాంగ వ్యవస్థలను బలోపేతం చేయకుండా రాజకీయ అవసరాల కోసంవాటిని బలహీనపరిచే కుతంత్రపు ఆలోచనలకు స్వస్తి పలకాలి. లేకుంటే కాంగ్రెస్‌కు పట్టిన గతే బిజెపికి పడుతుంది. ఇది గుర్తుంచుకోవాలి.

-జి.భారతీదేవి, ఏలూరు

## కేసుల పరిష్కారం సాధ్యమేనా?

**ప్రజాప్రతినిధుల** అవినీతిబాగోతాలు,వారిపై కేంద్ర దర్యాప్తు,నిఘా సంస్థలఅభియోగాల నమోదు నిత్యం మీడియాలో వస్తున్నాయి. అయినా, దశాబ్దాలు గడిచినా, కేసులు పరిష్కారం కావడంలేదు. పరిస్థితి ఎక్కడి వరకు వచ్చిందంటే ఇలాఅవినీతికి పాల్పడి,అభియోగాలను ఎదుర్కొంటున్న వారు,మా వెంట్రుకలు ఎవరూ పీకలేరు అని బాహాటంగాసవాళ్లు విసురుతున్నారు. నిజానికి ఇది మన ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రమాదకర హెచ్చరిక అని చెప్పాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## కేంద్రానికి, న్యాయానికి జరిగిన సమరంలో..

**సమరం** అంటూ పెద్దమాటలు అవసరంలేదు. కానీ కేంద్రానికి, అత్యున్నత న్యాయస్థానానికి మధ్యఘర్షణలు మాత్రం ముదురుతున్నాయి.కేంద్ర న్యాయశాఖామంత్రి తరచుగా న్యాయస్థానాన్ని తప్పుపడుతున్నారు. కొన్నివిషయాల్లో విమర్శలు అర్థవంతంగానే ఉన్నా,కొన్ని విషయాలు అనవసరపు విమర్శలుగానే అనిపిస్తున్నాయి. న్యాయస్థానం తన పరిధిలో ప్రతిస్పందిస్తోంది. అయితే ఈతరహా విమర్శలు ప్రతివిమర్శలూఅంతిమంగా ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బతీస్తాయి. ప్రజలకుఅందాల్సిన న్యాయం పట్ల ఇరువురూకలిసి ఆలోచించాల్సినచోట స్పర్థల వల్ల నష్టమే. కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు లక్షలాది ముఖ్యమైన కేసులు పెండింగ్‌లో ఉన్నప్పటికీ న్యాయవ్యవస్థ సెలవులు బాగా తీసుకోవడంమానలేదు. చిన్నచిన్న కేసులు,బెయిల్‌పై నిర్ణయాలు, ప్రజాప్రయోజనవ్యాజ్యాలపై సమయం వెచ్చిస్తుందన్నట్లు అన్నారు.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

## మాట నిలబెట్టుకోవాలి!

**వైకాపా** తన ఎన్నికల వాగ్దాన పత్రంలో అధికారంలోకి వస్తే రాష్ట్రంలో సహకార పాల డైరీలకు పాలు పోస్తే ప్రతి లీటరు పాలకు ప్రభుత్వం నాలుగు రూపాయలు సబ్సిడీ ఇస్తుందని పాడి రైతులకు హామీ ఇచ్చారు.మూడున్నర సంవత్సరాలు గడిచినా ఇంతవరకు ఆ హామీ నెరవేర్చలేదు. ముఖ్యమంత్రి మాట తప్పారని పాడి రైతులు ఎంతో ఆశగా సబ్సిడీ కోసం ఎదురు చూస్తున్నారు. నిజానికి పశు దాణా ఖర్చు, గడ్డి ధరలు పెరిగి పాడి రైతులునష్టాల పాలవుతున్నారు. ముఖ్యమంత్రి రైతు పక్షపాతి.అన్నమాట నిలబెట్టుకొని పాడి రైతులకు న్యాయం చేయాలి. ప్రజాప్రతినిధులు ఈ విషయంలో రైతులకు న్యాయం చేయడానికి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## అంతా ప్రజల చేతుల్లో ఉంది

**ఈ ఎనిమిదేళ్లలో** తమ ప్రభుత్వం దేశాన్ని ఎంతో అభివృద్ధి చేసిందని ప్రజల కోసం ఎన్నోపథకాలు రూపొందించి అమలు చేసిందని తమ పార్టీ గురించి మోడీ గురించి కేంద్ర మంత్రులు,బిజెపి నాయకులు సభలు, సమావేశాల్లో గొప్పగా చెప్పుకుంటున్నారు. ఇందుకోసం రేడియోను ఉపయోగించుకుంటున్నారు.సోషల్ మీడియాలో అదే పనిగా ప్రచారం చేసుకుంటూ ప్రజల దృష్టి తమపై పడేలా చూసుకుంటున్నారు. అయితే సంక్షేమ పథకాలే గెలిపించేటట్లయితే గతంలో పనిచేసిన సిఎంలు, ఎమ్మెల్యేలు ఓడిపోయి ఉండే వారు కాదు. పాలకుల నీతినిజాయితీలు ముఖ్యం.

-మిథునం, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# నేపాల్ జైలు నుంచి కిల్లర్ చార్లెస్ శోభరాజ్ విడుదల

**ఖాట్మండు, డిసెంబరు 23:** కరుడుగట్టిన నేరస్తుడు, బికినీ సీరియల్ కిల్లర్గా పేరుగాంచిన చార్లెస్ శోభరాజ్ (78) నేపాల్‌లోని ఖాట్మండు జైలు నుంచి శుక్రవారం విడుదలయ్యాడు. అమెరికన్ టూరిస్టు కోనీ జో బ్రాంజిచ్, అతడి కెనడా ఫ్రెండ్ లారెంట్ కారియోర్‌లను హత్య చేసిన కేసులో చార్లెస్ శోభరాజ్‌కు నేపాల్ కోర్టు జీవితఖైదు విధించగా, క్షీణించిన ఆరోగ్యం, మెరుగైన ప్రవర్తన కారణంగా అతడిని విడుదల చేయాలంటూ నేపాల్ సుప్రీంకోర్టు ఇటీవల ఆదేశాలు ఇచ్చింది.



ఈ నేపథ్యంలో చార్లెస్ శోభరాజ్‌కు శుక్ర వారం తో జైలు జీవితం నుంచి విముక్తి కలిగింది. అతడిని నేపాల్ అధికారులు ఫ్రాన్స్‌కు పంపించివే యనున్నారు. ఛార్లెస్ శోభ రాజ్ తండ్రి భారతీ యుడు కాగా, తల్లి వియత్నాం మహిళ. అయితే భర్త నుంచి విడిపోయిన చార్లెస్ శోభరాజ్ తల్లి తర్వాత కాలంలో ఓ ఫ్రెంచ్ సైనికుడిని పెళ్లి చేసుకుంది. దాంతో చార్లెస్ శోభరాజ్‌కు ఫ్రాన్స్ పౌరసత్వం లభించింది. 1970వ దశకంలో వరుస హత్యలతో చార్లెస్ శోభరాజ్ పేరు మార్మోగిపోయింది. ముఖ్యంగా పాశ్చాత్యదేశాల నుంచి వచ్చే టూరిస్టులను లక్ష్యంగా చేసుకుని, వారికి డ్రగ్స్ ఇచ్చి మత్తులో ముంచేయడం, అందినంత దోచుకోవడం, ఆపై వారిని తగలబెట్టడం చేసేవాడు. మొత్తమ్మీద20 వరకు హత్యలు చేశాడు. థాయ్‌లాండ్‌లోని పట్టాయా బీచ్‌లో ఆరుగురు మహిళలను ఇలాగే హతమార్చాడు. వారందరూ బికినీలు ధరించిన స్థితిలో విగతజీవులుగా పడిఉన్నారు. అప్పటినుంచి చార్లెస్ శోభరాజ్‌కు బికినీ కిల్లర్ అనే పేరు స్థిరపడిపోయింది. ఓ సారి ఢిల్లీలో ఫ్రెంచ్ విద్యార్థులకు మత్తుమందు ఇచ్చిన కేసులో తీహార్ జైలుకు వెళ్లాడు. అయితే తన పుట్టినరోజు అని చెప్పిజైలు అధికారులకు నిద్రమాత్రల పొడి కలిపిన స్వీట్లు, కేకు ముక్కలు ఇచ్చి, వారు మత్తుకు గురయ్యాక జైలు నుంచి పారిపోయాడు. ఈ ఘటన 1986లో జరిగింది. అయితే ఈ ఘటన జరిగిన 22 రోజులకే శోభరాజ్‌ను మధుకర్ జెండే అనే పోలీసు అధికారి గోవాలో పట్టుకున్నాడు. ఓ రెస్టారెంట్‌లో శోభరాజ్‌ను అదుపులోకి తీసుకోగా, ఆ రెస్టారెంట్ వారు ఆ పోలీసు అధికారి గౌరవార్థం జెండే స్పాట్ పేరుతో ఓ వంటకాన్ని కూడా అతిథులకు వడ్డించడం ప్రారంభించారు. ఇక మళ్లీ జైలుకు వెళ్లిన చార్లెస్ శోభరాజ్ 1997లో విడుదలయ్యాడు. ఫ్రాన్స్‌కు వెళ్లిపోయాడు. తన హత్యలకు సంబంధించిన వివరాలను మీడియాకు భారీ మొత్తానికి అమ్ముకునేవాడు. తనను ఇంటర్వ్యూ చేసేందుకు అత్యధిక మొత్తంలో డబ్బు వసూలు చేసేవాడు. ఆ తర్వాత 2003లో చార్లెస్ శోభరాజ్‌ను నేపాల్‌లో ఓ కాసినోలో అరెస్టు చేశారు. అమెరికా, కెనడా టూరిస్టులను హత్య చేశాడని నిర్ధారణ కావడంతో కోర్టు జీవితఖైదు విధించింది. ఇప్పుడీ కేసులోనే శోభరాజ్ రిలీజ్ అయ్యాడు. చార్లెస్ శోభరాజ్, వియత్నాం తల్లి, భారతీయ సింధీ తండ్రికి పుట్టినప్పటికీ, వారు కొద్దికాలంలోనే విడిపోవడంతో సవతి తండ్రి అయిన ఫ్రెంచి సైనికుడి పెంపకంలో పెరిగాడు. అయితే తల్లికి, ఫ్రెంచి సైనికుడికి పుట్టిన పిల్లలను బాగా చూసుకుంటూ, తనను నిర్లక్ష్యం చేస్తున్నారన్న భావన అతడిలో వయసుతో పాటే పెరిగిపెద్దదయింది. క్రమేపీ అతడిని నేర ప్రవృత్తి వైపు నడిపేలా చేసింది.

# పార్లమెంటు శీతాకాల సమావేశాలు నిరవధిక వాయిదా



## ఇండోచైనా సరిహద్దు ఉద్రిక్తతల పైనే వాడివేడి నిరసనలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** పార్లమెంటు ఉభయసభలు నిరవధిక వాయిదాపడ్డాయి. లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, రాజ్యసభ ఛైర్మన్ జగదీప్‌థంకర్‌లు ఇరువురు కూడా సభలను నిరవధిక వాయిదావేస్తున్నట్లుప్రకటించారు. ఈనెల ఏడవ తేదీ ప్రారంభం అయిన పార్లమెంటు శీతాకాలసమావేశాలు వాస్తవానికి 29వ తేదీవరకూ జరగాల్సి ఉంది. అయితే వారం రోజులు ముందుగానే అంటే శుక్రవారం నిరవధిక వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. రాజ్యసభలో సభా కార్యక్రమాలు 102 శాతం ఉత్పాదకతతో జరిగాయని ఉపరాష్ట్రపతి కార్యాలయం ప్రకటన విడుదలచేసింది. మొత్తం 64 గంటల 50 నిమిషాలపాటు 13సార్లు సమావేశం అయిందని థంకర్ వెల్లడించారు. ప్రధాని నరేంద్రమోడీ, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, కాంగ్రెస్‌నేత మల్లిఖార్జున్‌ఖర్గేలు సభలో పాల్గొన్నారు. లోక్‌సభ పరంగా సభలో 13సార్లు సమావేశాలుజరిగాయి. మొత్తం 62 గంటల 42 నిమిషాలు ఉత్పాదకత పెరిగిందని స్పీకర్ ఓంబిర్లా వెల్లడించారు. సభాపరంగా పనితీరు 97శాతం ఉత్పాదకతతో పనిచేసినట్లు తెలిపారు. మొత్తంగా 18 గంటల 48 నిమిషాలపాటు లోక్‌సభలో అంతరాయాలు జరిగాయని ఆయన అన్నారు. కొవిడ్, వాతావరణ మార్పులపై చర్చలుజరిగాయని వాతావరణ మార్పులపై చర్చలు అసంపూర్తిగానే మిగిలినట్లు తేలింది. ఇక ఉభయసభల్లో ఎక్కువ అంతరాయాలు నెలకొన్నాయి. వాడివేడిగా నిరసనలు, నినాదాలు కూడా చోటు చేసుకన్నాయి. అరుణా చల్ ప్రదేశ్‌లోని తవాంగ్ సెక్టార్‌లో నెల కొన్న సరిహద్దు ఘర్షణలపైనే చర్చలు జరపాలని ప్రధాన ప్రతిపక్షాలన్నీ పట్టు బట్టాయి. ఇక సభల్లో ఎస్‌టి ఉత్తర్వులు 1950కి సవరణలు ఆమోదం పొందాయి. వన్యమృగ సంరక్షణ సవరణబిల్లు 2021, ఇంధన సంరక్షణ సవరణబిల్లు 2022, యాంటీ మారిటైమ్ పైరసీబిల్లు 2019కి సవరణలు ఆమోదం పొందాయి. విపక్షాలనిరసనలతో ఉభయసభలు అనేకసార్లు వాయిదాలు పడ్డాయి. వాణిజ్యమంత్రి పియూష్ గోయల్ జనవిశ్వాస్ కేటా యింపుల సవరణ బిల్లును లోక్‌సభలో ప్రవేశ పెట్టారు. స్వల్ప నేరాలను శిక్షార్హమైనవిగా పొందుపరచడాన్ని మిన హాయించడంపై ఈ బిల్లునుప్రవేవపెట్టారు. టిఎంసి ఎంపి మహువా మోయిత్రా చేసిన పప్పు వ్యాఖ్యలు సభలో కలకలం రేపాయి. చైనా మరికొన్ని దేశాల్లో కొవిడ్‌కేసులు ఉధృతిపై కేంద్ర మంత్రి మన్సుక్ మాండవీయలోక్‌సబలో నివేదిక ఇచ్చారు. దేశంలోకూడా కొవిడ్‌ప్రమాణాలను మళ్లీ అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. ఇక బీహార్ బిజెపి ఎంపిలు పార్లమెంటులోని గాంధీ విగ్రహం వద్ద బీహార్‌లోని హూచ్ విషాదంలో మృతుల కుటుంబాలకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు. సుమారు 30 మంది కల్తీ మద్యంసేవించి సారన్ జిల్లాలో చని పోయారని వారికి పరిహారం చెల్లిం చాలని పట్టు బట్టారు. ఇక విద్యుత్ రంగాన్ని ప్రైవేటీ కరించ డంపై వామపక్ష పార్టీలకు సంబంధించిన ఎంపిలు గాంధీ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన నిర్వ హించారు. కొవిడ్‌కేసులు ఉధృతితో ఎంపిలు, ఇతర సిబ్బంది అధికారులు మొత్తం మాస్క్‌లు ధరించి పార్లమెంటుకు వచ్చారు.

మాస్క్‌లతో రాని వారికి సిబ్బంది మాస్క్‌లను కూడా అందచేసారు. అలాగే దేశంలోని కొన్ని యూనివర్సిటీల్లో అధికారిక భాషగా హిందీని అమలుచేయడంపైనా ఉభయ సభల్లో నిరసనలు వ్యక్తం అయ్యాయి. సెంట్రల్ యూనివర్సిటీల్లో హిందీభాషను నిర్బం ధంగా రుద్దుతున్నారని సభ్యులు ఆరోపించారు. చివరిరోజువరకూ కూడా ఉభయ సభల్లో సభ్యులు భారత్‌చైనా సరిహద్దుల్లోని ఉద్రిక్తతలపై చర్చలు జరపాల్సిందేనని పట్టుబట్టారు. దీనితో అనేకసార్లు ఉభయసభలు కూడా వాయిదా పడ్డాయి.

# రష్యాకు ఉత్తర కొరియా ఆయుధాల సరఫరా

**న్యూయార్క్, డిసెంబరు 23:** ఉక్రెయిన్ రష్యా యుద్ధంలో ఉత్తరకొరియా కూడా పరోక్షంగా తలదూర్చింది. మాస్కోకు మద్దతుగా ఈ యుద్ధంలో పాల్గొన్న వాగ్నర్‌ప్రైవేటు సైన్యానికి ఉత్తరకొరియా ఆయుధాలను సరఫరాచేస్తోందని అమెరికా ఆరోపించింది. రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు చెఫ్‌గా పనిచేస్తున్న ప్రిగోజిన్ నేతృత్వంలోని వాగ్నార్ ప్రైవేటు సైన్యానికి ఉత్తరకొరియా ఆయుధసరఫరాచేస్తోంది. కొన్నాళ్లనుంచి ఉక్రెయిన్‌లో ఆపరేషన్‌నిమిత్తం వాగ్నార్‌గ్రూపు ఆయుధ సరఫరాదారులకోసం ప్రపంచ వ్యాప్తంగా గాలిస్తోందని, ఇటీవలే ఉత్తరకొరియా తొలివిడత ఆయుధాలను సరఫరాచేసిందని అమెరికా ధృవీకరించింది. వీటికి చెల్లింపులు కూడా జరిగాయని, వీటిల్లో ఆక్రమణలకు ఉపయోగించే రాకెట్లు, క్షిపణులున్నాయని వాగ్నార్‌గ్రూప్‌ప్రతినెలా సుమారు వందమిలియన్ డాలర్లు వెచ్చిస్తోందని అమెరికా ఉటంకించింది.



ప్రపంచ వ్యాప్తంగా రష్యాను ఏకాకిచేయడంతో పుతినే ఆయుధ సాయంకోసం ఉత్తరకొరియాను ఆశ్రయించారని శ్వేతసౌధంప్రతినిధి జాన్‌కెర్బీ అన్నారు. ఈ విషయంపై వాగ్నార్‌గ్రూప్ అధిపతి పుతిన్ చెఫ్‌గా పేరున్న ప్రిగోజిన్ స్పందించారు. అది తప్పుడు ప్రచారమని కొట్టిపారేశారు. మరోవైపు ఉత్తరకొరియా విదేశీ వ్యవహారాలశాఖకూడా ఈప్రచారం ఆధారరహితమని వెల్లడించింది. ఉత్తరకొరియానుంచి ఎప్పుడూ ఆయుధాలు రష్యాకువెళ్లలేదని తెలిపింది. కొన్ని నెలలనుంచి అమెరికా భద్రతా నిపుణులు ఉత్తరకొరియానుంచి రష్యాకు ఆయుధాలు చేరుతున్నాయని పదేపదే ఆరోపిస్తున్నారు. ఈ ఆయుధాలను మధ్యప్రాచ్యం, ఉత్తరాఫ్రికా మీదుగా రష్యాకు చేరవేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. వాగ్నార్ పిఎంసి రష్యాప్రైవేటు సైన్యం. వాస్తవానికి ఈపేరుతో ఏకంపెనీ కూడా రిజిస్టరుకాలేదు. రష్యాసైన్యానికి చెందిన మాజీ లెఫ్టినెంట్ కల్నర్ దిమిత్రి ఉత్కిన్ ఈసంస్థను ప్రారంభించాడు. జర్మనీ నియంతకు ఇష్టమైన ఒపేరా కంపోజర్ వాగ్నార్‌పేరిట ప్రారంబించినట్లు రికార్డులున్నాయి. ఉత్కిన్‌ప్రిగోజిన్‌కు మధ్య అత్యంత సన్నిహిత సంబంధాలున్నాయి. ప్రిగోజిన్ వ్యాపార లక్ష్యాలు, క్రెమ్లిన్ జాతీయ లక్ష్యాలమధ్య సారూప్యత ఉండటంతో వాగ్నార్ సంస్థకు ఎదురులేకుండాపోయింది. వాగ్నార్‌బృందంలో అత్యధికంగా మాజీ సైనికులే ఉంటారు. వీరికి కొన్ని సందర్భాల్లో సాధారణ రష్యాసైనికులకంటే ఎక్కువ చెల్లింపులు జరుపుతారు.




# నన్ను గాడిదలా తయారు చేశారు
## పాక్ మంత్రి భుట్టో

**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** ఐక్యరాజ్యసమితిలో భారత ప్రధాని నరేంద్ర మోడీపై అనుచిత వ్యాఖ్యలు చేసి పాకిస్థాన్ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో ఇటీవల వార్తల్లో నిలిచిన సంగతి విదితమే. ఇదే సమయంలో ఆయన విదేశీ పర్యటనలపై స్వదేశంలోనూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా వీటిపై స్పందించిన ఆయన, తనను తాను గాడిదలా అభివర్ణించుకున్నారు. సొంత ఖర్చుతోనే విదేశీ ప్రయాణాలు చేస్తున్నానని, తన విదేశాంగ శాఖ తనతో గాడిదలా పనిచేయించుకుంటోందని వ్యాఖ్యానించారు. అమెరికాలో పర్యటిస్తున్న ఆయన పాక్ జర్నలిస్టులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. కొంతకాలంగా పాకిస్థాన్ ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోంది. ఇటువంటి సమయంలో బిలావల్ భుట్టో విదేశీ పర్యటనలు చేస్తున్నారంటూ వచ్చిన విమర్శలపై ఆయన స్పందిస్తూ, సొంతంగా ప్రయాణ టిక్కెట్లు, హోటల్ బిల్లులు చెల్లించే ఏకైక విదేశాంగ మంత్రి నేనే కావచ్చు. తమ దేశం, ప్రజలపై ఎటువంటి భారాన్ని వేయడం లేదు. ఒకవేళ ఖర్చులు పెట్టినా, విదేశాంగ మంత్రిగా ఈ పర్యటన నా ప్రయోజనం కోసం కాదు. పాకిస్థాన్‌కు లబ్ధి చేకూర్చేందుకే. చాలా శ్రమిస్తున్నా. ఇతరులు మాత్రం సరదా పర్యటన కోసం విదేశాలకు వెళ్తారు. వీళ్లు మాత్రం నన్ను గాడిదలా పనిచేసేలా చేశారు అని వివరించారు. అయితే పాకిస్థాన్ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో అమెరికా పర్యటనలో ఉన్న సమయంలో ఆయన న్యూయార్క్‌లో అరెస్టయ్యారంటూ సామాజిక మాధ్యమాల్లో వార్తలు వచ్చాయి. పాక్ విదేశాంగ అధికార ప్రతినిధి ముంతాజ్ జెరా బలోచ్ ఆ ప్రచారాన్ని ఖండించారు. అవన్నీ అబద్ధాలని, వాస్తవ విరుద్ధాలని స్పష్టం చేశారు. అధికారిక పర్యటనలో భాగంగానే ఆయన అమెరికాలో పలు కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని చెప్పారు.

# 'చైనాలో కేసులతో మనం భయపడక్కర్లేదు'
## మార్గదర్శకాలను విడుదల చేసిన కేంద్ర ఆరోగ్యశాఖ

**చైనా, డిసెంబరు 23:** చైనాలో కరోనా ఇన్ఫెక్షన్ కేసులు భారీగా పెరిగిపోతున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలనూ అప్రమత్తం చేసింది. మస్క్‌లు విధిగా ధరించడం, శానిటైజర్లను ఉపయోగించడం, రద్దీగా ఉన్న ప్రాంతాల్లో సంచరించకపోవడం, భౌతిక దూరం ఇలాంటి చర్యలను పాటించాలంటూ కేంద్ర ఆరోగ్య శాఖ కొన్ని మార్గదర్శకాలను విడుదల చేసింది. కాకపోతే ఇవి ముందు జాగ్రత్త కోసం చేసినవే. చైనాలో కేసుల తీవ్రతను చూసి మనం భయపడిపోవనక్కర్లేదని నిపుణులు చెబుతున్నారు. ఇందుకు ఆధారంగా ఉన్న కీలక గణాంకాలను వారు ప్రస్తావిస్తున్నారు. ఈ నెల 21 నాటికి రోజువారీ సగటు కేసుల సంఖ్య 139గానే ఉంది. 2020 మార్చి 31 తర్వాత ఇదే అత్యంత కనిష్టస్థాయి. కరోనా మూడో విడతలో 2021 డిసెంబరు 16 నుంచి కేసులు వెలుగుచూశాయి. కానీ 10 రోజుల తర్వాత డిసెంబర్ 26 నుంచి పెరుగుదల కనిపించింది. కానీ ఇప్పుడు అలాంటి పరిస్థితి మన దగ్గర లేదు. నెల క్రితంతో చూస్తే ప్రస్తుతం వారం వారీ సగటు కొత్త కేసులు 30 శాతం తక్కువగా ఉన్నాయి. గరిష్టంగా 100 కేసులకు మించి నమోదు కావడం లేదు. కేరళలో 67, మహారాష్ట్రలో 22, కర్ణాటకలో 19 కేసులే వస్తున్నాయి. అయితే మన దగ్గర మరణాల రేటు మొదటి రెండు విడతల కంటే మూడో వేవ్‌లో తక్కువగా ఉంది. మొదట ఆల్ఫా వేరియంట్‌లో 1.25 శాతం, రెండో విడత డెల్టా వేవ్‌లో 1.07 శాతం, మూడో విడత కరోనా ఒమిక్రాన్ వేవ్‌లో మరణాల రేటు 0.36శాతం చొప్పున నమోదైంది. ప్రస్తుతం మరణాలు నమోదు కావడం లేదు. మన దగ్గర గతంతో పోలిస్తే కరోనా నిర్ధారణ పరీక్షలు పెద్దగా న్విహించడం లేదు. పరీక్షల కోసం ఎవరూ ముందుకు రావడం లేదు. లక్షణాలు చాలా స్వల్పంగా ఉండడంతో ప్రజలు సాధారణ ఔషధాలను తీసుకుంటున్నారు. పరీక్షల కోసం, వైద్యుల వద్దకు రావడం లేదు. కనుక ఇవన్నీ లెక్కల్లోకి రావడం లేదన్న అభిప్రాయం ఉంది. మన దగ్గర ఇప్పటికే మూడు విడతలు కరోనా వ్యాప్తి చెందడం, దాదాపు అందరూఏ ఇన్ఫెక్షన్ల బారినపడడం, ఎక్కువ మంది రెండు డోసుల టీకాలు తీసుకోవడంతో రోగ నిరోధక శక్తి బలంగా ఉన్నట్లు నిపుణులు చెబుతున్నారు. కనుక మనకు మరో విడత కరోనా రిస్క్, మరణాల రేటు అంతగా ఉండకపోవచ్చన్న విశ్లేషణ వినిపిస్తోంది. రెండు డోసుల టీకా తీసుకున్న వారు బూస్టర్ డోస్ తీసుకోవాలని సూచిస్తున్నారు. దీనికి తోడు కరోనా నివారణ చర్యలను అనుసరించడం ద్వారా నిశ్చితంగా ఉండొచ్చని సూచిస్తున్నారు. చైనాలో ఇంతవరకు ఏ వేవ్‌లోనూ పెద్దగా కేసులు రాలేదు. అక్కడి ప్రభుత్వం జీరో కొవిడ్ విధానం పేరుతో ఒక్క కేసు నమోదైనా, సదరు ప్రాంతంలో పూర్తిగా లాక్‌డౌన్ అమలు చేసింది. దీంతో అక్కడి జనాభాలో ఎక్కువ మంది ఇన్ఫెక్షన్ బారినపడలేదు. చైనాలో స్థానికంగా తయారైన టీకాలను ప్రజలకు ఇచ్చారు. ఆ టీకాలు సమర్థవంతమైనవి కావని అప్పట్లోనే వార్తలు వచ్చాయి. ఈ పరిణామాలే ఇప్పుడు అక్కడ పరిస్థితి తీవ్రతకు కారణాలు.



# ఉక్రెయిన్‌తో యుద్ధాన్ని త్వరలో ముగిస్తాం: పుతిన్ ప్రకటన

**మాస్కో, డిసెంబరు 23:** ఉక్రెయిన్‌పై యుద్ధాన్ని వేగంగా ముగించాలనుకుంటున్నట్లు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రకటించారు. మాస్కోలో విలేకర్లతో ఆయన మాట్లాడుతూ ఈ సంక్షోభాన్ని ముగించడమే మా లక్ష్యం. మేము ఇందుకోసం కష్టపడుతున్నాం. యుద్ధం ముగింపు దశకు వచ్చిందని నిర్ధారించుకోవడానికి యత్నిస్తున్నాం. దీనికి త్వరలోనే మెరుగ్గా ముగిస్తాం. ప్రతి సంక్షోభం ఏదో రకంగానో, చర్చలతోనో ముగుస్తుంది. ఈ విషయాన్ని కీవ్‌లోని మా శత్రువులు అర్థం చేసుకోవాలి. అదే వారికి మంచిదవుతుంది అని పరోక్షంగా ఉక్రెయిన్‌ను హెచ్చరించారు. ఉక్రెయిన్‌కు పేట్రియాట్ వ్యవస్థలను అమెరికా సమకూర్చడం, జెలెన్‌స్కీ పర్యటనపై పుతిన్ స్పందిస్తూ, మాతో తలపడుతున్న వారికి చెబుతున్నాను. అదో రక్షణాత్మక ఆయుధం. దానికి విరుగుడు ఉంటుంది. ఇది సంక్షోభాన్ని మొత్తానికి మరింత సాగదీస్తుంది అని పుతిన్ పేర్కొన్నారు. రష్యా ఆర్మీచీఫ్ వాలేరి గెరిస్మోవ్ మాట్లాడుతూ డొనెట్స్క్‌కు పూర్తిగా స్వేచ్ఛ కల్పించడంపై దృష్టిపెట్టామన్నారు. ఈ ప్రాంతంలో విద్యుత్తు, రవాణా వంటి మౌలిక సదుపాయాలు ఇక్కడ దెబ్బతింటున్నాయని అన్నారు. విదేశీ పర్యటనలో భాగంగా తొలిసారి అమెరికా వెళ్లిన జెలెన్‌స్కీకి అక్కడ అపూర్వ స్వాగతం లభించింది. ఆయన అమెరికాకు వెళ్లడానికి కొన్ని గంటల ముందే దాదాపు 1.8 బిలియన్ డాలర్ల విలువైన సైనిక ఉత్పత్తులను ఉక్రెయిన్‌కు అందించేందుకు అగ్రరాజ్యం ముందుకొచ్చింది. అంతేకాకుండా క్షిపణి దాడులకు కూడా తట్టుకునేందుకు వీలుగా పేట్రియాట్ క్షిపణి రక్షణ వ్యవస్థలు అందిస్తామని స్పష్టం చేసింది. ఉక్రెయిన్‌కు అన్ని విధాలా అండగా ఉంటామని అమెరికా భరోసా ఇచ్చింది.

# జోడోయాత్రతో పార్టీకి మరింతపెరగనున్న ఓటుబ్యాంకు
## ఎఐసిసి పార్టీ వ్యవహారాల ఇన్‌ఛార్జి కెసివేణుగోపాల్



**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** భారత్ జోడోయాత్ర కొనసాగింపువల్ల ప్రజలనుంచి పార్టీకి విశేషంగా ఆదరణ లభిస్తోందని, వందరోజులు పూర్తిచేసుకున్న జోడోయాత్ర హర్యానా, ఉత్తరప్రదేశ్‌లను దాటుకుని ఢిల్లీ ఆపై జమ్ముకాశ్మీర్‌కు చేరి అక్కడ ముగుస్తుందని పార్టీ కమ్యూనికేషన్ ఇన్‌ఛార్జి జైరామ్‌రమేష్ వెల్లడించిన సంగతి తెలిసిందే. తాజాగా పార్టీ అంతర్గత వ్యవహారాల ఇన్‌ఛార్జి కెసివేణుగోపాల్‌మాట్లాడుతూ 2024 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు వోటు బ్యాంకు మరింతగాపెరుగుతుందని, భారత్‌జోడోయాత్ర ప్రభావం సార్వత్రిక ఎన్నికల్లో పార్టీకి ఎంతోమేలుచేసునందని ఆయన చెప్పారు. ఇప్పటికే అదికారపార్టీ బిజెపి దేశ ప్రజల మనోగతాన్ని పసిగట్టిందని, పార్టీ జోడోయాత్రను నిలిపివేసేందుకు అందుబాటులో ఉన్న అన్ని వనరులను వినియోగిస్తోందని వేణుగోపాల్ విమర్శించారు. కాగాప్రస్తుతం జోడోయాత్ర హర్యానాలో కొనసాగుతున్న సంగతి తెలిసిందే.

# ఇండిగో విమానం టిక్కెట్టు రూ.2 వేలకే! - ప్రత్యేక ఆఫర్‌ను ప్రకటించిన విమానయాన సంస్థ

**న్యూఢిల్లీ, డిసెంబరు 23:** ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగో ప్రత్యేక ఆఫర్‌ను ప్రకటించింది. దేశీయ, అంతర్జాతీయ విమాన ప్రయాణాలపై తగ్గింపు ధరకే టికెట్లు అందిస్తామని ప్రకటించింది. నేటి నుంచి డిసెంబర్ 25 వరకు మూడు రోజుల పాటు ఈ సేల్ నిర్వహిస్తోంది. దేశీయ ప్రయాణానికి రూ.2,023,



అంతర్జాతీయ ప్రయాణాలకు రూ.4999కే టికెట్ ధరను అందుబాటులో ఉంచుతున్నట్లు ప్రకటించింది. 2023 జనవరి 15 నుంచి ఏప్రిల్ 14 మధ్య ప్రయాణానికి ఈ టికెట్లు లభిస్తాయని ఇండిగో ఓ ప్రకటనలో తెలిపింది. టికెట్లు అందుబాటులో ఉన్నంత వరకు ఈ ఆఫర్ వర్తిస్తుందని ఇండిగో వెల్లడించింది. ఈ స్పెషల్ డిస్కౌంట్ ఇతర ఏ ఆఫర్‌తోనూ గానీ, ప్రమోషన్‌తో గానీ, స్కీమ్‌తో గానీ కలిపి వర్తించదని తెలిపింది. అలాగే, ఇండిగో గ్రూప్ బుకింగ్స్ కూడా వర్తించదని పేర్కొంది. హెచ్‌ఎస్‌బిసి కస్టమర్లు మాత్రం అదనంగా క్యాష్‌బ్యాక్ పొందవచ్చని చెప్పింది. విమానయాన రంగం మునుపటి కంటే పుంజుకుందని, దీన్ని సెలబ్రేట్ చేసుకోవడంలో భాగంగా ఈ ఆఫర్‌ను తీసుకొచ్చినట్లు ఇండిగో గ్లోబల్ సేల్స్ హెడ్ వినయ్ మల్హోత్రా తెలిపారు. కొత్త సంవత్సరంలోకి అడుగుపెడుతున్న వేళ ఎక్కువ మంది ప్రయాణాలకు ఆసక్తి చూపుతారని, హాలిడే సీజన్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం ఈ వింటర్ సేల్‌ను తీసుకొచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ఇండిగోకు మొత్తం 290 విమానాలు ఉండగా రోజుకు 1600 విమాన సర్వీసులను నడుపుతోంది. ఇందులో 76 దేశీయ, 26 అంతర్జాతీయ గమ్యస్థానాలు ఉన్నాయి.

# కర్ణాటక కంటే పటిష్టంగా మహారాష్ట్ర తీర్మానం
## సరిహద్దు వివాదంపై మహా మంత్రి దేశాయి

**నాగ్‌పూర్, డిసెంబరు 23:** కర్ణాటకతో నెలకొన్న సరిహద్దు వివాదంపై వచ్చేవారం ఒక తీర్మానం ఆమోదించనున్నట్లు మహారాష్ట్ర మంత్రి శంభురాజ్ దేశాయి పేర్కొన్నారు. కర్ణాటక రాష్ట్ర అసెంబ్లీలో ఆమోదించిన తీర్మానం కంటే పదిరెట్లు అధికశక్తివంతంగా ఉంటుందని ఆయన అన్నారు. ఎక్సైజ్‌మంత్రిగా ఉన్న దేశాయి మాట్లాడుతూ ఈ తీర్మానాన్ని సోమవారం రాష్ట్ర అసెంబ్లీ ఆమోదిస్తుందని తెలిపారు. కర్ణాటక అసెంబ్లీ గత గురువారంరోజునే మహారాష్ట్రలో నెలకొన్న సరిహద్దు వివాదంపై ఏకగ్రీవంగాతీర్మానించింది. రాష్ట్ర భద్రత, సంక్షేమంపరంగా ఎలాంటి రాజీలేదని, ఒక్క అంగుళం భూమిని కూడా పొరుగురాష్ట్రానికి వదిలే ప్రశ్నేలేదని వివరించారు.



ఈతీర్మానాన్ని కర్ణాటక అసెంబ్లీలో స్వయంగా ముఖ్యమంత్రి బొమ్మై ప్రతిపాదించారు. మూజువాణి ఓటుతో తీర్మానించారు. దీనిపై నాగ్‌పూర్‌లోని శాసనసభ కాంప్లెక్స్‌లో మంత్రి దేశాయి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఒక సమగ్ర తీర్మానాన్ని ఈ వివాదంపై రూపొందించిందని, ఈ తీర్మానం కర్ణాటక తీర్మానంకంటే పదిరెట్లు శక్తివంతంగా ఉంటుందని సోమవారం అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదించడంజరుగుతుందన్నారు. రెండురాష్ట్రాలముఖ్యమంత్రులు హోంమంత్రి అమిత్‌షా సమక్షంలో చర్చలుజరిపినప్పటికీ కర్ణాటక ముఖ్యమంత్రి ఉల్లంఘించారని, సమావేశంలో నిర్ణయాలను కర్ణాటక సిఎం గౌరవించడంలేదని దుయ్యబట్టారు. మహారాష్ట్రసిఎం ఏక్‌నాథ్‌షిండే, డిప్యూటి సిఎం దేవేంద్ర ఫడ్నవిస్‌లు మాట్లాడుతూ ఈ వివాదం చర్చలద్వారానే పరిష్కరించుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. కర్ణాటక సరిహద్దు సమన్వయకమిటీ సభ్యుడు కూడా అయిన దేశాయి ఈ తీర్మానాన్ని మహారాష్ట్రవైపునుంచి ఆమోదించి కేంద్రానికి పంపించనున్నట్లు తెలిపారు. భాషాప్రాతిపదికన రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ జరిగిన 1957నుంచి ఈ సరిహద్దు వివాదంకొనసాగుతోంది. మహారాష్ట్ర కర్ణాటకలోని బెలగావి తమదేనని వాదిస్తోంది. పాత బాంబేప్రెసిడెన్సీ పరిధిలోకి వస్తుందని, మరాఠి మాట్లాడే జనాభా అక్కడెక్కువని వాదిస్తోంది. సుమారు 800మందికిపైగా మరాఠి మాట్లాడే గ్రామాలు ప్రస్తుతం కర్ణాటకలో ఉన్నాయని మహారాష్ట్ర కొత్తవాదన లేవదీసింది.



# ఢిల్లీ మేయర్ ఆప్ అభ్యర్థిగా షెల్లీ ఒబెరాయ్!

**న్యూఢిల్లీ, డిసెంబర్ 23:** ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ విజయం సాధించిన సంగతి తెలిసిందే. తాజాగా తమ మేయర్, డిప్యూటీ మేయర్ అభ్యర్థులను ఆప్ ప్రకటించింది. మేయర్‌గా షెల్లీ ఒబెరాయ్, డిప్యూటీ మేయర్‌గా మొహమ్మద్ ఇక్బాల్ పేర్లను పేర్కొంది. కౌన్సిలర్‌గా షెల్లీ ఒబెరాయ్ తొలిసారి గెలుపొందారు. అంతకుముందు ఆమె ఢిల్లీ యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా పనిచేశారు. ఢిల్లీ మేయర్‌గా మహిళకు అవకాశం ఇస్తామని ఇంతకు ముందే ఆప్ ప్రక టించింది. చెప్పిన విధంగానే షెల్లీని ఆ పదవికి ఎంపిక చేసింది. ఇక డిప్యూటీ మేయర్ అభ్యర్థి ఇక్బాల్ విషయానికి వస్తే ఆప్ నేత, ఆరుసార్లు ఎమ్మెల్యే అయిన షోయబ్ ఇక్బాల్ కుమారుడు ఆయన. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఆయన 17 వేలకు పైగా మెజారిటీతో గెలుపొందాడు. ఈ ఎన్నికల్లో మొత్తం 250 స్థానాలకు గాను ఆప్ 134 స్థానాలను కైవసం చేసుకోగా బిజెపి 104 స్థానాల్లో గెలుపొందింది.

# 66.06కోట్లకుపెరిగిన కరోనా కేసులు 66.81 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, డిసెంబరు 23:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతూ పోతున్నాయి. చిన్నదేశాల్లో అయితే వైరస్‌పరిస్థితి మరింత కలవరం కలిగిస్తోంది. శుక్రవారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా మొత్తం 66.06 కోట్లకు కరోనా కేసులుపెరిగి 66.81 లక్షలమంది చనిపోయారు. మరో 38,494 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 63.34కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.05 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.21 కోట్లకుపైగా కరోనా కేసులుపెరిగి వారిలో 19.76 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 23.58 కోట్లకుపైగా నమోదుకాగా మరో 42.90 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.05 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.76 లక్షలమంది చనిపోయారు. మరో 9388 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.57 కోట్లకుపైగా నమోదుకాగా మరో 36.31 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 20.48 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.08 లక్షలమంది చనిపోయారు. మరో 10,056 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.26 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.07 కోట్లకుపైగా బాధితులు ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.64 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 13.40 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 6.39 కోట్లకుపైగా నమోదుకాగా మరో 11.32 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా మరో 2,58,321 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,43,999 మందిపరిస్థితి విషమించింది. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.35 కోట్లకుపైగా కరోనా బాధితులునమోదుకాగా వారిలో 23,171 మందిచనిపోయారు. 1.32 కోట్లకుపైగా కరోనా నుంచి రవకిరీకాగా మరో 3,24,192 మంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేదికలందాయి.

# ఒక్కరోజులో కరోనా కేసులు 157, ముగ్గురు మృతి
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,76,678

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి వైదరాబాద్,డిసెంబర్23:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 157 కేసులు నమోదయ్యాయి. ముగ్గురు మృతి. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,76,678కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,42,608 మంది కోలుకోగా 3380మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,690కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో వైరస్ కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది.



# తొలి ముస్లిం మహిళా ఫైటర్ పైలట్‌గా సానియా మీర్జా!

**లక్నో, డిసెంబరు 23:** గగన విహారాలు చేయడమే కాదు వైమానిక పోరాటాలకు సిద్ధమేనని వనితలు నిరూపించుకొంటున్నారు. ఈ క్రమంలోనే ఉత్తరప్రదేశ్‌కు చెందిన సానియామీర్జా తొలి ముస్లిం మహిళా ఫైటర్ పైలట్‌గా చరిత్ర సృష్టించనున్నారు. సానియాది మీర్జాపూర్‌లోని ఓ కుగ్రామం. తండ్రి టివి మెకానిక్. చిన్నతనం నుంచి ఆమెకు ఫైటర్ పైలట్ కావాలని కల. తొలి మహిళా ఫైటర్ పైలట్ అవని చతుర్వేది ఆమెకు ఆదర్శం. అప్పటికే మనదేశంలో ఎంతో మంది వనితలు యుద్ధ విమానాలతో ఆకాశంలో అవలీలగా విన్యాసాలు చేస్తున్నారు. వీటన్నింటిని చూసిన సానియా తన లక్ష్యాన్ని చేరుకునేందుకు జిల్లాలోని ఓ డిఫెన్స్ అకాడమీలో చేరారు. అక్కడ శిక్షణ తీసుకున్న తర్వాత ఎన్డీఏ పరీక్షలకు హాజరై 149వ ర్యాంక్‌తో ఉత్తీర్ణత సాధించారు. అలా ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ ఫైటర్ పైలట్ కానున్న సానియా మీర్జా దేశంలోని తొలి ముస్లిం మహిళా ఫైటర్ పైలట్‌గా చరిత్రకెక్కనున్నారు.

# సైబరాబాద్‌లో శాంతిభద్రతలు భేష్

- 12 శాతం తగ్గిన నేరాలు
- సైబర్ నేరాల నివారణకు కఠిన చర్యలు
- నేరగాళ్లకు శిక్షల శాతం 40కి పెరుగుదల
- తగ్గిన రోడ్డు ప్రమాదాలు
- మహిళలు, చిన్నారులపై నేరాలు తగ్గాయి
- డ్రగ్స్ నేరగాళ్లపై ఉక్కుపాదం
- సమష్టి కృషితోనే విజయాలు అందుకున్నాం
- కొత్వాల్ స్టీఫెన్ రవీంద్ర వెల్లడి



**హైదరాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** సైబరాబాద్‌లో ఈ యేడాది శాంతిభద్రతలు భేషుగ్గానే వున్నాయని, అన్ని వేడుకలు, ఉత్సవాలు, ప్రధాని మోదీ సహ ఇతర ప్రముఖులు పాల్గొన్న అన్ని ముఖ్యమైన కార్యక్రమాలు ప్రశాంతంగా జరిగాయని కొత్వాల్ స్టీఫెన్ రవీంద్ర అన్నారు. సైబరాబాద్‌లో గత ఏడాదితో పోలిస్తే ఈ సంవత్సర ం నేరాలు 12 శాతం తగ్గాయని, ఇదే సమయంలో నేరగాళ్ల పట్టివేత, వారి సొత్తు జప్తు చేయడం పెరిగిందని, నేరగాళ్లకు శిక్షలు పడడం 40 శాతానికి పెరిగిందని, రోడ్డు ప్రమాదాలు కూడా తగ్గాయని, మహిళలు, చిన్నారులపైనా నేరాలు తగ్గాయని శుక్రవారం గచ్చిబౌలిలో జరిగిన వార్షిక మీడియా సమావేశంలో ఆయన తెలిపారు. సై బరాబాద్ పోలీసులు 2022లో సాధించిన విజ యాలన్నీ సమిష్టి కృషితోనే సాధ్యమయ్యాయని ఆయన అన్నారు.

సైబరాబాద్ కమిషనరేట్ 3600 చదరపు కిలోమీటర్ల పరిధిలో వుందని, ఒకరకంగా చెప్పాలంటే సింగపూర్ దేశంతో సమానమని కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర తెలిపారు. భౌగోళికంగా విసిరేసినట్లుగా వుండే ఈ కమిషనరేట్‌లో పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంతాలు, రెండింటి కలయికతో వున్న బస్తీలు వున్నాయని, ఇక్కడ సుమారు 75 లక్షల మంది జనాభా వుందని, మూడు చోట్ల వేరు వేరుగా పోలీసింగ్ చేయాల్సి వుంటుందని, ఎక్కడ తేడా వచ్చినా ఇబ్బందులు తప్పవని ఆయన తెలిపారు. ఈ ఏడాది శాంతి భద్రతల పరంగా తమకు ఎక్కడా ఎలా ంటి ఇబ్బందులు తలెత్తలేదని అంతా సాఫీగా సాగిందని ఆయన చెప్పారు. ప్రధాని మోది మూడుసార్లు కమిషనరే ట్ పరిధిలో జరిగిన కార్యక్రమాలకు హాజరయ్యారని, ఆయనతో పాటు దేశ, విదేశీ ప్రముఖులు వచ్చారని, ఈ సందర్భంగా రోజుల తరబడి బందోబస్తు ఏర్పాటు చేసి, ఎక్కడా చిన్నపాటి ఘటనలకు తావులేకుండా చూశామ ని కమిషనర్ వెల్లడించారు. సైబరాబాద్‌లో ఇటీవల పట్టణీకరణ వేగంగా పెరుగుతుందని, దీనివల్ల అనేక రకాల పథకాలకు ఈ ప్రాంతం వేదికగా మారిందని ఆయన అ న్నారు. సర్కారు ప్రకటించిన ఆరోగ్య హబ్, మెడికల్ హబ్, ఐటి హబ్ సహ మరికొన్ని పథకాలు సైబరాబాద్ లోనే వుండడం గర్వకారణమని, ఈ సందర్భంగా ఇక్కడ నిత్యం అనేక కార్యక్రమాలు జరుగుతున్నాయని, వీటికి భద్రత ఏర్పాట్లు తామే నిర్వహిస్తున్నామని ఆయన అ న్నారు. సైబరాబాద్ పరిధిలో గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది 12 శాతం నేరాలు తగ్గాయని, ఇందులో సగనత్రా చోరీల ఘటనలు 28 శాతానికి తగ్గాయని ఇది ఎం తో ఊరటనిచ్చే విషయమని కమిషనర్ వెల్లడించారు. ఇదే సమ యంలో దొంగల నుంచి చోరీ సొత్తును జప్తు 62 శాతానికి పెరిగిందని, గత ఏడాది ఇది 52 శాతంగా వుందని ఆయన తెలిపారు. సైబ రాబాద్ వ్యాప్తంగా విజిబుల్ పోలీసింగ్ మరింత పెరిగిందని, నేరాలు జరిగిన తరువాత నిమిషాల వ్యవధి లోనే పోలీసులు ఘటనా స్థలి కి చేరుకుంటున్నారని, నేరస్తులను ఇదివరకటితో పోలిస్తే తక్కువ సమయంలోనే పట్టుకుంటు న్నామని ఆయన అన్నారు. గస్తీ బృందాల పనితీరు మెరుగ్గానే వుందని, ఈ బృందాల పనితీరును నిరంతరం పరిశీలిస్తున్నామని కమిషనర్ తెలిపారు. కమాండ్ కంట్రోల్ నుంచి గస్తీ పోలీసుల పనితీరును అజమాయిషీ చేస్తున్నామని, గస్తీ వాహ నాలు ఏ ఏ సమయాలలో ఎక్కడ వున్నదనే విషయాన్ని కూడా కమాండ్ కంట్రోల్ ద్వారా తెలుసుకునే ఏర్పాట్లు వున్నాయని స్టీఫెన్ రవీంద్ర తెలిపారు. ఈ ఏడాది మ హిళలు, చిన్నారులపై 8.31 శాతం నేరాలు తగ్గాయని, ఇందుకు షీ బృందాల కృషి కారణమని ఆయన తెలిపారు. సైబరాబాద్‌లో ఒకప్పుడు రోడ్డు ప్రమాదాలు ఎక్కువ గా జరిగేవని, దీనిపై పూర్తి స్థాయిలో పరిశీలన చేసి, నివారణ చర్యలు చేపట్టిన తరువాత ఈ ఏడాది ఇది 19.08 శాతానికి తగ్గించగలిగామని, రాబోయే రోజుల్లో దీ నిని మరింత తగ్గిస్తామని కమిషనర్ తెలిపారు. సైబరాబాద్‌లో పౌరుల భద్రతకు మరింత పెద్దపీట వేస్తున్నామని, ఇందుకోసం ప్రత్యేకంగా ఒక విభాగాన్ని ఏర్పాటు చేసి నట్లు ఆయన అన్నారు. ఈ ఏడాది మొత్తం మీద నేరగాళ్లకు 40 శాతం కేసుల్లో శిక్షలు పడ్డాయని, గత ఏడాదితో పోలిస్తే ఇది తొమ్మిది శాతాని కన్నా అధికమని ఆయ న చెప్పారు. ఈ ఏడాది డయల్ 100 ద్వా రా 2,36,417 కాల్స్ వచ్చా యని, గత ఏడాదితో పోలిస్తే ఇది 49.67 శాతం అధికమని కమిషనర్ తెలిపారు. ఎఫ్ఐ ఆర్‌ల జారీ, ఈ పెట్టీ కేసుల సంఖ్య కూడా పెరిగిందని ఆయన అన్నారు. డ్రంకన్ డ్రైవ్ కేసులు 57,175గా వుందని ఆయన తెలిపారు.

**సైబరాబాద్‌లో ముఖ్యమైన విభాగాలలో కేసుల వివరాలు**

| క్రమ సంఖ్య | 2021 | 2022 | హెచ్చుతగ్గులు |
|---|---|---|---|
| 1. ఆస్తుల చోరీ కేసులు | 4768 | 3465 | 28శాతం తగ్గుదల |
| 2. ఆస్తుల చోరీ కేసుల్లో అరెస్టులు | 44.00 శాతం | 58.60 శాతం | 14.60 శాతం పెరుగుదల |
| 3. ఆస్తుల చోరీ కేసుల్లో రికవరీ | 52.58 శాతం | 62.78 శాతం | 10.20 శాతం పెరుగుదల |
| 4. మహిళలపై నేరాలు | 2363 | 2166 | 8.34శాతం తగ్గుదల |
| 5. బలహీనవర్గాలపై జరిగిన దాడులు | 97 | 158 | 19.80శాతంతగ్గుదల |
| 6. రోడ్డు ప్రమాదాలు | 3989 | 3228 | 19.09శాతం తగ్గుదల |

**నేరగాళ్ల భరతం పడుతున్నాం.. ప్రజలు జాగ్రత్తగా వుండాలి**

ఇక సైబర్ నేరాలు పెరుగుదల గురించి కమిషనర్ మాట్లాడుతూ ఈ విషయంలో అన్నివర్గాల వారు జాగ్రత్తతో వుండాలని అన్నారు. ఈ ఏడాది సైబర్ నేరాలు 25. 84 శాతం పెరిగాయని, ఇదే సమయంలో ఈ తరహా కేసుల్లో నిందితులుగా వున్న వారు అనేక మందిని పట్టుకున్నామని, కోట్లాది రూపాయలు ఆస్తులను జప్తు చేశా మని ఆయన తెలిపారు. సైబరాబాద్ పరిధిలో మాదక ద్రవ్యాల స్మగ్లింగ్‌కు పాల్పడే వారిపై నిరంతరం నిఘా వుంచుతున్నామని, పదుల సంఖ్యలో డ్రగ్స్ స్మగ్లర్లను పట్టుకున్నామని, పెద్ద ఎత్తున గంజాయి సహా ఇతర మాదక ద్రవ్యాలను జప్తు చేశామని కమిషనర్ తెలిపారు. అనేక మంది స్మగ్లర్లపై పిడి యాక్టు ప్రయోగించామని స్టీఫెన్ రవీంద్ర తెలిపారు. సమావేశంలో క్రైం డిసిపి కల్మేశ్వర్ సింగన్వార్, ట్రాఫిక్ డిసిపి శ్రీనివాసరావు సహా అన్నివిభాగాల అధికారులు పాల్గొన్నారు.



మంత్రి జగదీశ్వర్‌రెడ్డితో సమావేశమైన జెఎసి నేతలు సాయిబాబు, రత్నాకర్, బిసిరెడ్డి, సదానందం తదితరులు

## పిఆర్‌సి-2022 సమస్యను పరిష్కరించండి

### మంత్రి జగదీశ్వర్‌రెడ్డికి పవర్ ఎంప్లాయీస్ జెఎసి వినతి

**హైదరాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** పిఆర్‌సి 2022, ఇపిఎఫ్ టు జిపిఎఫ్ సమస్యలను పరిష్కరించి ఉద్యోగులకు నూతన సంవత్సర కానుకగా అందించాలని తెలంగాణ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్వర్‌రెడ్డిని కోరింది. ఈమేరకు శుక్రవారం జేఏసీ చైర్మన్ సాయిబాబు, కన్వీనర్ రత్నాకర్‌రావు, కో కన్వీనర్ బిసిరెడ్డి, అనిల్ కుమర్, వజీర్ తదితరులు మంత్రి జగదీశ్వర్‌రెడ్డి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు.

అనంతరం వారు మాట్లాడుతూ చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న ఇపిఎఫ్ టు జిపిఎఫ్ సమస్యను పరిష్కరించాలని అలాగే 1.9.1999 నుంచి 31.08.2004 వరకు విద్యుత్ సంస్థల్లో నియమింపబడ్డ ఉద్యోగులకు ప్రస్తుతం ప్రభుత్వంలో ఉఉన్న మాదిరిగా పాతపెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని కోరామన్నారు. ఈ సందర్భంగా మంత్రి, జగదీశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ సిఎం కెసిఆర్‌తో చర్చించి సమస్య పరిష్కరిస్తమని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో జేఏసీ నాయకులు సదానందం, వేణుగోపాల్, వెంకట నారాయణరెడ్డి, జనార్దన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-4 దరఖాస్తుల స్వీకరణకు బ్రేక్

### సాంకేతిక కారణాలతో వాయిదా : టిఎస్‌పిఎస్‌సి

**హైదరాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 9168 గ్రూప్-4 ఉద్యోగాల భర్తీకి శుక్రవారం నుంచి ప్రారంభం కావల్సిన దరఖాస్తుల ప్రక్రియ వాయిదా పడింది. సాంకేతిక కారణాలతో గ్రూప్-4 దరఖాస్తుల ప్రక్రియను శుక్రవారం నుంచి ప్రారంభించడం లేదని.. ఈ నెల 30 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించనున్నట్టు తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) కార్యదర్శి అనితా రాజేంద్రన్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని 9168 గ్రూప్-4 పోస్టుల భర్తీకి టీఎస్‌పీఎస్‌సీ ఈ నెల 1న నోటిఫికేషన్ నంబర్ 19/2022ను జారీ చేసిన విషయం తెలిసిందే. నోటిఫికేషన్‌ను జారీ చేసిన సమయంలో దరఖాస్తులను డిసెంబర్ 23 నుంచి ఆన్‌లైన్‌లో జనవరి, 12, 2023 వరకు స్వీకరించనున్నట్టు ప్రకటించారు. అయితే దరఖాస్తుల స్వీకరణలో సాంకేతిక కారణాలు తలెత్తడంతో శుక్రవారం(డిసెంబర్ 23) నుంచి స్వీకరించాల్సిన దరఖాస్తులను ఈ నెల 30 నుంచి ప్రారంభించి.. జనవరి 19 వరకు తీసుకోనున్నట్టు కమిషన్ శుక్రవారం సాయంత్రం ఒక వెబ్‌నోట్‌ను జారీచేసింది. పరీక్షను ఏప్రిల్ లేదా మే నెలలో నిర్వహిం చనున్నట్టు కమిషన్ ప్రకటించిన నేపథ్యంలో పరీక్ష తేదిల్లో కూడా మార్పులు ఉండే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. 25 ప్రభుత్వ శాఖల్లో ఉన్న 9168 ఖాళీ పోస్టుల భర్తీ కోసం ప్రకటించిన గ్రూప్-4 ఉద్యోగాల్లో 6859 జూనియర్ అసిస్టెంట్ పోస్టులు, 1862 వార్డ్ ఆఫీసర్ పోస్టులు,429 జూనియర్ అకౌంటెంట్ పోస్టులు, మరో 18 జూనియర్ ఆడిటర్ పోస్టులు ఉన్నాయి.

## రైతులపై ఎందుకీ మొసలి కన్నీరు?

### కేంద్రాన్ని బద్నాం చేయడమే లక్ష్యంగా బిఆర్‌ఎస్ డ్రామాలు

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్

**హైదరాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** వ్యవసాయ, అనుబంధ రంగాలను మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామి పథకంతో అనుసందానించాలని కోరుతూ టిఆర్‌ఎస్ ఎంపిలు ధర్నాలు చేయడం హాస్యస్పదంగా ఉందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్ అన్నారు. టిఆర్‌ఎస్ నాయకులు, మంత్రులకు, ఎమ్మెల్యేలకు జాతీయ ఉపాధి హామి చట్టంపై ఏ మాత్రం అవగాహన లేదని అర్థమవుతుందన్నారు. కనీసం ఆ చట్టంలో ఏముందో కూడా తెలుసుకునే ప్రయత్నం చేయకపోవడం సిగ్గు చేటు అన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలు జాతీయ ఉపాధి చట్టం పరిధిలోకి రానేరావని, నీటి పారుదల కార్యకలాపాలు, నీరు, భూమి అభివృద్ధి పనులు, చిన్న నీటి పారుదల పనులు మాత్రమే చట్టంలోని షెడ్యూల్ 4(3)లో భాగంగా ఉన్నాయన్నారు. 17 సంవత్సరాల తరువాత ఆ చట్టంలో లేని అంశాలపై ధర్నాలు చేస్తూ తెలంగాణ ప్రజలను మభ్యపెట్టాలని చూస్తుండటం టిఆర్‌ఎస్ ప్రభుత్వ దిగజారుడు తనానికి నిదర్శనం అన్నారు. వాస్తవానికి జాతీయ ఉపాధి హామి పథకం వేతనాల్లో భాగంగా విడుదలైన రూ.161కోట్ల రూపాయల నిధులను కెసిఆర్ ప్రభుత్వం దారి మళ్లించిందన్నారు. కేంద్రం ఆ నిధులను వెంటనే వాపస్ చేయాలని కోరడంతో అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు ఈ మహాధర్నా చేస్తూ తెలంగాణ సెంటిమెంట్‌ను రెచ్చగొట్టి లబ్ది పొందాలని యత్నిస్తుండటం శోచనీయం అన్నారు. రైతులపట్ల మొసలి కన్నీరు ఒలకపోస్తున్న టిఆర్‌ఎస్ ప్రభుత్వ వారికి ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. రుణమాఫీ ఎందుకు అమలు కావడం లేదు, రైతులందరికి ఉచితంగా ఎరువులు అందిస్తానన్న హామి ఏమైందన్నారు. కౌలు రౌతులకు రైతు బంధు ఎందుకు అమలు కావడం లేదన్నారు. యేటా వేలాది మంది రైతులు అకాల వర్షాలతో పంట నష్టపోతుంటే ఇంతవరకు నష్టపరిహారం ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎరువుల కొరత ఉండకూడదనే ఉద్దేశ్యంతో రూ.6000కోట్ల రూపాయలతో రామగుండంలో ఎరువుల ఫ్యాక్టరీని పునరుద్దరిస్తే ప్రధాని హాజరైన కార్యక్రమంలో పాల్గొనకుండా సిఎం కెసిఆర్ ముఖం చాటేసాం న్నారు. ఇప్పుడు కేంద్ర, రాష్ట్ర మధ్య సంబందాల గురించి మాట్లాడటం సిగ్గు చేటు అన్నారు. కేంద్రాన్ని బదనాం చేసేందుకు ఎన్ని ప్రయత్నాలు చేసినా జనంనమ్మేస్థితిలోలేరనే వాస్తవాన్ని బిఆర్‌ఎస్ నేతలు గ్రహించాలన్నారు.

## నగర ప్రజల మౌలిక సదుపాయాలకు పెద్దపీట

### మేయర్ గద్వాల విజయలక్ష్మి

### జిహెచ్‌ఎంసి పథకాల అధ్యయనానికి వచ్చిన ఢిల్లీ అసెంబ్లీ కమిటీ బృందం

**హైదరాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** జిహెచ్‌ఎంసి ఆధ్వర్యంలో వినూత్నంగా అమలు చేస్తున్న మౌలిక వసతులు, రవాణా, శానిటేషన్, సాలిడ్ వేస్ట్‌మేనేజ్‌మెంట్, సంక్షేమ పథకాలు, రెవెన్యూ,యుబిడి, చెరువుల నిర్వహణ తదితర అంశాలపై అధ్యయనం చేసేందుకు ఢిల్లీ మున్సిపల్ కార్పోరేషన్‌పై ఏర్పాటు చేసిన అసెంబ్లీ కమిటీ బృందం రెండు రోజుల పర్యటనకు హైదరాబాద్‌కు వచ్చారు. శుక్రవారం నగరంలో ఒక హోటల్‌లో జిహెచ్‌ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రజల మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేస్తూ ముందుకు పోతున్నామని అన్నారు. మంత్రి కెటిఆర్ మార్గదర్శకత్వంలో సిగ్నల్ రహిత రవాణా వ్యవస్థను మెరుగుపరిచేందుకు ఎస్‌ఆర్‌డిపి, సిఆర్‌ఎంపి ద్వారా రోడ్‌నెట్ వర్క్‌ను పెరుగుతున్న జనాభా, విస్తరణ నగర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని బడ్జెట్ రూపకల్పనచేస్తున్నామన్నారు. ఎస్ఆర్‌డిపి ద్వారా 48 పనులు చేపట్టగా 33 పనులు పూర్తయినట్లు, మిగిలనవి యుద్ధ ప్రాతిపదికనచేస్తున్నామన్నారు. సిఆర్‌ఎంసి ద్వారా 800 కిలోమీటర్ల మెయిన్ రోడ్డును సమర్థవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. కరోనా తరువాత అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నట్లు డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి వివరించారు. జిహెచ్‌ఎంసి చేపడుతున్న పలుకార్యక్రమాలను వివరించారు. ఢిల్లీలో మున్సిపల్ కార్పోరేషన్ ఏర్పాటు చేసిన అసెంబ్లీ క్షుటీ చైర్మన్‌గా సౌరభ్ భరద్వాజ ఆధ్వర్యంలో సభ్యులు అజేష్ యాదవ్, అఃలేష్ పాటి త్రిపాటి, అతిషీ, దినేష్ మహనీయం,కుల్దీప్‌కుమార్, సంజీవ్‌ఝా,చరణ్‌గోయల్, సోమ్ దత్తు, సెక్రటరీ స్టాఫ్ డిప్యూటీ సెక్రటరీ సునిల్ దత్‌శర్మ, రవీందర్‌కుమార్, సురేష్‌కుమార్, సిఈ విజయ్‌కుమార్ గుప్తా,ఎఈ మనోజ్‌కుమార్‌లు పాల్గొనగా, జిహెచ్‌ఎంసి ఈఎన్‌సి జియాఉద్దిన్, సిఈ దేవానందన్, ఈవిడిఎం విశ్వజిత్ కంపాటి, అదనపు కమిషనర్లు శృతి ఓజా, ప్రియాంక ఆలా, జయరాజ్ కెనడీ, కృష్ణ,అదనపు సిపి శ్రీనివాస్,హౌజింగ్ ఓఎస్‌డి సురేష్, సీనియర్ అధికారులు కోటేశ్వర్‌రావు, రాంబాబు, అబ్దుల్ వకీల్, శ్రీనివాస్‌రెడ్డి, భరత్‌లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వ్యవస్థలన్నింటినీ భ్రష్టు పట్టిస్తున్న కేంద్రం

- ప్రశ్నించే వారిని అణచివేస్తున్నారు.. ఇడి, సిబిఐలతో బెదరింపులు
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు



**హైదరాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలనలో ప్రభుత్వ వ్యవస్తలన్నింటినీ భ్రష్టు పట్టిస్తున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు విమర్శించారు. ప్రశ్నించేవారిని అణచివేయ డంతో పాటు.. ప్రతిపక్ష పార్టీల నాయకులు, వ్యాపారవేత్తలను ఈడీ, సీబీఐలతో బెదిరిస్తున్నారని మండి పడ్డారు. 8 యేళ్ల మోడీ పాలనలో ప్రజల కోసం ఒక్క మంచి పని చేయలేద న్నారు. శుక్రవారం ఆయన పార్టీ రాష్ట్ర కార్యాలయం ముగ్ధూమ్ భవన్‌లో మీడియాతో మాట్లా డారు. మీడియా సమావేశంలో జాతీయ కార్యదర్శి అజీజ్ పాష, జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు పశ్యపద్మ పాల్గొన్నారు. మోడీ రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం ఇస్తామన్న 2 లక్షల ఉద్యోగాల భర్తీ ఏమైందని కూనంనేని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసినట్టు నిరూపిస్తే చెప్పుతో కొట్టుకుంటాను అంటున్న బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకపోతే బండి సంజయ్ అదే పని చేస్తారా? అని ప్రశ్నించారు. రైతుల ఆదాయం 2020 నాటికి రెండు రెట్లు చేస్తామన్నారు అది ఏమైందన్నారు. నల్లడబ్బు ప్రతి మనిషికి రూ. 15 లక్షల అకౌంట్‌లో వేస్తామన్నారు కదా.. అది ఏమైందని ప్రశ్నించారు. 2022 నాటికి ఇల్లు లేని ప్రతి పేద వాడికి ఇల్లు ఇస్తామన్నారు.. అది ఎప్పటి వరకు పూర్తి చేస్తారని ప్రశ్నించారు. ఎమ్మెల్యేల కొనుగోలు అంశంలో కేంద్ర మంత్రి అమిత్‌షా పేరు కూడా వచ్చిందని.. అతని పేరును ఎఫ్ఐఆర్‌లో ఎందుకు చేర్చలేదన్నారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావల్సిన రూ. 35వేల కోట్ల బకాయిలు ఉన్నాయని.. ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. బీజేపీ వాళ్లకు పేర్లు మారుస్తామ నడం తప్ప మరో పని లేదన్నారు. ముందుకు అమిత్‌షా పేరు మార్చుకొమ్మని పేర్కొంటూ.. దేశంలో ఉన్న క్రిస్టియన్లు, ముస్లింల అందరి పేర్లు మారుస్తారా? అని కూనంనేని సాంబశివరావు ప్రశ్నించారు.

## ఈవెంట్స్ పాత పద్ధతిలోనే నిర్వహించాలి

### పోలీసు ఉద్యోగ నియామకాలపై సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

**హైదరాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పోలీసు ఉద్యోగాల భర్తీ కోసం నిర్వ హించే ఈవెంట్స్‌ను పాత పద్ధతిలోనే కొనసాగించాలని సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. పోలీస్ ఉద్యోగాల నియామక ప్రక్రియలో భాగంగా అభ్యర్థుల ఎత్తు, లాంగ్‌జంప్, షాట్‌ఫుట్, రన్నింగ్ అర్హత మీటర్లను పెంచడంతో చాలా మంది అభ్యరుథలు ఉద్యోగ అర్హతను కోల్పోతున్నారని.. అందువల్ల పాతపద్ధతిలోనే ఈవెంట్స్‌ను నిర్వ హించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం అభ్యర్థులకు వివిధ రకాల పరీక్షలు జరుగుతున్నాయని.. కానీ దేశంలో ఎక్కడా లేని విధంగా దేహదారుఢ్య పరీక్షకు 3.08 మీటర్లుగా ఉన్న లాంగ్‌జంప్ దూరాన్ని 4 మీటర్లకు పెంచారని అన్నారు. అలాగే 5.6 మీటర్లుగా ఉన్న షాట్‌ఫుట్‌ను 6 మీటర్లకు పెంచారని.. వీటితోపాటు 800 మీటర్లు ఉన్న రన్నింగ్‌ను కాస్త 1600 మీటర్లకు పెంచారని అన్నారు. ఇవి కాకుండా డిజిటల్ పద్ధతి ద్వారా ఎత్తు కొలవడంతో సాంకేతిక లోపం వల్ల చాలా మంది అభ్యర్థులు అర్హత కోల్పోతున్నారని తమ్మినేని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి పాత పద్ధతిలోనే లాంగ్‌జంప్, షాట్‌ఫుట్ ఈవెంటన్లను నిర్వహించాలని డిమాండ్ చేశారు. రన్నింగ్ అనంతరం రెండు గంటలు లేదా ఒక రోజు సమయం ఇచ్చి లాంగ్‌జంప్, షాట్‌ఫుట్ పరీక్షలను నిర్వహించాలన్నారు. పాత నోటిఫికేషన్‌లో పేర్కొన్న పోస్టులైన కమ్యూనికేషన్, ఫైర్‌మెన్, సివిల్ విభాగాల్లో బెస్ట్ ఆఫ్ టూ ఈవెంట్స్‌ను అమలు చేయాలన్నారు. ఎస్ఐ, కానిస్టేబుల్ పోస్టులకు సంబంధించి వేర్వేరుగా ఈవెంట్స్‌ను నిర్వహించాలన్నారు. లాంగ్‌జంప్‌లో ఆన్ ద లైన్ జంప్‌ను అనుమతించాలన్నారు. అలాగే ఎత్తు కొలవడానికి డిజిటల్ విధానం తీసేసి, పాత పద్ధతిలోనే మాన్యువల్‌గా అభ్యర్థుల ఎత్తు కొలతలు తీసుకోవాలని తమ్మినేని వీరభద్రం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**కైకాల సత్యనారాయణ మృతికి సంతాపం**

సినీనటుడు, మాజీ పార్లమెంటు సభ్యులు కైకాల సత్యనారాయణ(87) మృతి పట్ల సీపీఎం రాష్ట్ర కమిటీ సంతాపాన్ని తెలిపింది. వారి కుటుంబసభ్యులకు సానుభూతిని, ప్రగాఢ సంతాపాన్ని తెలుపుతున్నట్టు తమ్మినేని వీరభద్రం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## మహంకాళి పిఎస్ పరిధిలో బాలిక అదృశ్యం

### 10 బృందాలతో పోలీసుల గాలింపు ముమ్మరం



**హైదరాబాద్ (బేగంపేట), డిసెంబరు 23, ప్రభాతవార్త:** మహంకాళీ పోలీస్‌స్టేషన్ పరిధిలో బాలిక అదృశ్యం కలకలం రేపింది. ఈ సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. ఈ ఘటనపై బాలిక తల్లి ఫిర్యాదు మేరకు మహంకాళీ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసుల కథనం మేరకు.. ఓల్డ్‌బోయిగూడాకు చెందిన రేణుక తన ఇంటికి సమీపంలోని ఓ మెస్‌లో పనిచేస్తున్నది. శుక్రవారం రేణుక తన కుమార్తె(6)ను తల్లిగారింటి వద్ద వదలిపెట్టి పనికి వెళ్లింది. ఆ తరువాత బాలిక కనిపించడం లేదంటూ శుక్రవారం మధ్యాహ్నం మహంకాళీ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. అప్రమత్తమైన పోలీసులు ముందుగా సీసీటీవీలను పరిశీలించారు. సీసీ కెమెరాలో బాలిక రోజువారీ కూలీగా పని చేస్తున్న వ్యక్తి వెంట నడుచుకుంటూ వెళుతున్న దృశ్యాలు కనిపించాయి. బాలిక తనంతట తాను బయటకు వెళ్లిందా. లేక కూలీ బాలికను అపహరించుకుపోయాడా? అన్న సందేహాలు వ్యక్తమయ్యాయి. దీంతో పోలీసులు మరింత అప్రమత్తమై 2 బృందాలను ఏర్పాటుచేసి సీసీ కెమెరాలను పర్యవేక్షిస్తున్నారు. మరో 10 బృందాల (మొత్తం 50మంది)ను ఏర్పాటుచేసి బాలిక కోసం గాలింపు ముమ్మరం చేసారు. రైల్వేస్టేషన్లు, బస్టాండ్లు, ముఖ్యమైన రద్దీ కూడళ్లతోపాటు గాలింపు ముమ్మరం చేసారు. ఈ క్రమంలో పోలీసులు సీసీ కెమెరాల ఆధారంగా ఒకవైపు గాలింపు చేపడుతూనే మరో వైపు ప్రత్యేకబృందాల ద్వారా బాలిక ఆచూకీ కోసం గాలింపు చేస్తున్నారు. బాలిక తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించామని పోలీసులు తెలిపారు.

**సిద్దిపేటలో నిందితుని అరెస్ట్.. బాలిక క్షేమం**

మహంకాళీ పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం ఓల్డ్‌బోయిగూడాకు చెందిన రేణుక కుమార్తె (6)ను అదృశ్యం కేసును మహంకాళీ పోలీసులు ఆరున్నర గంటల్లో ఛేదించారు. బాలికను తీసుకెళ్లిన నిందితుడు రామును సిద్దిపేటలో అదుపులోకి తీసుకున్నారు. నగరం నుంచి బాలికను వెంటబెట్టుకుని వెళ్లిన నిందితుడిని తమ బృందం సిద్దిపేటలో అదుపులోకి తీసుకుందని, బాలికను క్షేమంగా తీసుకువచ్చి ఆమె తల్లికి అప్పగించనున్నట్లు మహంకాళీ ఇన్‌స్పెక్టర్ కావేటి శ్రీనివాసులు తెలియజేసారు.

## కల్లాలు వద్దన్న కేంద్రంపై కదం తొక్కిన బిఆర్‌ఎస్ శ్రేణులు

- కేంద్ర ప్రభుత్వం రూ.150 కోట్లు రికవరీ చేయడం అన్యాయం
- రాష్ట్రవ్యాప్తంగా బిఆర్‌ఎస్ శ్రేణులు, అన్నదాతల ధర్నాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 23:** మోడీ సర్కార్ రైతు వ్యతిరేక విధానాలను అనుసరిస్తోందని ఆరోపిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా అన్నదాతలు, బిఆర్ఎస్ శ్రేణులు కదం తొక్కారు. పంట కల్లాలకు ఉపయోగించిన ఉపాధి నిధులను వెనకి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వంపై కేంద్ర ఒత్తిడి చేయడం పట్ల శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. ఉపాధి నిధులతో పంట కల్లాలు నిర్మిస్తే తప్పేంటని నిలదీస్తున్నారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా రైతులు,పార్టీ శ్రేణులు ధర్నాకు దిగారు. అన్ని జిల్లా కేంద్రాల్లో నిరసనలు చేపట్టారు. రాష్ట్రంలోని రైతులు పండించిన వరి ధాన్యాన్ని ఆరబెట్టుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం నిబంధనల మేరకు కల్లాల నిర్మాణం చేపడితే... ఆ కల్లాల నిర్మాణాన్ని తప్పుపడుతూ రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.150 కోట్ల పది లక్షలు కేంద్ర ప్రభుత్వం రికవరీ చేయడం అన్యాయమని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైఎస్ చైర్మన్ బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు ధర్నాలో వినోద్‌కుమార్ మాట్లాడారు. రైతులు తమ వడ్లను ఆరబెట్టుకునేందుకు రైతుల కోసం కల్లాలను నిర్మిస్తే కేంద్ర ప్రభుత్వం అందుకు వెచ్చించిన డబ్బులను రాష్ట్ర ప్రభుత్వం నుంచి అన్యాయంగా రికవరీ చేసిందని, అందుకు నిరసనగా కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నాలను నిర్వహించామని వినోద్ తెలిపారు. ఉపాధి హామీ పథకం నిబంధనలో ఉన్న కమ్యూనిటీ స్టోరేజ్ నిబంధన మేరకు చట్ట ప్రకారం రైతు కలలను కల్లాలను రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిందని ఆయన పేర్కొన్నారు. రైతులకు అన్ని రకాలుగా అండగా రాష్ట్ర ప్రభుత్వం నిలుస్తోందని,అందులో భాగంగానే గ్రామాల్లో కల్లాలను నిర్మించామని తెలిపారు. రోడ్లపై వడ్లను ఆరబోయొద్దని,దీనివల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని,అందుకు ప్రత్యామ్నాయ మార్గాలను ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు ఆలోచించాలని ఇటీవల సుప్రీంకోర్టు ఆదేశించిందని,అయితే అంతకన్నా ముందే ముందు చూపుతో రాష్ట్ర ప్రభుత్వం కల్లాలను నిర్మించిందని ఆయన వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ పనితీరును అభినందించాల్సింది పోయి అందుకు భిన్నంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రం నుంచి అన్యాయంగా రూ.150 కోట్ల 10 లక్షలు రికవరీ చేసిందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ చర్యలను ప్రతి ఒక్కరూ ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి,ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్,స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న నిరంకుశ తీరును నిరసిస్తూ ఖమ్మం జిల్లా కేంద్రంలోని ధర్నాచౌక్‌లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు మహాధర్నా నిర్వహించారు. ఎమ్మెల్సీ తాతా మధు, జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్, ఎమ్మెల్యే రాములు నాయక్ నేతృత్వంలో జరుగుతున్న నిరసన కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సూర్యపేట పట్టణంలో జరిగిన మహాధర్నాలో ఎంపీ లింగయ్య యాదవ్,జెడ్పీ చైర్‌పర్సన్ దీపిక, ఎమ్మెల్యేలు గాదరి కిషోర్‌కుమార్,సైదిరెడ్డి,మల్లయ్య యాదవ్,జిల్లా గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్, మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమల్ల అన్నపూర్ణ,జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు రాజక్ తదితరులు పాల్గొన్నారు. యాదాద్రి భువనగిరిలో ప్రభుత్వ విప్ గొంగిడి సునిత,ఎమ్మెల్సీ కృష్ణారెడ్డి,ఆయిల్ ఫెడ్ చైర్మన్ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన మహాధర్నాలో పార్టీ నాయకులు,రైతులు భారీగా పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగిన మహాధర్నాలో ఎమ్మెల్యేలు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, రవీంద్ర నాయక్, భాస్కర్‌రావు,జెడ్పీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి, పార్టీ నాయకులు,కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు. నిజామాబాద్ ధర్నా చౌక్‌లో జరిగిన రైతు మహాధర్నాలో ఎమ్మెల్యేలు గణేశ్ గుప్తా,జీవన్‌రెడ్డి పాల్గొన్నారు. మెదక్ జిల్లా మహాధర్నాలో ఎమ్మెల్యేలు పద్మాదేవేందర్‌రెడ్డి,మదన్‌రెడ్డి,ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి,రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు సోములు,బిఆర్ఎస్ నాయకులు,రైతులు పాల్గొన్నారు.



మాజీ ప్రధాని పివి నరసింహారావు వర్ధంతి సందర్భంగా ఆయన సమాధి వద్ద నివాళులర్పిస్తున్న గవర్నర్ తమిళిసై

# పివికి భారతరత్న ఇవ్వాలి

## ఏ స్థాయికి ఎదిగినా ఒదిగి ఉండటం ఆయనకే సొంతం

## 18వ వర్ధంతి సందర్భంగా ఘాట్ వద్ద ప్రముఖుల నివాళి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 23:** భారత మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు 18వ వర్ధంతి సందర్భంగా నెక్లెస్ రోడ్‌లోని పీవీ ఘాట్‌లో ఆయన సమాధికి పలువురు నేతలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్సీలు వాణిదేవి, బుగ్గారపు దయానంద్, ప్రభుత్వ సలహాదారి డాక్టర్ కెవి రమణాచారి పాల్గొన్నారు. దేశానికి చేసిన సేవను గుర్తించి భారత మాజీ ప్రధాని పీవీ నర్సింహారావుకు భారతరత్న ఇవ్వాలని మంత్రి తలసాని కేంద్రాన్ని కోరారు. మాజీ ప్రధాని,తెలంగాణ ముద్దు బిడ్డ పీవీ నర్సింహారావు 18వ వర్ధంతికి రాష్ట్ర ప్రభుత్వం ఘనమైన నివాళులు అర్పిస్తుందని చెప్పారు. దేశ వ్యాప్తంగా వర్ధంతి కార్యక్రమాలు ఘనంగా జరిగాయని పేర్కొన్నారు. జననం,మరణం సాధారణమని, కానీ కొందరు మాత్రమే చరిత్రలో మిగిలిపోతారని కొనియాడారు. అందులో పీవీ మొదటి స్థానంలో ఉంటారని చెప్పారు. గ్రామీణ ప్రాంతంలో పుట్టి రైతు బిడ్డగా అంచంచెలుగా ఎదిగారన్నారు. ఏ స్థాయికి ఎదిగినా ఒదిగి ఉండటం ఆయనకే సొంతమని పీవీ సేవలను స్మరించుకున్నారు. దేశ ప్రధానిగా ఎన్నో రిఫార్మ్లు తీసుకొచ్చారని,పీవీ కృషితో దేశం పురోగతి చెంది ముందుకు వెళ్తోందని చెప్పారు. రాజకీయాల్లోకి వచ్చేవారు ఆయన చేసిన సేవ గురించి తెలుసుకోవాలని సూచించారు. ఈసారైనా పీవీకి భారతరత్న ఇవ్వాని ఆమె కేంద్రాన్ని డిమాండ్ చేశారు.

**అవినీతి మరకలేని నేత : బిజెపి నేత బూర నర్సయ్యగౌడ్**

దేశంలో పార్టీల కంటే, రాజకీయాల కంటే దేశం కోసం సేవ చేసిన గొప్ప వ్యక్తి పీవీ అని మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ కొనియాడారు. మాజీ ప్రధానికి బిజెపి తరపున ఘన నివాళులు అర్పించిన ఆయన దేశంకోసం సేవ చేసిన వారు నలుగురు మాత్రమే ఉన్నారని, వారే సర్దార్ వల్లభాయి పటేల్,వాజ్‌పేయి,పీవీ నరసింహారావు,నరేంద్రమోడీ అని చెప్పారు. ఆరాధ్యనాయకుడు పీవీ, దేశం కోసం,ధర్మం కోసం పనిచేసిన మహానుభావుడు అని కొనియాడారు.

# రాష్ట్రంలో కరోనా తాజా కేసులు-12

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబర్ 23:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. శుక్రవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 12 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,273 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 4765 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,82,27,185 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,37,116మంది కోలుకోగా (99.51శాతం) శుక్రవారం నలుగురు కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 46కు చేరింది.శుక్రవారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో ఆరుగురికి కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

## బండ్లగూడ, పోచారంలో రాజీవ్ స్వగృహ ప్లాట్ల

# వేలానికి మళ్లీ నోటిఫికేషన్

## జనవరి 18వ తేది చివరి తేది

**హైదరాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** రాజీవ్ స్వగృహ ప్లాట్ల వేలానికి హెచ్ఎండిఏ మరోసారి నోటిఫికేషన్ జారీచేసింది. ప్లాట్లకు టోకెన్ అడ్వాన్స్ చెల్లించేందుకు జనవరి 18 వరకు గడువు విధించింది. అయితే ఇటీవల హెచ్ఎండిఏ వేలం ద్వారా విక్రయించింది. పలు కారణాల దృష్ట్యా ప్లాట్లు అమ్ముడు పోలేదు. దీంతో మిగిలిపోయిన ప్లాట్ల వేలానికి హెచ్ఎండిఏ మరోసారి నోటిఫికేషన్ విడుదల చేసింది. టోకెన్ అడ్వాన్స్ చెల్లింపులకు సిద్ధంగా ఉన్న వారికి లాటరీ ద్వారా కేటాయింపులు చేయనున్నట్లు తెలిపింది. ప్లాట్లకు టోకెన్ అడ్వాన్స్ చెల్లించేందుకు జనవరి 18వ వరకు గడువు విధించింది. మరింత సమాచారం కోసం వెబ్‌సైట్ చూడవచ్చునని హెచ్ఎండిఏ పేర్కొంది. త్రీ బెడ్ రూంలకు రూ.3లక్షలు, టూ బెడ్ రూంలకు రూ.2లక్షలు, సింగిల్ బెడ్ రూంకు రూ.1లక్ష రూపాయలు టోకెన్ అడ్వాన్స్ చెల్లించాలిని పేర్కొంది. బండ్లగూడలో సింగిల్ బెడ్ రూంల 364 ఉండగా, సింగిల్ బెడ్ రూం ఇళ్లు సీనియర్ సిటిజన్స్ కోసం 43 ఉన్నాయి. పోచారంలో ట్రిబుల్ బెడ్ రూలు 16, డబుల్ బెడ్ రూం 570, సింగిల్ బెడ్ రూం ఇండ్లు 269 ఇండ్లు అలాట్‌మెంట్‌కు సిద్ధంగా ఉన్నాయని పేర్కొంది. ఎలా ఉన్నది అలానే ప్రాతిపదికగా ప్లాట్ల వేలం వేయనున్నారు. జనవరి 18వ తేది సాయంత్రం 5గంటల వరకు తుదిగడువుగా హెచ్ఎండిఏ అధికారులు తెలిపారు.

# యేటా పెరుగుతున్న నాబార్డు రుణ ప్రణాళిక

## 2022-23 కంటే రూ.19 వేల కోట్లు ఎక్కువ

## వ్యవసాయనికి అధిక ప్రాధాన్యత

## పంట రుణాల్లో 60 శాతం బుక్ అడ్జెస్ట్‌మెంట్లే

**హైదరాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** తెలంగాణలో నాబార్డు (జాతీయ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి బ్యాంకు) మంజూరు చేసే రుణ ప్రణాళిక లక్ష్యం వరుసగా ఐదేళ్ల నుండి పెంచుతూ వస్తోంది. ఇందులో ప్రధానంగా వ్యవసాయనికి పెద్ద పీట వేస్తూ అందుకు అనుగుణంగా రుణల పరిమితిని పెంచుతోంది. రాష్ట్రంలో పంటల సాగు పెరుగుతున్న నేపథ్యంలో అదే సమయంలో నాబార్డు వార్షిక ప్రణాళిక కూడా పెరుగుతోంది. వచ్చే 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను తెలంగాణలో మొత్తం వార్షిక రుణ ప్రణాళిక 1,85,326 కోట్ల రూపాయలుగా నిర్ణయించగా, 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి నాబార్డు 1,66,384 కోట్ల రూపాయలుగా ప్రతిపాదించింది. ఈ లెక్కన ప్రస్తుత ఆర్థిక సంవత్సరం కంటే 18,942 కోట్ల రూపాయలు అధికంగా 2023-24 వార్షిక ప్రణాళికను రూపొందించింది. అలాగే వ్యవసాయ, మార్కెట్ రంగానికి ఈ కొత్త వార్షిక ప్రణాళికలో 91,350 కోట్ల రూపాయలను కేటాయించింది. ఈ మొత్తంలో పంట రుణాల కింద 73,436 కోట్ల రూపాయలు, వ్యవసాయ పెట్టుబడి రుణాలు కింద 17,914 కోట్ల రూపాయలు ఉన్నాయి. ప్రస్తుతం అమల్లో ఉన్న 2022-23 సంవత్సరానికి 83,368 కోట్ల రూపాయలు లక్ష్యాన్ని కలిగి ఉంది. అంటే దీనికి కంటే కొత్త వార్షికన ప్రణాళికలో వ్యవసాయ రంగానికి 7,982 కోట్ల రూపాయలు అధికం. ఇక 2021-22 సంవత్సరంలో 1,35,780 కోట్ల రూపాయలతో రుణ ప్రణాళికను అమలు చేయగా, 2020-21 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణకు 1,14,578 కోట్లు కేటాయించగా, 2019-20 సంవత్సరంలో 1,01,378 కోట్ల రూపాయలతో నాబార్డు తెలంగాణకు రుణ ప్రణాళికను అమలు చేసింది. ఈ విధంగా ప్రతీ ఏటా నాబార్డు రుణాల లక్ష్యాన్ని పెంచుతూ వ్యవసాయ తదితర రంగాలకు ఆర్థిక సహకారాన్ని అందిస్తోంది. ప్రభుత్వ ప్రాధాన్యతలను దృష్టిలో ఉంచుకుని అందుకు అనుగుణంగా రుణ లక్ష్యాన్ని పెంచుతూ వస్తోంది. కాగా తెలంగాణలో బ్యాంకులు వ్యవహరిస్తునన తీరుతో పంట రుణాలు, లక్ష్యం చేరడం లేదనేది నాబార్డు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.

# విలక్షణ పాత్రల్లో రాణించిన కైకాల

## అటు పౌరాణికం, ఇటు సాంఘిక చిత్రాల్లో సాటిలేని నటునిగా ప్రఖ్యాతి

## మూడు తరాల హీరోలకు దీటుగా రాణించిన నటుడు





**హైదరాబాద్, ప్రభాతవార్త :** తెలుగు సినిమాను సుసంపన్నం చేసిన మరో నటుడు నింగికెగిసారు. ఎన్‌టిఆర్, ఎఎన్ఆర్ తరం నటుల్లో తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని నిలబెట్టుకున్న కైకాల సత్యనారాయణ ఇక లేరు. అయితే, భౌతికంగా దూరమైనా ఆయన నటించిన వందలాది సినిమాల ద్వారా సచిత్రంగా ఆయన ఎప్పటికీ ఉంటారు. ఆనాటి నుంచి నేటి తరం హీరోలతోనూ కలిసి నటించిన కైకాల..విలన్‌గా పేరు తెచ్చుకున్నా, నవరసాల్ని పండించిన నటసార్వభౌముడు. తాత, తండ్రి, మేనమామ, బాబాయ్, కొడుకు..అలా పలు రకాల పాత్రల్లో తెలుగు ప్రేక్షకుల్ని మెప్పించిన నటుడు. ఎన్‌టిఆర్, ఎఎన్ఆర్,కృష్ణ, శోభన్ బాబు, కృష్ణంరాజులాంటి ఆనాటి హీరోలతోనేగాక..ఆ తర్వాతి తరం హీరోలైన చిరంజీవి, బాలకృష్ణలాంటి హీరోలతోనూ విలన్‌గా నటించి మెప్పించారు. ఒక్కమాటలో చెప్పాలంటే ఆయన మూడుతరాల నటుడు..

కైకాల సత్యనారాయణ కృష్ణా జిల్లా కౌతారం గ్రామంలో 1935, జులై, 25న జన్మిం చారు. 1951 వరకు అమ్మమ్మ ఇంట్లో పెరిగారు. హైస్కూల్ చదువు గుడ్లవల్లేరులో, కాలేజీ చదువు గుడివాడలో జరిగింది. 1955లో బిఎ పట్టా పుచ్చుకున్నారు. చదువుకునే రోజుల్లోనే కైకాలకు నటన పట్ల ఆసక్తి ఉండేది. తన స్వగ్రామం కౌతారంలో స్నేహితులతో కలిసి తొలిసారి 1950లో 'ప్రేమలీలలు' అనే నాటకంలో విలన్ పాత్రలో నటించారు. అందులో తన నటనకు ప్రశంసలు రావడంతో 'ప్రభాకర నాట్యమండలి' పేరుతో సొంతంగా నాటక సంస్థను స్థాపించారు. ఆ సంస్థ ఆధ్వర్యంలో 'కులంలేని పిల్ల', 'బంగారు సంకెళ్లు', 'పల్లె పడుచుట', 'ఎన్‌జిఓ గుమస్తా' తదితర నాటకాల్ని ప్రదర్శించారు. కొంతకాలం రాజమండ్రిలో కలప వ్యాపారం కూడా చేశారు. స్నేహితుడు కెఎల్ ధర్ సలహాతో సినిమాల్లో అవకాశాల కోసం మద్రాస్ వెళ్లారు.

**వేషాల కోసం మద్రాస్‌లో..**

సినిమాల్లో నటించాలనే కోరికతో మద్రాస్ వెళ్లిన కైకాలకు వెంటనే అవకాశాలేమీ దక్కలేదు. 18 నెలలపాటు ఎల్‌వి ప్రసాద్, కెవి రెడ్డిలాంటి నిర్మాతలు, దర్శకుల చుట్టూ తిరిగారు. చివరకు దేవదాసు నిర్మాత డిఎల్ నారాయణ సిపాయి కూతుర్ను సినిమాలో అవకాశం ఇచ్చారు. అందులో సత్యనారాయణ హీరో కాగా, జమున హీరోయిన్. అయితే, ఆ సినిమా ఆశించిన విజయం సాధించలేదు. కైకాల రెండో చిత్రం సహస్ర శిరచ్ఛేద అపూర్వ చింతామణి(1960). ఆ తర్వాత హీరో పాత్రలు ఎవరూ ఇవ్వకపోవడంతో దర్శకుడు విఠలాచార్య సలహాపై శ్రీ కనకదుర్గ పూజా మహిమ్మ(1960)లో తొలిసారిగా విలన్ పాత్ర పోషించారు. ఆ చిత్రంలో మెయిన్ విలన్‌గా రాజనాల నటించారు. ఆ సమయంలోనే కైకాల వివాహం జరిగింది. దాంతో, చిన్నా,పెద్ద పాత్రలతో సంబంధం లేకుండా వచ్చిన అవకాశాన్నెల్లా వినియోగించుకోసాగారు.

**ఎన్‌టిఆర్‌కు డూప్‌గా..**

ఆనాటి అగ్ర హీరోయైన ఎన్‌టిఆర్ పోలికలు కొన్ని సత్యనారాయణకు ఉండటంతో ఆయనకు డూప్‌గా నటించే అవకాశం కల్పించారు. ఎన్‌టిఆర్ తొలి ద్విపాత్రాభినయ చిత్రం రాముడు, భీముడ్నుసహా మరో ఆరు చిత్రాల్లో ఎన్‌టిఆర్‌కు డూప్‌గా నటించారు. తన సినిమాల్లో తనకు డూప్‌గా నటిస్తున్న సత్యనారాయణకు ఇతర సినిమాల్లోనూ అవకాశాలు దక్కేలా ఎన్‌టిఆర్ ప్రోత్సహించారు. ఎన్‌టిఆర్ చొరవతోనే శ్రీకృష్ణావతార్ణం సినిమాలో సత్యనారాయణకు దుర్యోధనుడి పాత్ర దక్కింది.

**13 సినిమాల్లో హీరోగా..**

సిపాయి కూతుర్ను చిత్రంలో తొలిసారి హీరోగా నటించిన సత్యనారాయణ, ఆ తర్వాతే 'తాత, మనవడు' 'సంసారం సాగరం' 'ఈ కాలం దంపతులు', 'మా ఊరి గంగ', 'నా పేరే భగవాన్', 'జీవితమే ఒక నాటకం', 'తాయారమ్మ బంగారయ్య' లాంటి మొత్తం 13 సినిమాల్లో హీరోగా నటించారు.

**పౌరాణిక చిత్రాల్లో..**

ఎన్‌టిఆర్‌తోపాటు కైకాల పలు పౌరాణిక చిత్రాల్లో నటించి మెప్పించారు. 'శ్రీకృష్ణార్జున యుద్ధం'లో కర్ణుడిగా, 'నర్తనశాల'లో దుశ్శాసనుడిగా, 'శ్రీకృష్ణావతారం', 'కురుక్షేత్రం'లో సయోధనుడిగా, 'దానవీర శూరకర్ణ'లో భీముడిగా, 'సీతా కల్యాణం'లో రావణాసురుడిగా కైకాల నటన ప్రేక్షకులను ఎంతగానో అలరించింది.

**సాంఘిక చిత్రాల్లో..**

సాంఘిక చిత్రాల్లోనూ కైకాల విలన్‌గా మాత్రమేగాక పలు రకాల పాత్రల్ని పోషించారు. ఎన్‌టిఆర్ హీరోగా నటించిన 'అడవి రాముడు', 'వేటగాడు' సినిమాల్లో కైకాల విలన్ పాత్రలు పోషించారు. ఎన్‌టిఆర్‌తోనే కైకాల అత్యధిక సినిమాల్లో నటించారు. 101 సినిమాల్లో ఎన్‌టిఆర్‌తో కైకాల నటించారు. చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేశ్, నాగార్జునలాంటి హీరోలతోనూ కైకాల విలన్‌గా నటించారు. 'గూండా', 'గ్యాంగ్ లీడర్', 'సమరసింహారెడ్డి'లాంటి సినిమాల్లో కైకాల పోలీస్ అధికారిగా నటించారు. మొత్తమ్మీద కైకాల 800కుపైగా చిత్రాల్లో నటించారు. పలు కళా సంస్థలు కైకాలను సత్కరించాయి. కళాప్రపూర్ణ, నవరస నటసార్వభౌమలాంటి బిరుదులిచ్చాయి. పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం సత్యనారాయణకు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రఘుపతి వెంకయ్య అవార్డుతో సత్కరించింది. రాజకీయాల్లోనూ కైకాల తనదైన ముద్ర వేశారు. తెలుగుదేశం తరఫున 1996లో మచిలీపట్నం నుంచి లోక్‌సభకు కైకాల ఎన్నికయ్యారు.

# మార్గదర్శకాల మేరకే వడ్డీ రేటు అమలు చేయాలి

## రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశంలో ఆర్థిక మంత్రి హరీశ్‌రావు

## వ్యవసాయ రుణాలు కింద రూ. 41,956 కోట్లు పంపిణీ



**హైదరాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** రిజర్వ్ బ్యాంక్ మార్గదర్శ కాల మేరకే స్వయం సహాయక సంఘాల రుణాలకు వడ్డీ రేటు అమలు చేయాలని ఆర్థిక శాఖ మంత్రి టి హరీశ్‌రావు బ్యాంకర్లను ఆదేశించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించి, అధికంగా వసూలు చేసిన సొమ్మును వడ్డీతో సహా సంఘాలకు నెల రోజుల్లో చెల్లించాలని స్పష్టం చేశారు. శుక్రవారం జరిగిన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశంలో మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలు సకాలంలో పూర్తి స్థాయిలో వడ్డీలు చెల్లిస్తూ ఆదర్శంగా ఉన్నాయన్నారు. నింధన మేరకు 3 లక్షల రూపాయల లోపు రుణాలకు 7 శాతం, 3 లక్షల నుండి 5 లక్షల రూపాయల వరకూ 10 శాతం వడ్డీ వసూలు చేయాలనితెలిపారు. బ్యాంకుల ప్రాసెసింగ్ ఫీజు, ఇన్స్పెక్షన్, పోర్ట్ పోలియో, మెంటేయినెన్స్ వంటి సేవల పేరుతో 500 నుండి 5 వేల రూపాయల వరకూ చార్జీలు వసూలు చేస్తున్నారని చెప్పారు. మొబిలైజేషన్ తదితర సేవలను వివోలు నిర్వహిస్తున్నారని, కాబట్టి బ్యాంకర్లు వడ్డీలో కొంత భాగం వీవో, ఎంఎస్, జెడ్ఎస్‌లకు ఇవ్వాలని సూచించారు. అలాగే ఒకే బ్యాంకు బ్రాంచ్‌లలో వేర్వేరుగా రుణాలపై వడ్డీలు, ప్రాసెసింగ్ తదితర చార్జీలు తీసుకోవడం సరికాదని, వీటిపై పూర్తి రిపోర్టు ఇవ్వాలని ఆదేశించారు.

కాగా విద్య, వైద్యం, గృహ, వ్యవసాయ రంగాలకు రుణాలు ఎక్కువగా ఇవ్వాలన్నారు. డెయిరీ, ఫిషరీస్‌లకు రుణ దరాఖాస్తులు తిరస్కరించకుండా అర్హులకు రుణాలు మంజూరు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎస్ఎల్‌బిసి ప్రెసిడెంట్ అమిత్ జింగ్రాన్, కన్వీనర్ దేబశిష్‌మిత్రా, రిజర్వ్ బ్యాంక్ డిప్యూటీ జిఎం కేవస్ చక్రవర్తి, ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

ఇదిలా ఉండగా, తెలంగాణలో ప్రస్తుత 2022-23 ఆర్థికసంవత్సరంలో వ్యవసాయ రుణాల కింద బ్యాంకులు 41,956.47 కోట్ల రూపాయలను పంపిణీ చేశాయి. రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ వార్షిక ప్రణాళికలో ఇది 55.17 శాతంగా ఉంది. ఖరీఫ్ సీజనులో (వానాకాలం) లక్ష్యాల్లో 58.43 శాతం చొప్పున 23,793.15 కోట్ల రూపాయలు మాత్రమే పంట రుణాలుగా ఇచ్చాయి. హైదరాబాద్‌లో శుక్రవారం జరిగిన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశం జరిగింది.

ఈ సమావేశంలో వార్షిక ప్రణాళికకు సంబంధించి సెప్టెంబరు నెల వరకూ సాధించిన ప్రగతిని గూర్చి చర్చ జరిగింది. వాటి వివరాల ప్రకారం ప్రాధాన్యతా రంగాలకు ఈ 9 నెలల కాలనికిగాను లక్ష్యాల్లో 49.96 శాతం చొప్పున 84,143.12 కోట్ల రూపాయలను బ్యాంకులు విడుదల చేశాయి. స్వయం సహాయక సంఘాలకు మాత్రం వార్షిక లక్ష్యాల్లో 77.67 శాతం మేర 38,737.01 కోట్ల రూపాయలను పంపిణీ చేశాయి. ఇతర ప్రాధాన్యతా రంగాల విషంలో 22.47 శాతంగా 3,449.64 కోట్ల రూపాయలను మంజూరు చేశాయి. ఇక విద్యా రుణాల కింద 11.99 శాతం మేర 325.89 కోట్ల రూపాయలు, గృహ నిర్మాణానికి 14.97 శాతం 1,526 కోట్ల రూపాయలను బ్యాంకులు విడుదల చేశాయి.

# తెలుగులోనే మనం మాట్లాడుకుందాం

## మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

## విజయవాడలో తెలుగుసభ వేడుకలు ఆరంభం



ప్రపంచ తెలుగు మహాసభలలో ప్రసంగిస్తున్న మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు

**విజయవాడ,డిసెంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** సామాజిక జీవన వ్యవహారాల్లో తెలుగువారు కచ్చి తంగా తమ మాతృభాషలోనే మాట్లాడాలని భార తదేశ పూర్వపు ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంక య్యనాయుడు స్పష్టం చేసారు. పరాయి భాషలపై అవగాహన అభ్యసనం అవసర మేగాని, స్వభాషను మరువకూడదన్నారు.తెలుగు భాషా,సాహిత్య పరి రక్షణను రచయితలు కనీస బాధ్యతగ స్వీకరించా లన్నారు.భాషా పరిరక్షణను ప్రజా ఉద్యమంగా చేట్టాలన్నారు.నేటి తరానికి తెలుగుభాషా మాధు ర్యాన్ని అందించేందుకు నూతన మార్గాన్వేషణ జర గాలన్నారు.స్వభాషను రక్షించుకుందాం. స్వాభి మానం పెంచుకుందాం అనే నినాదంతో విజయ వాడ రాజరాజనరేంద్ర(పిబి సిద్ధార్థ) సభా ప్రాం గణంలో ప్రపంచ తెలుగు మహాసభలు ప్రారం భమయ్యాయి.ప్రపంచ తెలుగురచయితల సంఘం, కృష్ణాజిల్లా రచయితల సంఘం, తానా, ప్రపంచ సాహిత్యవేదిక, సిలికానంధ్ర, సిద్ధార్థ అకాడమిల ఆధ్వర్యంలో 5వ ప్రపంచ తెలుగురచయితల మహా సభలు రెండు రోజులపాటు జరుగుతు న్నాయి. తెలుగుభాషను కాపాడుకోవాల్సి న బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది.దేశ విదేశాలనుంచి ఈ సభలకు భారీగా రచయిత(త్రు)లు తరలివచ్చారు. ఉభయ తెలుగురాష్ట్రాలతో సహా వివిధరాష్ట్రాలతో పాటు అమెరికా,ఆస్ట్రేలియా,దుబాయ్,ఫ్రాన్స్,సింగపూర్, బోట్స్‌వానా సహా పలుదేశాల సాహితీ ప్రముఖులు, భాషాభిమానులు సుమారు 1500ల మంది ఈ సభలకు తరలివచ్చారు. ఇప్పటికి నాలుగుపర్యాయాలు ఈ మహాసభలు జరిగాయి. నాలుగేళ్ళకు ఒక సారి జరిగే ఈ సభల పరంప రంలో అయిదవ మహాసభను ఆదికవి నన్నయ్య తదితర తెలుగు భాషా సౌగంధికను తమ రచన లతో చిరంజీవత్వం కలిగించిన మహాభావులను స్మరించుకుంటూ,నివాళులర్పిస్తూ ఈ వేడుకలు ఆరంభమైనాయి. భారతదేశ పూర్వపు ఉపరాష్ట్రపతి డాక్టర్ ముప్పవరపు వెంకయ్యనా యుడు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. సభలో ఆయన ఈమని శివనాగిరెడ్డి రచించిన పుస్తకాన్ని ,సిలికానంధ్రవారి ఏకోటి మాటల కోట, రాజరాజ నరేంద్ర " గ్రంధాలను ఆవిష్కరిం చారు,ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ తెలుగువారు తమ భాషను మరిచి పోవడం మంచిది కాదన్నారు.మనం ఇంట్లో మాట్లా డుకునే సమయంలో ఇంగ్లీషు పిలుపులు,పదజాలం వినియోగించడం అంత సంస్కారంతో కూడిన అంశం కాదన్నారు. ఇంజినీరింగ్ కళాశాలల్లో మాతృభాషను వినియోగించే దిశలో అడుగులు వేస్తున్న ప్రధాని నరేంద్రమోడీ కృషిని ఆయన తన ప్రసంగంలో ప్రస్తావించారు. శ్వాస ఎంత ముఖ్యమో భాష కుడా అంతేనన్నారు.ఇది ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవా లన్నారు. మాతృభాష కళ్ళులాంటిది,పరభాష కళ్ళజోడు లాంటిదన్నారు.రాజకీయాల్లో భాగంగా కేంద్రస్థాయిలోకి వెళ్ళిన ప్పుడు హిందీ,ఆంగ్లంపై పట్టుసాధించనట్లు తెలి పారు.

# వైద్యం వికటించి బాలింత, శిశువు మృతి



ఆసుపత్రి ముందు ఆందోళన చేస్తున్న మృతురాలి బంధువులు

**కీసర, డిసెంబరు 23, ప్రభాతవార్త:** వైద్యం వికటించి బాలింతతోపాటు బిడ్డ మృతి చెందిందని మృతిరాలి బంధువులు ఆందోళన చేసిన సంఘటన శుక్రవారం మండల కేంద్రమైన కీసరలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కీసర గ్రామానికి చెందిన పూంద్రు శేఖర్ (28) యాదాద్రి జిల్లా బొమ్మలరామారం మండలం తూంకుంట గ్రామానికి చెందిన రాధిక (26)తో గత సంవత్సరం క్రితం వివాహం జరిగింది.కాగా రాధిర గర్బం దాల్చడంతో కీసరలోని నితిన్ ఆసుపత్రిలో గత కొన్ని నెలలుగా చికిత్స తీసుకుంది.ఈ నెల 16న కడుపులో నొప్పి ఉందని ఆసుపత్రికి రాగా డాక్టర్ వనజ ఇంజక్షన్ ఇచ్చింది. డాక్టర్ వనజ రాధికకు కొన్ని పరీక్షలు చేసుకుని రావాలని చెప్పింది.కాగా మరుసటి రోజు 17వ తేదీ రాధిక తన తల్లి దగ్గరికి వెళ్లింది. తల్లి ఇంటికి చేరుకున్న రాధికకు నొప్పులు ఎక్కువ కావడంతో భువనగిరిలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. పరిస్థితిని గమనించిన వైద్యులు వెంటనే నగరంలోని గాంధీ ఆసుపత్రికి తీసుకువెళ్లాలని సూచించారు.వెంటనే కుటుంబ సభ్యులు గాంధీ ఆసుపత్రికి తరలించగా వైద్యులు చికిత్స చేశారు. చికిత్సలో భాగంగా వైద్యులు కడుపులో బిడ్డ అప్పటికే మృతి చెందిదని ఆపరేషన్ చేసి బిడ్డను బయటికి తీశారు. కాగా గత ఐదు రోజుల నుండి చికిత్స పొందతున్న రాధిక మృతి చెందడంతో కుటుంబ సభ్యులు వైద్యురాలు వనజ ఇచ్చిన ఇంజక్షన్ వల్లనే మృతి చెందిందని నితిన్ ఆసుపత్రి ముందు ఆందోళన చేసి ఆసుపత్రి,మెడికల్ షాప్ అద్దాలను పాక్షికంగా పగులకొట్టారు. బాధితులి రాలి తరపున బంధువులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆందోళన చేయడంతో కిలో మీటర్ మేర రహదారి మొత్తం ట్రాఫిక్ జాం అయింది.

స్థానికులు 100 నంబరుకి డయల్ చేయగా వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు పరిస్థితిని చక్క దిద్దారు.కాగా మృతి చెందిన రాధిక బంధువులు నష్టపరిహారం డిమాండ్ చేయగా, స్థానిక ప్రజాప్రతినిధులు వైద్యురాలితో మాట్లాడి నష్టపరిహారం ఇప్పించారు. కాగా ఈ విషయమై కీసర పోలీసులను వివరణ అడుగగా తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

# అమెరికాలో మంచు బీభత్సం..

## 4వేలకుపైగా విమానాలు రద్దు

**వాషింగ్టన్, డిసెంబరు 23:** అమెరికాలో క్రిస్మస్ సీజన్‌లో అక్కడి ప్రజలు సెలవులు తీసుకుంటారు. సొంత నగరాలు, బంధువుల ఇళ్లకు వెళ్లేందుకు విమానాల్లో ప్రయాణిస్తుంటారు. కానీ భారీ హిమపాతం వారి ప్రయాణ ప్రణాళికలను నాశనం చేస్తోంది. కనీవినీ ఎరుగని రీతిలో మంచు కురుస్తుండడంతో విమానాలు రద్దవుతున్నాయి. సెలవులకు ముందు గురువారం అమెరికాలో భారీగా హిమపాతం నమోదైంది. ఉష్ణోగ్రతలు మైనస్ డిగ్రీలకు పడిపోయాయి. గడ్డకట్టే చలితో అమెరికన్లు గజాగజా వణికిపోతున్నారు. చికాగో, కాన్సాస్, డెన్వర్, మిన్నియాపొలిస్, బోస్టన్, నష్‌విలీ, లాస్‌ఏంజిలెస్, వాషింగ్టన్ డిసి, లాస్ వెగాస్, న్యూయార్క్, అట్లాంటా, డల్లాస్ నగరాల్లో భీభత్సంగా మంచు కురుస్తోంది. భారీ హిమపాతం, గడ్డకట్టే చలి కారణంగా అనేక విమానాలు రద్దవుతున్నాయి. దాదాపు 4వేలకుపైగా విమానాలు రద్దయ్యాయి.

# సంక్షేమ శాఖల్లో 581 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

## జనవరి 6 నుంచి దరఖాస్తుల స్వీకరణ

**హైదరాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) మరో ఉద్యోగ భర్తీ నోటిఫికేషన్‌ను జారీ చేసింది. వివిధ సంక్షేమ శాఖల్లో ఖాళీగా ఉన్న హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్, మాట్రన్, వార్డెన్, లేడీ సూపరింటెండెంట్ ఉద్యోగాల భర్తీ కోసం టీఎస్‌పీఎస్‌సీ నోటిఫికేషన్‌ను జారీ చేసింది. మొత్తం 581 పోస్టుల భర్తీ కోసం నోటిఫికేషన్ నంబర్ 25-2022ను టీఎస్‌పీఎస్‌సీ శుక్రవారం జారీ చేసింది. దరఖాస్తులను జనవరి 6 నుంచి 27 వరకు ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నట్టు కమిషన్ కార్యదర్శి అనితా రాజేంద్రన్ ప్రకటనలో పేర్కొన్నారు.

**పోస్టుల వివరాలు..**

హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గ్రేడ్-1 ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్- 05
హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గ్రేడ్-2 ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్- 106
హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గ్రేడ్-2 ఫిమేల్ ఎస్‌సీడీ డిపార్ట్‌మెంట్- 70
హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గ్రేడ్-2 మేల్ ఎస్‌సీడీ డిపార్ట్‌మెంట్- 228
హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గ్రేడ్-2 బీసీ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్- 140
వార్డెన్ గ్రేడ్-1 దివ్యాంగ అండ్ సీనియర్ సిటిజన్ వెల్ఫేర్- 05
మాట్రన్ గ్రేడ్-1 దివ్యాంగ అండ్ సీనియర్ సిటిజన్ వెల్ఫేర్- 03
వార్డెన్ గ్రేడ్-2 దివ్యాంగ అండ్ సీనియర్ సిటిజన్ వెల్ఫేర్- 03
మాట్రన్ గ్రేడ్-2 దివ్యాంగ అండ్ సీనియర్ సిటిజన్ వెల్ఫేర్- 02
లేడీ సూపరింటెండెంట్ చిల్డ్రన్ హోమ్ మహిళా శిశు సంక్షేమం- 19
మొత్తం 581

# వచ్చే ఏడేళ్లలో 100 మిలియన్ టన్నులకు బొగ్గు ఉత్పత్తి : సింగరేణి సిఎండి శ్రీధర్

**హైదరాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** వచ్చే ఏడేళ్ల నాటికి సింగరేణిలో 100 మిలియన్ టన్నుల మేర బొగ్గు ఉత్పత్తి జరుగుతుందని ఆ సంస్థ సిఎండి శ్రీధర్ తెలిపారు. మార్కెట్‌లో పోటీని తట్టుకుని వ్యాపార విస్తరణ చర్యలు చేపట్టామని చెప్పారు. హైదరాబాద్‌లో శుక్రవారం జరిగిన సంస్థ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతూ మరో ఐదేళ్లలో 10 కొత్త గనులు, 3 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిని అధిగమిస్తామన్నారు. దేశంలోనే సింగరేణి ఒక అగ్రగామి సంస్థగా నిలిచిందని తెలిపారు. ఈ ఏడాది 700 లక్షల టన్నుల బొగ్గును ఉత్పత్తి చేస్తున్నామని, తద్వారా 32 వేల కోట్ల రూపాయల లావాదేవీలు, 2 వేల కోట్ల రూపాయల మేర లాభాల దిశగా పురోగమిస్తున్నామని వెల్లడించారు.

# నేడు ట్యాంక్‌బండ్‌పై గం. 12-00 నుంచి 5-00 వరకు ఆంక్షలు

**హైదరాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో శనివారం మధ్యాహ్నం ట్యాంక్‌బండ్‌పై పెద్ద సంఖ్యలో సూపర్ లగ్జరీ బస్సుల ప్రారం భోత్సవం జరగనుంది. ఈ నేపథ్యంలో మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ట్యాంక్‌బండ్‌పై వాహనాల రాకపోకలను నిషేధించారు. ఈ సమయంలో ట్యాంక్‌బండ్ మీదుగా రాకపోకలు సాగించే వాహనాలను ఇతర మార్గాల గుండా మళ్లిస్తారు. ట్రాఫిక్ మళ్లింపు వివరాలు ఇలావున్నాయి. రాణీగంజ్ నుంచి ట్యాంక్‌బండ్ వైపు వచ్చే వాహనాలను కవాడిగూడ, డిబిఆర్ మిల్స్ వైపు మళ్లిస్తారు. లిబర్టీ నుంచి ట్యాంక్‌బండ్ వైపు వచ్చే వాహనాలను అంబేద్కర్ విగ్రహం నుంచి తెలుగుతల్లి, ఇక్బాల్ మినార్ వైపు మళ్లిస్తారు. తెలుగుతల్లి నుంచి ట్యాంక్ బండ్ వైపు వచ్చే వాహనాలను అంబేద్కర్ విగ్రహం నుంచి లిబర్టీ వైపు మళ్లిస్తారు. ముషీరాబాద్ నుంచి ఇంది రాపార్క్ మీదుగా ట్యాంక్‌బండ్ వైపు వచ్చే వాహనాలను ఇందిరా పార్క్ నుంచి కవాడిగూడ వైపు మళ్లిస్తారు. డిబిఆర్‌మిల్స్ నుంచి ట్యాంక్‌బండ్ వై పు వచ్చే వాహనాల ను కవాడిగూడ, బైబిల్ హౌస్‌వైపు మళ్లిస్తారు. ఇక్బాల్ మినార్ నుంచి ట్యాంక్‌బండ్ వైపు వచ్చే వాహనాలను తెలుగుతల్లి ఫ్లై ఓవర్ మీదుగా లోయర్ ట్యాంక్‌బండ్ వైపు మళ్లిస్తారు. అప్పర్ ట్యాంక్‌బండ్ మీదుగా రాకపోకలు సాగించే ఆర్టీసీ బస్సులు ఆంక్షల సమయంలో లోయర్ ట్యాంక్‌బండ్ మార్గాన్ని ఎంచు కోవాలని సిటీ ట్రాఫిక్ ఇం ఛార్జి చీఫ్ ఏ.ఆర్ శ్రీనివాస్ కోరారు. ఆంక్షల సమయంలో ఖైర తాబాద్ చౌరస్తా, అప్పర్ ట్యాంక్‌బండ్, అంబేద్కర్ చౌరస్తా, తెలుగుతల్లి జంక్షన్, లిబర్టీచౌరస్తాల వద్ద ట్రాఫిక్ ఇబ్బందులుండే అవకాశం వుండడంతో వాహనదారులు ఈ విషయంలో పోలీసుల సూచనలను పాటించాలి.

యమధర్మరాజు అంటే తెలుగుతెరకు సత్యనారాయణ మినహా మరొకరు గుర్తురారు. యమగోల చిత్రంతో ప్రారంభమైన ఈ పాత్ర జైత్రయాత్ర యముడికి మొగుడు, యమలీల, రాధామాధవ్, దరువు చిత్రాల దాకా సాగింది. ఉమ్మడి కుటుంబం, దేవుడు చేసిన మనుషులు, శారద చిత్రాలతో ఆయన ఇమేజ్ మారింది.. సాత్వికమైన పాత్రలకు కూడ సత్యనారాయణ బెస్ట్ ఆప్షన్ అయ్యారు. తాతమనవడు, సంసారం సాగరం, రామయ్యతండ్రి, జీవితమే ఒక నాటకరంగ, దేవుడే దిగివస్తే, సిరిసిరి మువ్వ, తాయారమ్మ బంగారయ్య , పార్వతీ పరమేశ్వరులు వంటి చిత్రాల్లో కీలకపాత్రలు పోషించి విలన్ ఇమేజ్ నుంచి బయటపడి కుటుంబ ప్రేక్షకులకు అభిమాన నటుడయ్యారు. చాణక్య చంద్ర గుప్తలో రాక్షస మంత్రిగా, నభూతో నభవిష్యత్ అన్నట్టు నటించిరు. నా పిలుపే ప్రభంజనం..లో సిఎం పాత్రలో విస్మయపరిచారు.. ఒకటా రెండా వందలాద చిత్రాల్లో వైవిధ్యమైన పాత్రలు పోషించి తెలుగుసినీ ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వేశారు.




తెలుగు సినిమా పుట్టిన నాలుగేళ్లకు ఆయన పుట్టారు తెలుగు సినిమాతో సమాంతరంగా ఎదిగారు. 1931లో తొలి తెలుగు టాకీ సినిమా భక్తప్రహ్లాద చిత్రం విడుదలైతే.. 195 జూలై 25న కైకాల సత్యనారా యణ జన్మించారు.. నటుడిగా షష్టిపూర్తి చేసుకున్నారు. 1959లో సిపాయి కూతురుచిత్రంలో నటిం చారు. ఆయన హీరోగా సినిమాకు పరిచయం అయినా, ఆ సినిమా నిరాశపర్చటంతో విలన్‌గా మారటా నికి తటపటాయించలేదు.. జానపద బ్రహ్మ విఠలాచార్య దర్శకత్వంలో వచ్చిన ఎన్నెన్నో జానపద చిత్రాల్లో కైకాల విలన్‌పాత్రలు పోషించారు. ఆ తర్వాత సాంఘిక చిత్రాల్లో కూడ విలన్ పాత్రల్లో నటించారు. సత్యనారాయణ నవ్వు పాపులర్ విలనీ ట్రేడ్ మార్క్‌గా ఇండస్ట్రీలో నిలిచిపోయింది..



# దివికేగిన 'నవరస నటనా సార్వభౌమ'

కైకాల సత్యనారాయణ(87) తెలుగు చిత్ర పరిశ్రమలో సీనియర్‌నటుడు.. భారత పార్లమెంట్ మాజీ సభ్యుడు.. అంతేకాదు 60 ఏళ్ల సినీ జీవితంలో 777 సినిమాల్లో నటించారు.. నటుడిగా ఆయన పౌరాణిక, సాంఘీక, చారిత్రక, జానపద పాత్రలు చేశారు. హాస్య, ప్రతినాయక, నాయక, భూమికలెన్నింటినో పోషించారు. ఆయన నటించిన వైవిధ్యమైన పాత్రలకు గుర్తుగా ఆయన 'నవరస నటనా సార్వభౌమ' అనే బిరుదు పొందారు.. తెలుగు సినీ పరిశ్రమలో ఎస్వీ రంగారావు తర్వాత అలాంటి వైవిధ్య భరితమైన పాత్రలు పోషించిన వారిలో సత్యనారాయణ ఒకరు. 1959లో సిపాయి కూతురు అనే చిత్రంతో కైకాల సినీరంగ ప్రవేశం చేశారు. ఆ తర్వాత ఎక్కువగా











పతినాయక పాత్రలు చేశారు.

**వ్యక్తిగత జీవితం :**

కృష్ణాజిల్లా గుడ్లవల్లేరు మండలం కౌతరం గ్రామంలో కైకాల సత్యనారాయణ 1935 జూలై 25న జన్మించారు. ఆయన తండ్రి కైకాల లక్ష్మీ నారాయణ. కైకాల ప్రాథమిక, ప్రాథమికోన్నత విద్యను గుడివాడ, విజయవాడలో పూర్తి చేసి, ది గుడివాడ కళాశాల (ఎఎన్ఆర్ కళాశాల) నుంచి పట్టభద్రుడయ్యారు. 1960 ఏప్రిల్ 10న నాగేశ్వరమ్మతో వివాహం జరిగింది.. ఆయనకు ఇద్దరు కూతుళ్లు, ఇద్దరు కొడుకులు ఉన్నారు.

**నాటక రంగ ప్రవేశం:**

కాలేజీ చదువు పూర్తయ్యాక నాటకాలపై ఆసక్తి పెరిగి.. మంచినటుడిగా ఎదగాలనే ఆయన ఆలోచనగా ఉండేది.. అంతేకాదు ఇంటర్ చదువుకునే రోజుల్లోనే పలు నాటక సంస్థల తరపున రాష్ట్రం మొత్తం తిరిగి పల్లె పడుచు, బంగారు సంకెళ్లు, ప్రేమ లీలలు, ఎవరు దొంగ , కులం లేని పల్ల వంటి నాటకాల్లో ప్రతినాయకుడిగా, కథ నాయకుడిగా రంగస్థలంపై మెప్పించారు. 1955లోనే డిగ్రీ పూర్తయిన ఉద్యోగం రాకపోవటంతో అప్పటి రాజమండ్రిలో ఆయన కుటుంబానికి కలప వ్యాపారం ఉండేది.. కొన్నాళ్లు అక్కడున్నారు. స్నేహితుడి సలహా మేరకు సినిమాల్లో వేషాల కోసం మద్రాసు వెళ్లి తన ప్రయత్నాలు చేశారు. మొట్టమొదటిసారిగా ప్రసాద్ ప్రొడక్షన్స్‌లో సహాయ కళా దర్శకుడిగా తన కెరీర్‌ను స్టార్ట్‌చేశారాయన.. బిఎ సుబ్బారావు సలహా మేరకు ప్రముఖ దర్శకుడు కెవి రెడ్డిని కైకాల కలిశారు.. కాగా మేకప్‌టెస్ట్, వాయిస్ టెస్ట్ స్క్రీన్ టెస్టులన్నీ చేసి కూడ అవకాశం కల్పించలేక పోయా రాయనకు.. అలా దొంగరాముడు చిత్రంలో ఆయనకు దక్కాల్సిన పాత్ర ఎఎన్నార్‌కు దక్కింది.

**సినీరంగ ప్రస్థానం ఎలా జరిగిందంటే..**

తన గంభీరమైన కాయంతో, కంచుకంఠంతో సినిమాల్లో వేషాల కోసం ఆయన మద్రాసు వెళ్లారు. అయితే ఆయన తొలిసారిగా గుర్తించింది డిఎల్ నారాయణ.. 1959లో నారాయణ 'సిపాయి కూతరు' అనే సినిమాలో సత్యనారాయణకు ఒక పాత్ర ఇచ్చారు.. ఆ చిత్రానికి చంగయ్య దర్శకత్వం వహించారు.. ఆ సినిమా బాక్సాఫీసు వద్ద బోల్తా కొట్టింది అయినప్పటికీ కైకాల సత్యనారాయణ ప్రతిభను అందరూ గుర్తించారు..అలా గుర్తించటానికి గల కారణం ..కైకాల రూపరేఖలు ఎన్టీఆర్‌ను పోలి ఉండటమే నట..ఎన్టీఆర్‌కు ఒక మంచి నకలు దొరికి నట్టయిం దని అందరూ అనుకున్నారు. ఈ విషయాన్ని అపుడే ఎన్టీఆర్ కూడ గమనించారట.. 1960 లో ఎన్టీఆర్ తన 'సహస్ర శిరచ్ఛేద అపూర్వ చింతామణి' లో కైకాలకు ఒక పాత్ర నిచ్చారు. ఈసినిమాకు ఎస్‌డి లాల్ దర్శకత్వం వహించారు. ఈ సినిమాలో కైకాల ఒక యువరాజు పాత్ర చేశారు.. ఇదిలా ఉండగా, సత్యనారాయణను ఒక ప్రతినాయకుడిగా చిత్రించవచ్చు అని కనిపెట్టింది అప్పట్లో బి. విఠలాచార్య.. ఇది సత్యనారాయణ సినిమా జీవితాన్నే మార్చేసింది.. విఠలాచార్య సత్యనారాయణచేత ప్రతినాయకుడిగా 'కనకదుర్గ పూజా మహిమ'లో వేషం వేయించారు.. ఆ పాత్రలో సత్యనారాయణ సరిగ్గా ఇమడటంతో , తర్వాతి సినిమాల్లో ఆయన విలన్‌గా స్థిరపడిపోయారు. ప్రతి నాయకుడిగా పలు సహాయ పాత్రలు కూడ చేశారా యన.. అది ఆయన సంపూర్ణ నటుడిని చేసింది.. తెలుగు చిత్ర పరిశ్రమకు సత్యనారాయణ రూపంలో విలక్షణ నటుడు దొరికినట్లయింది.. 'యమగోల', 'యమలీల' చిత్రాల్లో యముడిగా చేసి ఆబాలగోపాలాన్ని అలరించారు.. కృష్ణుడు, రాముడుగా ఎన్టీఆర్ఎలానో... యముడిగా సత్యనారాయణ అలా.. ఎస్వీ రంగారావు ధరించిన పాత్రలను చాలా వరకు సత్యనారాయణ పోషించారు.. పౌరాణికాల్లో రావణుడు, దుర్యోధనుడు, యముడు , ఘటోత్కచుడు..సాంఘీకాల్లో రౌడీ, కథానాయకుడు తండ్రిగా, కథానాయిక తండ్రిగా, తాత, మొదలైన పాత్రలు చేశారు. సత్యనారాయణ రమా ఫీలక్ష్మ ప్రొడక్షన్ అనే సంస్థను స్థాపించి 'ఇద్దరు దొంగలు', 'కొదమ సింహం', 'బంగారు కుటుంబం', 'ముద్దుల మొగుడు' సినిమాలు నిర్మించారు.

**నటనకు కొత్తభాష్యం చెప్పిన ధీరుడు కైకాల సత్యనారాయణ గంభీరమైన స్వరం, నవరస భరితమైన నటన ఆయన సొంతం.. చారిత్రక, సాంఘిక చలన చిత్రాల్లో తన మార్క్ శైలితో మెప్పించారు. ఏకంగా 777 సినిమాల్లో నటించి ఆబాలగోపాలాన్ని అలరించారు. సత్యనారాయణ ప్రతిభను అందరూ గుర్తించారు..అలా గుర్తించటానికి గల కారణం ..కైకాల రూపరేఖలు ఎన్టీఆర్‌ను పోలి ఉండటమే నట..ఎన్టీఆర్‌కు ఒక మంచి నకలు దొరికి నట్టయిందని అందరూ అనుకున్నారు. ఈ విషయాన్ని అపుడే ఎన్టీఆర్ కూడ గమనించారట..**

**రాజకీయ జీవితం:**

1996లో కైకాల అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ప్రవేశించారు. మచిలీపట్నం పార్లమెంట్ నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగాపోటీచేసి 11వ లోక్‌సభ సభ్యునిగా ఎన్నికయ్యారు.

**'కైకాల' నటనలోమరపు రాని చిత్రాలు**

సిపాయి కూతురు (1959), లవకుశ (1963), పాండవ వనవాసం (1965), పరమానందయ్య శిష్యుల కథ (1966), ప్రేమనగర్( 1971), తాతా మనవడు (1973), నిప్పులాంటి మనిషి (1974)–షేర్‌ఖాన్, జీవన జ్యోతి (1975), సిరిసిరి మువ్వ(1976), సెక్రటరీ (1976), చక్రధారి (1977), దానవీర శూర కర్ణ (1977)– భీముడు, యమగోల (1977)– యముడు, శుభలేఖ (1982)– అంకెల ఆదిశేషయ్య, శ్రుతిలయలు (1987)– వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు, రుద్రవీణ (1988), నారీనారీ నడుమ మురారి (1990)– జానకి రామయ్య, సూత్రధారులు (1990) –జైలర్, గ్యాంగ్ లీడర్ (1991) –జైలర్, భైరవ ద్వీపం (1994), ముద్దుల ప్రియుడు (1994), యమలీల (1994)– ఘటోత్కచుడు, సాహస వీరుడు– సాగర కన్య (1996), సూర్య వంశం (1998), శుభాకాంక్షలు (1998), సమరసింహారెడ్డి (1999), మురారి (2001), అరుంధతి (2009), నరసింహుడు (2005) వంటివి ఉన్నాయి.

**'కైకాల'ను వరించిన గుర్తింపులు, బహుమతులు :**


ఫిల్మ్‌ఫేర్ అవార్డులు –జీవితకాల సాఫల్య పురస్కారం (2017), నంది అవార్డులు: ఉత్తమ చిత్రం బంగారు కుటుంబం (1994), రఘుపతి వెంకయ్య పురస్కారం –(2011)

**ఇతర గౌరవాలు:**

ఎన్టీఆర్ విజ్ఞాన్ ట్రస్టు పురస్కారం, అనంతపురం లో 'నటశేఖర', గుడివాడ పురపాలక సంఘం వేదికపై 'నట శేఖర', కావలి సాంస్కృతిక సంఘంచే 'కళా ప్రపూర్ణ', ప్రముఖ సాంస్కృతిక సంఘం, అనేక మంది పెద్దలు, పురజనుల సమక్షంలో 'నవరస నటనా సార్వభౌమ'. ఇప్పటి వరకు ఆయన నటించిన చిత్రాలు 777 ఉన్నాయి. వీటిలో 28 పౌరాణిక చిత్రాలు, 51 జానపద చిత్రాలు, 9 చారిత్రక చిత్రాలు ఉన్నాయి. కైకాల తన కెరీర్‌లో 200 మంది దర్శకులతో పనిచేశారు.. ఆయన చేసిన సినిమాల్లో సుమారు 223 చిత్రాలు 100రోజులు ఆడాయి.. అదేవిధంగా 59 సినిమాలు అర్ధశత దినోత్సవాలు జరుపుకు న్నాయి. 10 సినిమాలు శతదినోత్సవాలు జరుపుకున్నాయి. అంతేకాకుండా మరో 10చిత్రాలు ఒక ఏడాదిపాటు అంతకంటే ఎక్కువ రోజులు థియే టర్లలో ఆడాయి..

**వెంటాడిన అనారోగ్యం:** కొంతకాలంగా కైకాల అనారోగ్యం తో బాధపడుతూ తన 87వ ఏట హైదరాబాదలోని ఆయన స్వగృహంలో శుక్రవారం కన్నుమూశారు.

**సత్యనారాయణను ఒక ప్రతినాయకుడిగా చిత్రించవచ్చు అని కనిపెట్టింది అప్పట్లో బి. విఠలాచార్య.. ఇది సత్యనారాయణ సినిమా జీవితాన్నే మార్చేసింది..**



**తను నటించిన ప్రతి పాత్రా తన సొంత బిడ్డలాగే భావించి వాటికి ప్రాణ ప్రతిష్ఠ చేసిన కైకాల.తన జీవితాన్ని సినిమాకే అంకితం చేశారు. తెలుగు సినిమా బ్రతికున్నంతకాలం కైకాల చేసిన పాత్రలు వెండితెరపై సజీవంగా ఉంటాయనేది నగ్నసత్యమే అవుతుంది.**

కె.సురేష్‌బాబు

# హిట్ అవ్వాలని కోరుకుంటున్నా

## 'మణిశంకర్'ఆడియో లాంచ్‌లో మురళీమోహన్

శివ కంఠమనేని, సంజన గల్రాని, ప్రియా హెగ్డే, చాణక్య ప్రధానపాత్రలోనటిస్తున్న చిత్రం మణిశంకర్. డబ్బు చుట్టూ తిరిగే ఒక ఆసక్తికరమైన కథ కథనాలతో యాక్షన్ ఎలిమెంట్స్‌తో ఒక డిఫరెంట్ మూవీగా తెరకెక్కింది.. ఈచిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వ బాధ్యతలను జివికె నిర్వహించారు.. లైట్ హౌస్ సినీ క్రియేషన్స్ పతాకంపై కెఎస్.శంకర్‌రావు, ఆచార్య శ్రీనివాసరావు, ఎంఫణిభూషణ్ సంయుక్తంగా నిర్మించారు.. ఇప్పటికేఈ మూవీ నుండి విడుదలైన






ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన వచ్చింది.. తాజాగా ఆడియో లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ప్రముఖ నటీనటులు మురళీమోహన్, ప్రముఖ నిర్మాత సి.కల్యాణ్, నటులు అశోక్ కుమార్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు.. ఈసందర్భంగా మణిశంకర్ బిగ్ ఆడియో సిడిని విఐపి ప్రైమ్ సిఇఒ సతీష్‌రెడ్డి ఆవిష్కరిం చారు.. మురళీమోహన్ మాట్లాడుతూ, మణిశంకర్ సినిమా విజయవంతం కావాలని కోరుకుంటున్నానని అన్నారు. శివ కంఠమనేని హీరోగా, నిర్మాతగా వస్తుండటం గర్వంగా ఉందన్నారు. ప్రముఖ నిర్మాత సి.కల్యాణ్, హీరో శివ కంఠమనేని, డైరెక్టర్ జి.వెంకట్ కృష్ణణ్, సంజన గల్రానీ, సినిమాటోగ్రాఫర్ జే.ప్రభాకర్ రెడ్డి, సంగీత దర్శకుడు ఎంఎల్ రాజ తదితరులు ప్రసంగించారు.

# 'దీర్ఘాయుష్మాన్‌భవ' 'కైకాల'కు అంకితం

## మేకర్స్ ప్రకటన

నవరస నటనాసార్వభౌమ కైకాల సత్యనారాయణ మరణం పట్ల ఆయన చివరిగా నటించిన దీర్ఘాయు ష్మాన్‌భవ చిత్రం యూనిట్ సంతాపం తెలిపింది. దాదాపు 60 ఏళ్లపాటు చారిత్రక, సాంఘిక చలన చిత్రాల్లో తనదైన శైలిలో మెప్పించిన ప్రేక్షకుల మనస్సులో చెరగని ముద్ర వేసిన కైకాల నటించిన చివరి చిత్రం దీర్ఘాయుష్మాన్‌భవ టారస్ సినీ కార్స్, త్రిపుర క్రియేషన్స్ బ్యానర్లపై బొగ్గరం వెంకట శ్రీనివాస్, వంకాయలపాటి మురళీకృష్ణ నిరిమంచిన ఈచిత్రానికి పూర్ణానంద్ దర్శకత్వం వహించారు. కార్తీక్ రాజు మిస్తి చక్రవర్తి జంటగా నటించిన ఈచిత్రంలో కైకాల యుముడి పాత్ర పోషించారు..ఇవాళ కైకాలగారు మనమధ్యలేకపోవటం బాధాకరం అని అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నా మన్నారు.. మా చిత్రాన్ని కైకాల గారికి అంకితం చేస్తున్నామని తెలిపారు.

# 'దాస్ కా ధమ్కీ' ఫస్ట్ సింగిల్



డైనమిక్ హీరో విశ్వక్‌సేన్ తన తొలి పాన్‌ఇండియా చిత్రం 'దాస్ కా ధమ్కీ'.. టైటిల్ రోల్ పోషిస్తుండటంతో పాటు దర్శకత్వం వహిస్తున్నారు. డిఫరెంట్ షేడ్స్ ఉన్న పాత్రలో విశ్వక్‌సేన్ కన్పించిన ఈచిత్రం ట్రైలర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది.. ప్రస్తుతం ప్రమోషన్స్ జోరుగా సాగుతున్నాయి.. ఫస్ట్‌సింగిల్ ఆల్మోస్ట్ పడిపోయిందే పిల్ల.. లిరికల్ వీడియోకు భారీ స్పందన వచ్చింది.. తాజాగా వీడియో సాంగ్‌ను విడుదల చేయటం ద్వారా మేకర్స్ ఫుల్ ఫీస్ట్‌ను అందిం చారు.. విదేశాల్లో ఈపాటను చిత్రీకరించారు. విశ్వక్‌సేన్, నివేదా పేతురాజ్ జంట బాగుంది.. వన్మయే క్రియేషన్స్, విశ్వక్‌సేన్ సినిమాస్ బ్యానర్లపై కరాటేరాజు నిర్మిస్తున్నారు. తెలుగు, తమిళ, మలయాళ,హిందీ భాషల్లో విడుదల కానుంది.. వచ్చే ఏడాది ఫిబ్రవరి 17న ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకులముందుకు రాబోతోంది.

# 'కొరమీను' ట్రైలర్ రిలీజ్

విజయవాడలో నేరస్తులకు సింహ స్వప్నంగా ఉండే ఐపిఎస్ ఆఫీసర్ మీసాల రాజు ఆలియాస్ సీతారామరాజు విశాఖపట్నం సిటీకి ట్రాన్స్‌ఫర్ అయ్యారు అనే డైలాగ్‌తో కొరమీను ట్రైలర్ ఆరంభం అవుతుది.. ఈ డైలాగ్ వచ్చే సమయంలో మీసాల రాజుగా యాక్టర్ శత్రు ఇంట్రడక్షన్ ఇచ్చారు. విశాఖకు వచ్చిన మీసాల రాజుకి మీసాలుండవు.. అదే పోలీసు డిపార్ట్‌మెంట్‌లో హాట్ టాపిక్‌అవుతుంది.. సీతారామరాజుకి అది పెద్ద సమస్యగా మారుతుంది. మరోవైపు విశాఖలో జాలరిపేటలో డ్రగ్స్‌కు సంబంధించిన గొడవ జరుగుతుంటుంది.. ఆ కేసుని మీసాల రాజు టేకప్ చేస్తారు.. మరోవైపు జాలరి పేటలో ఉండే డాన్ కరుణ ఆ ప్రాంతాన్ని తన గుప్పిట్లో పెట్టుకుని ఉంటాడు.. ఈ పాత్రలో హరీష్ ఉత్తమన్ కన్పించారు.. అలాంటి కరుణాకి రైట్ హ్యాండ్: కోటి. పాత్రను మన కథానాయకుడు ఆనంద్ రవి పోషించారు.. కరుణకి , కోటికి ఓ చిన్న గొడవ , కోటి మీనాక్షి ప్రేమికులు కోటి ప్రేమ విషయం నచ్చని కరుణ అతనికి వారం రోజులు టైమ్ ఇచ్చి జాలరిపేటను విడిచి పోవాలని కండిషన్ పెడతాడు..కాగా ఆనంద్ రవి హీరోగా నటిస్తున్న కొరమీను చిత్రాన్ని మ్యాంగో మాస్ మీడియా సమర్పణలో ఫుల్‌బాటిల్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై శ్రీపతి కర్రి దర్శకత్వంలో పెళ్లకూరు సమస్యరెడ్డి నిర్మిస్తున్నారు. ఈమూవీ ఈనెల 31న విడుదల కానుంది.. ఇప్పటికే విడుదలైన పాటలు,టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. ఇపుడు తాజాగా ట్రైలర్‌ను విడుదల చేశారు. విడుదలైన ట్రైలర్ సినిమాపై క్యూరియాసిటీని పెంచింది.. గంగ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై మహేశ్వర్‌రెడ్డి తెలుగు రాష్ట్రాల్లో డిసెంబర్ 31న గ్రాండ్‌గా రిలీజ్ చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు.





చిత్రంలో... నిలుచున్న వారు: నిధి అగర్వాల్, అమితా బుల్లా, శ్యామలా సుభాషిణి, లలిత, గీత దసిత; ముందు వరుసలో... మధులిత, ప్రార్థనారెడ్డి, రాధికారెడ్డి

# ఈ అమ్మల స్పర్శ పసికందులకు తోడుగా..

అనాథ చిన్నారుల, ప్రత్యేక అవసరాల పిల్లల వెతలను చూసి వారి మనసు కరిగిపోయింది.. ఆ పసి కందులకు తోడుగా నిలబడాలనుకున్నారు. అమ్మలా ఆత్మీయ స్పర్శని అందిస్తూ.. వారి ఆరోగ్య పరిరక్షణ కోసం.. అలుపెరగని కృషి చేస్తోన్న హైదరాబాదుకు చెందిన ఎనిమిది మంది స్నేహితురాళ్ల సేవా పయనమిది. ఆ విషయాలను తెలుసుకుందాం.

పాపాయికి అమ్మ పొత్తిళ్లలో ఉంటే ఎంత హాయి. వెచ్చగా తల్లిపాలు తాగుతుంటే.. ఎంత భద్రంగా ఉంటుంది. అందరికీ ఆ అదృష్టం ఉండదు. ఈ ఊహే మమ్మల్ని అనాథ చిన్నారుల సేవకు పురికొల్పింది. మొదట.. దుస్తులూ, డబ్బాలూ, బొమ్మలు ఇవ్వాలని అనుకున్నాం. ఇందుకు లిండే ఫోర్డ్ అనే అమెరికన్ స్నేహితురాలి చొరవే కారణం. ఉండేది హైదరాబాదులోనే, ఇక్కడే ఓ ఎన్జీవోకి వెళ్లి మేం సేకరించినవి ఇచ్చాం. ఇప్పుడే అక్కడ పిల్లల ఆరోగ్య పరిస్థితి, చూసుకోవడానికి ఉన్న పరిమిత సిబ్బంది.. ఇతరత్రా ఇబ్బందులనూ గమనించాం. ముఖ్యంగా.. నెలలు నిండని, తక్కువ బరువుతో పుట్టిన పిల్లలకు తల్లిప్రేమ ఎంత అవసరమో తెలుసుకున్నాం. అది మొదలు.. వారానికి 2,3 సార్లు వెళ్లి వారితో గడపాలనే నిర్ణయానికి వచ్చాం. ఆ సమయంలోనే ఓ చిన్నారికి అత్యవసర శస్త్రచికిత్స విషయం మా దృష్టికి వచ్చింది లిండే.. ఆ బాధ్యత తీసుకుంది. సర్జరీ తేది దగ్గర పడ్డాక.. తను అనుకోకుండా స్వదేశానికి వెళ్తూ ఆ బాధ్యతను నాకప్పగించింది తెలిపారు అందులో ఒకరు రాధిక. అప్పుడే (2014లో) 'అడ్వొకేట్స్ ఫర్ బేబీస్ ఇన్ క్రైసిస్ (ఏబిసి)' స్వచ్ఛంద సంస్థనని నమోదు చేయించాం. అనాథపిల్లలకు ప్రేమతో పాటు మంచి ఆరోగ్యాన్నీ ఇవ్వాలను కున్నాం.

**స్పర్శ, శ్రద్ధ కీలకం...** మేం దత్తత తీసుకున్న ఆశ్రమాల్లో ఆరునెల్లకోసారి వైద్యపరీక్షలు, ఆరోగ్య సమస్యలున్న వారికి చికిత్సలు చేయిస్తున్నాం. మేమందించే స్పర్శ, శ్రద్ధ వారిని చురుగ్గా మారుస్తున్నాయి. ఆహారం, డైపర్లు, దుప్పట్లు, మందులూ వంటివి ఇస్తూనే.. వారానికి రెండు మూడు సార్లు వెళ్లి పిల్లలతో గడపడం మొదలుపెట్టాం. ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లల కోసం సిబ్బందిని నియమించాం. వారినికోసారి పిల్లల వైద్యులూ సందర్శిస్తారు. దీర్ఘకాలిక ఐసియూ కేసులూ, ఖరీదైన టీకాలూ.. వంటివన్నీ మేం చూసుకుంటున్నాం. డెర్మటాలజీ, డెంటల్ క్యాంపులూ ఏర్పాటు చేస్తున్నాం. పదేళ్ల క్రితం ఒక దాంతో మొదలుపెట్టిన ఈ సేవలు ఎనిమిది ఆశ్రమాలకు విస్తరించాయి.

**కళ్లు చెమరుస్తాయి....** మేం దత్తత తీసుకున్న ఆశ్రమాల్లో ఆరునెల్లకోసారి వైద్యపరీక్షలు, ఆరోగ్య సమస్యలున్న వారికి చికిత్సలు చేయిస్తున్నాం. మేమందించే స్పర్శ, శ్రద్ధ వారిని చురుగ్గా మారుస్తున్నాయి. ఆహారం, డైపర్లు, దుప్పట్లు, మందులూ వంటివి ఇస్తూనే.. వారానికి రెండు మూడు సార్లు వెళ్లి పిల్లలతో గడపడం మొదలు పెట్టాం. ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లల కోసం సిబ్బందిని నియమించాం. వారినికోసారి పిల్లల వైద్యులూ సందర్శిస్తారు. దీర్ఘకాలిక ఐసియూ కేసులూ, ఖరీదైన టీకాలూ.. వంటివన్నీ మేం చూసుకుంటున్నాం. డెర్మటాలజీ, డెంటల్ క్యాంపులూ ఏర్పాటు చేస్తున్నాం. పదేళ్ల క్రితం ఒక దాంతో మొదలుపెట్టిన ఈ సేవలు ఎనిమిది ఆశ్రమాలకు విస్తరించాయి.

**కళ్లు చెమరుస్తాయి...** బాధ్యతలు పెరిగే కొద్దీ మేమూ విభాగాల్ని ఏర్పాటు చేసుకున్నాం. పిల్లలతో సమయం గడిపే కడ్లింగ్ గ్రూపు ఒకటి.. ఆరోగ్య సంరక్షణ బృందం మరొకటి. కొందరిని నెలల తరబడి ఆసుపత్రుల్లోనే ఉంచాలి. చికిత్స ఎంత ముఖ్యమో అనంతర సంరక్షణా అంతే అవసరం. అందుకే పూర్తి కోలుకునే వరకూ ఆసుపత్రుల్లోనే ఉంచుతాం. వారికోసం ప్రత్యేకంగా ఆయాలను నియమిస్తాం. ఒక్కో చిన్నారిదీ ఒక్కో రకమైన కేసు. ఓ పాపకి అత్యవసరంగా గుండె ఆపరేషన్ చేయాల్సి వచ్చింది. అప్పుడు తను చాలా బలహీనంగా ఉంది సర్జరీకి సిద్ధం చేయడానికే నెల పడితే.. తర్వాత కోలుకోవడానికి రెండు నెలలు పట్టింది. రూ.లక్షల్లో ఖర్చయ్యింది. ఇప్పుడు తను చక్కగా ఉంది. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ కలిపి సుమారు 350 మంది పసిపిల్లలకు వైద్య సాయం అందించగలిగాం. వీటన్నింటికీ డబ్బులో అంటారా? మొదట్లో సొంతంగా సమకూర్చుకునే వాళ్లం. ఇప్పుడు కొంత సిఎస్ఆర్ ఫండ్స్ అందుతున్నాయి. ముఖ్యంగా యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్.. మాకోసం నిధుల్ని అందిస్తుంది. బ్లూ డెలిజియన్, శ్రీరామ్ లైఫ్ సంస్థలు మొదటి ఎనిమిది మంది బోర్డు మెంబర్లం కలిసి పని చేస్తున్నాం. ఆరోగ్యంగా, సంతోషంగా తిరుగుతున్న పిల్లలను చూస్తోంటే మా కష్టాన్ని మర్చిపోతుంటాం. ❑

# 9వ పాశురం



**తూమణిమాడత్తుశుత్తుమ్ విళక్కెరియ**
**తూపమ్ కమళ త్తుయిలణై మేల్ కణ్ వళరుమ్**
**మామాన్మగళే! మణిక్కదవమ్ తాళ్ తిఱవాయ్**
**మామీర్! అవళై యెళుప్పీరో, ఉన్మగళ్ దాన్,**
**ఊమైయో? అన్ఱి చ్చెవిడో, అనన్దలో?**
**ఏమ ప్పెరున్దుయిల్ మన్దిరప్పట్టాళో?**
**మామాయన్ మాదవన్ వైగున్దన్ ఎన్ఱెన్ఱు**
**నామమ్ పలవుమ్ నవిన్ఱేలో రెమ్బావాయ్॥**

**తొమ్మిదవపాట**

**మణుల మించిన మణుల**
**మణులెన్నో పొదిగిన**
**మణిమయంబైనట్టి మంటపాన**
**సాంబ్రాణి ధూపాలు మాణిక్యదీపాలు**

## తిరుప్పావై

**మరి మరీ వెలిగేటి మందిరానా**
**హంసతల్పముపైన పవళించియున్నట్టి**
**మామకూతురలెమ్మ! తలుపు తీయగరమ్మ**
**మూగదో, చెవిటిదో, మంత్రించి ఉన్నదో**
**పరమాత్మ తలపుల, పలుకలేకున్నదో**
**దేవాది దేవుని వైకుంఠవాసుని**
**శ్రీలక్ష్మిపతిని, శ్రీరంగనాథుని**
**శతసహస్రనామాలు పాడి ప్రార్థిస్తాము**
**అత్తనీ కూతురిని తట్టిలేపమా!**

**భావం:** భవనము మంచి మణులతో నిర్మింపబడినది. ప్రకాశవంతమైన దీపములు, అగరుధూపముల పరిమళము, అన్ని సమయములలో నిదురించుటకు అనువైన పడక. దానిపై నిదురించుచున్నది. కృష్ణుని మేనమామ కూతురైన ఓ గోపిక. ఆ గది తలుపులు మణులతో నిర్మించబడినవి. వెలుపలి గోపికలు లోపలి గోపికను గొళ్లెము తీయమని కోరుతున్నారు. ఆమె తల్లిని "నీ కూతురు మూగదా? చెవిటిదా? రోగి ష్టిదా? గాఢనిదుర వచ్చునట్లు మంత్రం వేశారా?" అడుగుతున్నారు. మహామా యావి అయిన కృష్ణుణ్ణి ఓ వైకుంఠవాసా, 'మాధవా' అని కీర్తించి, ఆ గోపికను లేపమని కోరుతున్నారు. **ఫలం:** భక్తి కలుగుతుంది. ❑





# ముడికుట్టు సొగసులు

కాలంతో పాటే ఫ్యాషన్లూ పరుగెడుతూ ఉంటాయి. ఒకప్పుడు బంగారం, వెండి, ప్లాటినం వంటి నగలే ట్రెండ్. ఎంత ఖరీదైన నగ వేసుకుంటే అంత క్రేజ్. కానీ, ఇప్పటి తరానికి దాని రేటుతో పనిలేదు. వైవిధ్యంగా కనిపించాలి. ట్రెండీగా ఉండాలి అంటూ ఆ తరహా నగలవైపే మొగ్గు చూపుతున్నారు. అలా నిన్న మొన్నటి వరకూ సిల్కుదారాల గాజులు అలరిస్తే.. వాటి స్థానంలో ఇప్పుడు ముడికుట్టు ఎంబ్రాయిడరీతో చూడముచ్చటైన డిజైన్లు అల్లుకుని మెప్పిస్తున్నాయి. వీటిని దుస్తులకు మ్యాచింగ్‌గానూ ఎంచుకోవచ్చు. బాగున్నాయి కదూ.









# ఒంటరిగా ఉంటున్నారా..

తోటి పిల్లలతో ఆడుతూ ఉల్లాసంగా గడపాల్సిన సమయంలోనూ కొందరు ఒంటరిగా ఉంటారు. కారణమడిగితే చికాకు పడతారు. కొంతసేపటికి వారే మామూలు అవుతార్లే అని వదిలిపెట్టకూడదంటున్నారు నిపుణులు. స్కూల్‌లో, స్నేహితులతో గొడవ పడ్డారేమో కనుక్కోవాలి. అనునయంగా మాట్లాడుతూ సమాచారాన్ని రాబట్టగలగాలి. సరైన సమాధానం చెప్పకపోతే ఆ విషయాన్ని కాసేపు వదిలేసి వేరే వాటి గురించి మాట్లాడాలి. ఒంటరిగా, ఖాళీగా కూర్చోనివ్వకుండా వారికిష్టమైన ఏదోక పని చెప్పి చేయమనాలి. అప్పుడు వారి బాధ/కోపం తగ్గుముఖం పడుతుంది. తర్వాత వారే మెల్లగా నోరు విప్పుతారు.



**కారణం...** చిన్నపిల్లలకేం సమస్యలుంటాయని తేలిగ్గా తీసుకోవద్దు. వారి ప్రతి కదలిక వెనుక ఏదో ఒక విషయం దాగి ఉంటుంది. చిన్నారులతో ఎంత ఎక్కువగా మాట్లాడతే అంతగా వారి హృదయాన్ని చదవగలం. తమ సమస్యను చెప్పినప్పుడు అది పెద్దవాళ్లకు చిన్నగానే కనిపించొచ్చు. అయితే పిల్లలస్థాయికి అది పెద్దది కావొచ్చు.వారి భావోద్వేగాలకు వలువనివ్వాలి. అదే స్థాయిలో ఆలోచించి పరిష్కారం చెప్పినట్లుగా ఉంటేనే వారికి తృప్తి. అప్పుడే వారి ఆందోళన, ఒత్తిడి దూరమవుతాయి.

**స్పష్టత..** చిన్నారుల ఆలోచనా విధానంలో ఎంత స్పష్టత ఉందో గుర్తించాలి. సమస్యను చెప్పనివ్వాలి. పిల్లల ముందు కాకుండా, వీలైనప్పుడు ఉపాధ్యాయులతో మాట్లాడాలి. పిల్లలెలా నడుచుకుంటున్నారన్నది వారి కోణం నుంచీ తెలుసుకుంటేనే అన్ని వైపుల నుంచి వాళ్ల మనసు అర్థమవుతుంది. స్కూల్‌లో ఎటువంటి వాతావరణాన్ని కల్పిస్తున్నారో గుర్తించాలి. అక్కడ పిల్లల ప్రవర్తనెలా ఉందో తెలుసుకోవాలి. ఆ ప్రభావమూ పిల్లలనై పడే ప్రమాదం ఉంది.

**భరోసా...** తమ బాధ, వేదనను చెబితే పెద్ద వాళ్లు సానుకూలంగా తీసుకొని పరిష్కారం చెబుతారనే భరోసా పిల్లలకు దొరకాలి. తప్పు చేసినప్పుడు దండించినా, స్నేహితులుగానే మెలగాలి. అప్పుడు వారికి అమ్మ బడి లేదా నాన్న సాన్నిధ్యం భరోసాగా ఉంటుంది. అది సమస్యలను ఎదుర్కొనే ధైర్యాన్నిస్తుంది. మచి అలవాట్లు నేర్పాలి. ఇతరులు మాట్లాడే విధానాన్ని బట్టి వారినెలా అర్థం చేసుకోవాలో శిక్షణనివ్వాలి. దీనికి ఇంట్లో చిన్నచిన్న డిబేట్స్ ఏర్పాటు చేసి సరదాగా వారికి తెలియకుండానే నేర్ప డానికి ప్రయత్నిస్తే చాలు. వారికంటూ బలమైన వ్యక్తిత్వం ఏర్పడుతుంది. చిన్న చిన్న సమస్యలను భయపడటం మానేస్తారు. ❑

## ఆరోగ్య భాగ్యం

# వేస్ట్‌నైల్ ఫీవర్



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

వెస్ట్‌నైల్ వైరస్ వల్ల రెండు రకాల క్లినికల్ కండ్రోమ్స్ ఏర్పడతాయని చెప్పవచ్చు.
1. వేస్ట్‌నైల్ ఫీవర్,
2. వెస్ట్‌పనైల్ ఎన్‌సెఫలైటిస్/మెనింజైటిస్


**వ్యాధి లక్షణాలు :** 1. మైల్‌కాస్ : ప్రతి 5 మందిలో ఒకరికి ఈ కింది వ్యాధి లక్షణాలు కల్లుగతాయి. చలి, జ్వరం, తలనొప్పి, వళ్లునొప్పులు, వికారం, వాంతులు, విరేచనాలు లింఫ్ గ్రంధులు వాపు, 33% మందిలో ఛీతీ, కడుపుపై 5-12 రోజుల మధ్య రాష్, నీటి పొక్కులు, దురదలు వంటి ఫ్లూ జ్వరం లక్షణాలు కన్పిస్తాయి. **సివియర్ కోస్:** ప్రతి 150 మందిలో ఒకరికి తీవ్రమైన వ్యాధి లక్షణాలు కన్పిస్తాయి. మెడ పట్టేయడం, డిజ్జీనెస్, సరిగా మాట్లాడలేకపోవడం, కోమా, వణుకు, ఫిట్స్, కన్‌ఫ్యూజన్, కండరాల వీక్‌నెస్, చెమటలు ఎక్కువగా పట్టడం, తిమ్మిర్లు, చూపులో తేడా, ఆకలి లేకపోవడం. పక్షవాతం వంటి లక్షణాలుంటాయి. వీక్‌నెస్ తేలికగా అలసిపోవడం. పక్షవాతం వంటి లక్షణాలుంటాయి. వీక్‌నెస్ తేలికగా అలసిపోవడం, వికారం, ఆకలి లేకపోవడం మాత్రం కొన్ని వారాలు నెలలుంటాయి. కొందరిలో వైరస్ లోడ్స్, బ్రెయిన్, స్పైనల్ ఫ్లూయిడ్, రక్తంలో వైరస్ అలాగే ఉండిపోతుంది. దీనివల్ల వెస్ట్‌నైల్ వైరస్ ఫీవర్ వచ్చిన ఒక సంవత్సరం తర్వాత నీరసం, తలనొప్పి, జాయింట్ పెయిన్స్, మెంటల్ బ్యాలెన్స్ లేకపోవడం, హార్మోన్ల ఇంబాలెన్స్, సగం మందిలో తరచు అనారోగ్యాలు పోషకాహారలోపం, రక్తహీనత వుంటుంది. నల్గురిలో ఒకరికి డిప్రెషన్, 5 మందిలో ఒకరికి వణుకు, నరాల వ్యాధులుంటాయి. **వ్యాప్తి :** రక్త మార్పిడి, అవయవాల మార్పిడి, తల్లి నుండి బిడ్డకు గర్భధారణ సమయంలో, డెలీ వరీ, బాలింత సమయంలో, ఇంట్రా యూటిరైన్ ఎక్స్‌పోజర్ వల్ల, లేబరేటరీస్‌లో రక్తం ద్వారా వ్యాపిస్తుంది. రిస్క్ ఫ్యాక్టర్స్ : స్త్రీల కన్నా పురుషుల్లో ఎక్కువ. 60 సంవత్సరాలు పైబడ్డా వారిలో, క్రానిక్ డిసీజెస్‌తో బాధపడేవారిలో, కేన్సర్, డయాబెటిస్ బి.పి. కిడ్నీ వ్యాధులున్నవారు. రైతులు, బిల్డింగ్ వర్కర్స్, కూలీలు పెయింటర్స్, సమ్మర్ క్యాంప్ వర్కర్స్‌లో ఎక్కువ? **కాంప్లికేషన్స్ :** మెనింజైటిస్క్ష, ఎన్‌సెఫలైటిస్, కోమా, పక్షవాతం, నరాల వ్యాధులు, పార్కిన్‌సన్ డిసీజ్ మరణం వంటి కాంప్లికేషన్స్ ఏర్పడతాయి. **ప్రివెన్షన్ :** దోమలు వృద్ధి చెందకుండా ఇల్లు, పరిసరాలు శుభ్రంగా అంచుకోవాలి. దోమలు కుట్టకుండా మస్కిటోరిపెల్లంట్స్, నెట్ మెష్‌లు ఉపయోగించాలి. నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. పాతటైర్లు, బకేట్స్-ప్లాస్టిక్ కప్స్, సిమ్మింగ్ ఫూల్స్ శుభ్రపర్చాలి. వ్యాధిగ్రస్తమైన పక్షుల్ని, చనిపోయిన పక్షుల్ని, జంతువుల్ని పాతి పెట్టడడం లేదా కాల్చివేయడం చేయాలి. వీటిని కాకులు, కుక్కలు తినడం, దోమలు వాటిని కుట్టి మనుష్యుల్ని కుట్టడం వ్యాధి వస్తుంది కాబట్టి వ్యాధి వ్యాప్తిని ఆరిపెట్టాలి. జూలు, పౌల్ట్రీలు, జంతుశాలలు శుభ్రంగా ఉంచాలి. డైరక్ట్‌గా వైరస్ ఒకరి నుండి మరొకరికి కాదు. దీనికి వాక్సిన్, ట్రీట్‌మెంట్ లేదు. ఎలీసా, స్క్రీనింగ్ టెస్ట్స్, ఎమ్ఆర్ఐ, సిటి స్కానింగ్ సెల్ కల్చర్, ఐజిజి ఆంటీబాడీ టెస్ట్‌ల ద్వారా వ్యాధిని గుర్తించి వ్యాధి లక్షణాల్ని బట్టి చికిత్స అందించాల్సి ఉంటుంది. దీనికి ముందు జాగ్రత్తలు, నివారణ ఒకటే మార్గం. ❑



# బరువు తగ్గించే తామర గింజలు

అధిక క్యాలరీలున్న జింక్‌ఫుడ్స్ తీసుకోవడం వల్లనే ప్రపంచంలో 70 శాతం మంది అధిక బరువుతో బాధపడుతున్నారని అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో తక్కువ క్యాలరీలున్న మఖానాను డైట్‌లో చేర్చుకోవడం వల్ల అధిక బరువును సులభంగా తగ్గించుకోవచ్చు. వీటిలోని ప్రొటీన్ బరువు తగ్గించడంలో సహపడితే.. ఫైబర్ ఎక్కువ సేపు ఆకలి వేయకుండా చేస్తుంది. దీంతో పాటు మఖానాతో పలు ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. అవేంటంటే..

ప్రయోజనాలెన్నో... 1. మఖానాలో ప్రొటీన్లు, ఫైబర్‌తో పాటు క్యాల్షియం, ఐరన్ సమృద్ధిగా ఉంటాయి. ఇవి పలు అనారోగ్య సమస్యల నుంచి రక్షణ కలిగిస్తాయి.




2. ఇందులోని మెగ్నీషియం నరాల పనితీరును మెరుగుపరుస్తుంది. 3. తామర గింజల్లో యాంటీ ఆక్సిడెంట్లు, ఫ్లేవనాయిడ్లు, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు అధికంగా ఉంటాయి. ఇవి గుండె జబ్బులు, క్యాన్సర్, డయాబెటిస్, ఆర్థరైటిస్ సమస్యలను నిరోధిస్తాయి. 4. గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉన్న ఈ గింజలు రక్తంలో చక్కెర స్థాయులను నియంత్రిస్తాయి. కాబట్టి మధుమేహ బాధితులకు ఇది మంచి ఆహారం.
5. కీళ్ల సమస్యలతో పాటు దంత సమస్యలతో బాధపడేవారు ఈ గింజలను ఎక్కువగా తీసుకోవాలి. వీటిలోని క్యాల్షియం, మెగ్నీషియం ఐరన్ గర్భిణులకు ఎంతో సహకరిస్తాయి. వారిలో రక్తహీనత సమస్య రాకుండా చేస్తాయి.
6. మఖానాలో సోడియం తక్కువ, పొటాషియం, మెగ్నీషియం ఎక్కువ మోతాదులో ఉంటాయి. బిపి ఉన్నావారు వీటిని ఆహారంలో చేర్చుకోవడం వల్ల రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. 7. ముఖానాలోని ఫైబర్ మలబద్ధకం నుంచి ఉపశమనం కలిగిస్తుంది.
8.కేవలం ఆరోగ్యాన్నే కాదు.. ముఖానాతో చర్మ సౌందర్యాన్ని కూడా మెరుగుపరచుకోవచ్చు. వీటిని రెగ్యులర్‌గా తీసుకోవడం వల్ల మొటిమలు, ముడతలు రాకుండా ఉంటాయి.

**ఎలా తీసుకోవాలి? ...** తామర గింజలను పచ్చిగానే ఉపయోగించవచ్చు. అదేవిధంగా వేయించి లేదా ఉడకబెట్టి సూప్స్, సలాడ్లు, వివిధ కూరల్లో వినియోగిచంఉకవచ్చు. చాలా మంది వీటిని కాల్చుకుని స్నాక్స్‌గా తీసుకోవడానికి కూడా ఇష్టపడతారు. అయితే వీటిని వేయించే బదులు పచ్చిగా లేదా ఉడకబెట్టి తీసుకోవడం ద్వారా ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. అయితే అలర్జీలు, గ్యాస్ట్రిక్ సమస్యలు, కడుపు ఉబ్బరం సమస్యలతో బాధపడే వారు వీటికి దూరంగా ఉండడం మేలు. ❑



17 చుక్కలు
7 వరుసలు
ఇటు అటు వదిలి
7 వరకు





ఎన్. శాంతికుమారి
సరూర్‌నగర్
హైదరాబాద్

## చెలి చిట్కా

కళ్ల కింద నలుపుపోవాలంటే గులాబీ నీళ్లలో నలుపు దనాన్ని తగ్గించే గుణాలున్నాయి. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు చర్మపు కణాలను గట్టిగా ఉంచడమే కాక, చర్మానికి నిగారింపునూ ఇస్తాయి. అందుకే రోజూ గులాబీ నీళ్ల కళ్ల చుట్టూ రాస్తూ ఉండాలి. ఇలా రోజుకు రెండుసార్లు చేస్తే సరిపోతుంది. ❑



## ముగ్గులకు ఆహ్వానం

మా చిరునామా: ఎడిటర్, వార్త (చెలిడెస్క్),
396, డిబిఆర్ మిల్స్‌రోడ్,
లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్- 500080.
మెయిల్: cheli@vaartha.com

ఆట

## రెండోటెస్టు తొలి ఇన్నింగ్స్..

# 314 పరుగులకే భారత్ ఆలౌట్!



**ఢాకా:** బంగ్లాదేశ్‌తో జరుగుతున్న రెండో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 314 పరుగులకు ఆలౌట్ అయింది. వికెట్‌నష్టపోకుండా 19 పరుగులతో రెండోరోజు ఆటను ప్రారంభించిన టీమిండియాను బంగ్లా స్పిన్నర్ తైజుల్ ఇస్లామ్ దెబ్బతీసాడు. వరుస ఓవర్లలో కెఎల్‌రాహుల్‌పది, శుభమన్‌గిల్ 20లను ఎల్బీగా పెవిలియన్ పంపించాడు. దీనితో భారత్ 38 పరుగులకే ఓపెనర్ల వికెట్లు కోల్పోయింది. ఈదశలో ఛతేశ్వర్‌పుజారా 55 బంతుల్లో 24, కోహ్లీ 73 బంతుల్లో 24,టీమిండియాను ఆదుకునే యత్నంచేసారు. కానీ పుజారాను తైజుల్ ఔట్‌చేయడంతో టీమిండియా లంచ్‌సమయానికి మూడువికెట్లనష్టానికి 86 పరుగులేచేసింది. ఓర్పుతో ఆడిన విరాట్‌కోహ్లిని టస్కిన్ అహ్మద్ ఔట్‌చేయడంతోభారత్ 94 పరుగులకే నాలుగువికెట్లునష్టపోయింది. ఈదశలో రిషబ్‌పంత్ 105 బంతుల్లో 93 పరుగులుచేసాడు. శ్రేయస్ అయ్యర్ 105 బంతుల్లో 87 పరుగులుచేసి టీమిండియాను ఆదుకున్నారు. వీరిద్దరూ ఐదో వికెట్‌కు 159 పరుగులుజోడించారు. దూకుడుగా ఆడినపంత్ సెంచరీచేస్తాడనుకున్నారు. కానీ మెహదీ హాసన్‌బౌలింగ్‌లో 93 పరుగులవద్ద ఔట్ అయి పతకం చేజార్చుకున్నాడు. శ్రేయస్ అయ్యర్‌సైతం 87 పరుగులకే వెనుదిరిగాడు.

చివరిలో అశ్విన్ 12, ఉమేష్‌యాదవ్14, ఉనద్కత్ 14 పర్వాలేదనిపించడంతో భారత్ 314 పరుగులకు ఆలౌట్ అయింది. బంగ్లా స్పిన్నర్లు తైజుల్ ఇస్లామ్, షకీల్ అల్‌హాసన్‌లకు తలోనాలుగు వికెట్లు దక్కాయి. చివరిసెషన్‌లో ఆరుఓవర్లు బ్యాటింగ్‌చేసిన బంగ్లా వికెట్‌నష్టపోకుండా ఏడు పరుగులుచేసింది. తొలి ఇన్నింగ్స్‌లో టీమిండియాకు కీలకమైన 87 పరుగుల ఆధిక్యం లభించింది. ఢాకా టెస్టు తొలిరోజు బంగ్లాదేశ్ 227 పరుగులకు ఆలౌట్ అయిన సంగతి తెలిసిందే. మోమినుల్ 84 పరుగులతో బంగ్లాతరపున టాప్ స్కోరర్‌గానిలిచాడు. బారత బౌలర్లలో ఉమేష్‌యాదవ్, అశ్విన్‌లకు తలో నాలుగు వికెట్లు లభించగా 12 ఏళ్ల తర్వాతటెస్టుల్లోకి రీ ఎంట్రీ ఇచ్చిన జయదేవ్ ఉనద్కత్ రెండు వికెట్లు తీసాడు.

## ముగ్గురు ఆల్‌రౌండర్లకు

# రూ.52.25కోట్లు

## ఐపిఎల్ వేలంలో ఆల్‌రౌండర్లదే హవా



**కొచ్చి:** ఐపిఎల్ 2023 వేలంలో ఆల్‌రౌండ ర్లకు కాసులు కురిసాయి. రెండో సెట్‌లో ఆల్‌రౌండర్లు వేలానికిరాగా వారిని దక్కిం చుకోడంకోసం ఫ్రాంచైజీలె పోటీపడ్డాయి. దీనితో ఐపిఎల్ వేలంలో రికార్డులుబ్రేకన అయ్యాయి. తమవద్ద పర్స్ తక్కువగా ఉన్నా కామెరాన్‌గ్రీన్, బెన్‌స్టోక్స్‌లను సాధించేందుకు ముంబై ఇండియన్స్, చెన్నై సూపర్‌కింగ్స్ వెనుకంజవేయలేదు. ఇంగ్లండ్‌కప్ గెలుపులో కీలకంగా ఉన్న శామ్‌కర్రన్ 18.5 కోట్లతో పంజాబ్‌కింగ్స్ కు వెళ్లాడు. ఆకాసేపటికే ఆసీస్‌బ్యాటర్ కామెరాన్ గ్రీన్‌ను 17.5 కోట్లకు ముంబై ఇండియన్స్ కొనుగోలుచేసింది. టి20 ప్రపంచకప్‌కుముందు భారత్‌తో ఆసీస్‌మూడు టి420ల సిరీస్‌లో ఓపెనర్‌గా దిగిన ఈ ఆల్‌రౌండర్ మెరుపు అర్ధసెంచరీలతో సత్తాచాటాడు. ఐపిఎల్‌చరిత్రలో అత్యధిక ధరపలికిన రెండోక్రికెటర్‌గా నిలిచాడు. ఇంగ్లండ్ ఆటగాడు బెన్‌స్టోక్స్‌కూడా గరిష్ఠధర పలికాడు. స్టోక్స్‌ను చెన్నైసూపర్‌కింగ్స్ 16.25 కోట్లకు దక్కించుకుంది. ఒక ఆటగాడికోసం సిఎస్కే ఇంతధర వెచ్చిడం ఇదే తొలిసారి. ఐపిఎల్ చరిత్రలో అత్యధిక ధరపలికన మూడో ఆటగాడిగా స్టోక్స్‌నిలిచాడు. మినీ వేలంలో మగ్గురు ఆల్‌రౌండర్లుకలిసి రూ.52.25 కోట్ల భారీ ధరకు అమ్ముడుపోయారు. కరీబియన్ ఆల్‌రౌండర్ జేసన్ హోల్డర్‌ను రాజస్థాన్ రాయల్స్ రూ.5.75 కోట్లకు కొనుగోలుచేసింద.ఇ పాకిస్థాన్‌లో జన్మించిన జింబాబ్వే ఆల్‌రౌండర్ సికందర్‌రజాను రూ.50 లక్షల బేస్‌ధరకే పంజాబ్‌కింగ్స్ కొనుగోలుచేసింది.

## సెలక్టర్ పోస్టులకు

# సచిన్, సెహ్వాగ్, ధోనీ

### ఆకతాయిల ఈమెయిల్స్‌తో విస్తుపోయిన బిసిసిఐ



**న్యూఢిల్లీ:** బిసిసిఐ పురుషులసీనియర్‌జట్టు సెలక్టర్లపదవికోసం ఇటీవలే అనేకమంది దరఖాస్తుచేసారు. ఆదరఖాస్తులుపరిశీలించిన కొన్ని సివిలనుచూసి అధికారులు విస్తుపోయారు. మాజీదిగ్గజాలు సచిన్ టెండూల్కర్, వీరేంద్రసెహ్వాగ్‌లతోపాటు టీమిండియా మాజీ సారథి మహేంద్రసింగ్‌దోనీ పేర్లతో దరఖాస్తులు కనిపించాయి. అయితే ఇవన్నీ కొందరు ఆకతాయిలు నకిలీ ఇమెయిల్ ఐడిలతో పంపించినట్లు తేలడంతో బిసిసిఐ విస్తుపోయింది. ఐదుగురుసభ్యుల ప్యానెల్‌కోసం బిసిసిఐకి 600కిపైగా ఈమెయిల్ దరఖాస్తులు వచ్చాయి. వాటిలో కొన్ని దరఖాస్తులను సచిన్, సెహ్వాగ్, ధోనీ పేర్లతో ఉన్న స్పామ్ ఐటిలతో పంపించారు. అంతేకాకుండా పాకిస్తాన్ మాజీ కెప్టెన్ ఇంజమామ్ ఉల్‌హాక్‌పేరుతోకూడా దరఖాస్తులు వచ్చాయి. బిసిసిఐ సమయం వృధాచేసేందుకు కొందరు ఆకతాయిలు ఇలాచేసారని బిసిసిఐ వర్గాలు మీడియాకు తెలిపాయి. అయితే ఐదుపోస్టులకోసం పదిమందిని షార్ట్‌లిస్ట్‌చేసినట్లు తేలింది. టి20 ప్రపంచకప్ సమరం నుంచి టీమిండియా సెమీస్‌నుంచే నిష్క్రమించిన తర్వాతచేతన్‌శర్మ నాయకత్వంలోని సెక్షన్‌కమిటీని బిసిసిఐ తొలగించింది. అయితే కొత్త సెలక్టర్లను నియమించేవరకూ ప్రస్తుత ప్యానెల్ విధులుకొనసాగిస్తుంది. కొత్తప్యానెల్‌కోసం మాజీ లెఫ్టఆర్మ్ స్పిన్నర్ మనిందర్‌సింగ్; మాజీ ఓపెనర్ శివసుందర్‌దాస్, వినోద్ కాంబ్లిలు దరఖాస్తుచేసుకున్నట్లు వార్తలు వచ్చాయి. దరఖాస్తులకు సంబంధించిన పూర్తి వివరాలను బిసిసిఐ అధికారికంగా వెల్లడించాల్సి ఉంది.



## వేలంలో శామ్‌కర్రన్‌కు రికార్డుధర

### రూ.18.50 కోట్లకు పంజాబ్‌కింగ్స్ సొంతం

**కొచ్చి:** ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ శామ్‌కర్రన్ ఐపిఎల్ వేలంలో రికార్డు సాధించాడు. ఐపిఎల్‌లో అత్యధిక ధర పలికిన ఆటగాడిగా నిలిచాడు. హోరాహోరీగాసాగిన వేలంలో పంజాబ్‌కింగ్స్ ఆతడిని రూ.18.50 కోట్లు వెచ్చించి సొంతంచేసుకుంది. ఐపిఎల్ చరిత్రలో ఈపాటి భారీ ధరకు అమ్ముడుపోయిన ఆటగాడిగా కర్రన్ రికార్డుబ్రేక్‌చేసాడు. తాజాగా ఇంగ్లండ్ ఆటగాడు ఆ రికార్డునుబ్రేక్‌చేసాడు. ఇటీవల ముగిసిన టి20 ప్రపంచకప్‌లో ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచిన కర్రన్‌ను దక్కించుకోడానికి ఫ్రాంచైజీలు పోటీపడ్డాయి. చివరివరకూ చెన్నై సూపర్‌కింగ్స్, పంజాబ్‌కింగ్స్ ఆతడికోసం ధరను పెంచుకుంటూపోయాయి. చివరిలో లక్నో సూపర్‌జెయింట్స్ బరిలోకి దిగినప్పటికీ రూ.32.2కోట్ల పర్స్ ఉన్న పంజాబ్‌కింగ్స్ భారీ ధరకు దక్కించుకుంది. గతంలో చెన్నై జట్టుతరపున సామ్ కర్రన్ ఆడటంతో ఆతడిని తిరిగి దక్కించుకోడంకోసం సిఎస్కె చివరివరకూ ప్రయత్నించింది. కానీ ఫ్రాంచైజీవద్ద 20.45 కోట్ల పర్స్‌మాత్రమే ఉండటంతో వెనక్కితగ్గింది. టి20 ప్రపంచకప్‌లో శామ్‌కర్రన్ అదరగొట్టేప్రదర్శనచేసాడు. ఆరుమ్యాచ్‌ల్లో 13 వికెట్లు తీయడంతోపాటు ఫైనల్‌లో పాకిస్థాన్‌పై కేవలం 12 పరుగులుఇచ్చి మూడు వికెట్లు తీసాడు. ప్లేయర్ ఆఫ్‌ది టోర్నీగా ఎంపికయ్యాడు. పొదుపుగా బౌలింగ్‌తోపాటు లోయర్ ఆర్డర్‌లో బ్యాటింగ్‌కు విలువైన పరుగులుచేసాడు. ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ కామెరూన్‌గ్రీన్‌కూడా ఐపిఎల్ వేలంలో భారీ ధర పలికాడు. రూ.2 కోట్ల బేస్‌ధరతో వేలంలోకి వచ్చిన ఆతడు రూ.17 కోట్లకు అమ్ముడుపోయాడు. గ్రీన్‌కోసం ముంబై ఇండియన్స్, ఢిల్లీ క్యాపిటల్స్ తీవ్రంగాపోటీపడ్డాయి. చివరకు రూ.17.50 కోట్లకు ముంబై ఇండియన్స్ కొనుగోలుచేసింది. బెన్‌స్టోక్స్‌ను చెన్నై సూపర్‌కింగ్స్ రూ.16.25 కోట్లకు కొనుగోలుచేసింది.

## భారీ ధరకు అమ్ముడుపోయిన

# నికోలస్‌పూరన్



**కొచ్చి:** వెస్టిండీస్ మాజీ కెప్టెన్ నికొలస్ పూరన్‌కు లక్ తలుపుతట్టింది. ఐపిఎల్ మినీ వేలంలో పూరన్‌ను రూ.16 కోట్లకు లక్నో సూపర్‌జెయింట్స్ సొంతంచేసుకుంది. వేలం చరిత్రలోనే అత్యధిక ధరకు అమ్ముడయిన వికెట్‌కీపర్‌గా నికోలస్‌పూరన్ నిలిచాడు. అయితే గత ఏడాది ఫిబ్రవరిలోజరిగిన ఐపిఎల్‌మెగా వేలంలో పూరన్‌ను 10.75 కోట్లకు ఎస్‌ఆర్‌హెచ్ దక్కించుకుంది. 14 మ్యాచ్‌ల్లో 306 పరుగులుచేసిన పూరన్ పెద్దగారాణించకపోవడంతో మినీవేలానికిముందు ఆతడిని వదిలేసింది. రూ.2కోట్ల కనీసధరతో వేలానికి వచ్చి 16 కోట్లకు అమ్ముడుపోవడం పూరన్‌కే సాధ్యం. తర్వాత టి2ఈ0 ప్రపంచకప్‌లోనూ విండీస్ దారుణంగా విఫలం అయింది. ఆతని కెప్టెన్సీలోని వెస్టిండీస గ్రూప్‌దశకే పరిమితం అయింది. తర్వాత వెస్టిండీస్‌కెప్టెన్‌గా తప్పుకున్నాడు.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.